అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:06 సంచిక :22 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 29 - సెప్టెంబర్ - 2025


## తెలంగాణ గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల

8 టీజీపీఎస్సీ గ్రూప్-2 ఫైనల్ ఫలితాలు శనివారం విడుదల

8 మొత్తం 783 ప్రభుత్వ ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపిక పూర్తి

8 5.5 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా తుది జాబితా ప్రకటన

8 దసరా పండుగలోపే నియామక పత్రాలు అందించేందుకు ఏర్పాట్లు

8 పరీక్షల తర్వాత 10 నెలల్లోనే ఫలితాలు ఇచ్చామన్న టీజీపీఎస్సీ చైర్మన్

8 అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న మెరిట్ జాబితా

తెలంగాణలో గ్రూప్-2 ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది అభ్యర్థుల నిరీక్షణకు తెరపడింది. 2022 నోటిఫికేషన్‌కు సంబంధించిన 783 గ్రూప్-2 పోస్టుల తుది ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నేడు ప్రకటించింది. ఇందులో ఒక పోస్టు భర్తీ కాలేదు. టీజీపీఎస్సీ తాజా ప్రకటనతో ఎంపికైన అభ్యర్థుల కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగిన రాత పరీక్షలకు - మిగతా 2 లో

## శాంతించిన మూసీ..ఎంజీబీఎస్‌లో బురద తొలగింపు పనులు వేగవంతం



మూసీ నదికి తగ్గిన వరద ఉద్ధృతి

ఎంజీబీఎస్‌లో భారీగా పేరుకుపోయిన బురద

శుభ్రపరిచే పనుల్లో నిమగ్నమైన ఆర్టీసీ సిబ్బంది

మధ్యాహ్నం నుంచి బస్సులకు అనుమతి లభించే అవకాశం

ప్రత్యామ్నాయ ప్రాంతాల నుంచి కొనసాగుతున్న బస్సు సర్వీసులు

పికప్ పాయింట్లకు వెళ్లాలని పయాణికులకు అధికారుల సూచన

హైదరాబాద్ నగరానికి ఊరట లభించింది. మూసీ నదికి వరద ఉద్ధృతి తగ్గడంతో నగరంలోని కీలకమైన మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటోంది. వరద నీరు వెనక్కి వెళ్లినప్పటికీ, - మిగతా 2 లో

## నాకు పదేళ్ల సమయం ఇవ్వండి

# న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా

- పదేళ్లలో న్యూయార్క్‌ను మరిపించే నగరం నిర్మిస్తానని సీఎం రేవంత్ రెడ్డి ధీమా
- రంగారెడ్డి జిల్లాలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయానికి సీఎం రేవంత్ శంకుస్థాపన శంకుస్థాపన
- సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్
- కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో ఎఫ్‌సీడీఏ భవనానికి శంకుస్థాపన
- ఫ్యూచర్ సిటీపై కొందరు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం ముఖ్యమంత్రి రేవంత్ వ్యక్తం చేశారు
- ప్రాజెక్ట్‌పై వస్తున్న విమర్శలను ఖండించిన ముఖ్యమంత్రి
- ఇది తన వ్యక్తిగత ఆస్తుల కోసం కాదని, భవిష్యత్ తరాల కోసమేనని స్పష్టీకరణ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ కార్యాచరణకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయానికి ఆయన శంకుస్థాపన చేశారు. 15 వేల చదరపు అడుగుల్లో రూ.20 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా నాలుగు నెలల్లో ఈ నిర్మాణం పూర్తి కానుంది. అనంతరం ఫ్యూచర్ సిటీలో జరిగే అభివృద్ధి పనులు, పరిశ్రమలు, లే అవుట్లలకు ఎఫ్‌సీడీఏ అధికారులు అనుమతులు ఇవ్వనున్నారు. ఈ ప్రాజెక్టు శంకుస్థాపనకు సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ ఉన్నారు. రావిర్యాల-ఆమన్‌గల్ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1కు సీఎం భూమి పూజ చేశారు.

**నాకు పదేళ్ల సమయం ఇవ్వండి, న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా**

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఫ్యూచర్ సిటీపై కొందరు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు ఇక్కడ భూములు ఉన్నందువల్లే ఫ్యూచర్ సిటీ కడుతున్నానని అంటున్నారని ధ్వజమెత్తారు. నా కోసం కాదు భవిష్యత్తు తరాల కోసం ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపట్టామని స్పష్టం చేశారు. చంద్రబాబు, వైఎస్ఆర్ ముందు తరాల కోసం ఆలోచించారని, అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ వచ్చాయని గుర్తు చేశారు. మన భవిష్యత్తుకు ప్రణాళికలు మనమే రచించుకోవాలని - మిగతా 2 లో

# ప్రజలకు నాయకులు కార్యకర్తలు దగ్గరగా ఉండాలి

- మంచి-చెడులు వివరించాలి - ముఖ్యమంత్రి చంద్రబాబు
- టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం టెలికాన్ఫరెన్స్
- ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే ప్రజలు హర్షించరన్న సీఎం
- జీఎస్టీ ఉత్సవ్ నిర్వహణపై పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలకు సూచనలు
- రాష్ట్రానికి ఆదాయం తగ్గినా ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ది చేకూరుతుందని వ్యాఖ్య
- కేంద్రం తీసుకొచ్చిన ఈ మార్పులను ఈ మార్పులను ప్రజలకు వివరించాలని క్యాడర్కు దిశానిర్దేశం
- రానున్న కాలంలో ప్రజలపై 1000 కోట్ల భారాన్ని తగ్గిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు



కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా విద్యుత్ కొనుగోళ్లల్లో దాదాపు 1000 కోట్ల రూపాయలు ఆదా చేసినందున, ఆ మేరకు రానున్న కాలంలో ప్రజలపై 1000 కోట్ల భారాన్ని తగ్గిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గ్రామస్థాయి కార్యకర్తలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖను సంక్షోభంలోకి నెట్టేసిందని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన అసమర్థ విధానాల వల్ల ప్రజలపై విద్యుత్ ఛార్జీల రూపంలో భారం పడిందని మండిపడ్డారు. 15 నెలల కాలంలో విద్యుత్ - మిగతా 2 లో

## 2027 నాటికి దేశంలోనే నెంబర్ వన్ టూరిజం హబ్‌గా ఏపీని తీర్చిదిద్దుతాం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం

హాజరైన సీఎం చంద్రబాబు, మంత్రి కందుల దుర్గేష్, అధికారులు

సహజసిద్ధ వనరులు, ప్రకృతి సౌందర్యం, వైవిధ్యమైన సంస్కృతి, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాల మేళవింపుతో ఆంధ్రప్రదేశ్ పర్యాటకులకు ఓ స్వర్గధామంగా నిలవగలదని, దీనికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు

ప్రజల్లో పెరుగుతున్న ఒత్తిళ్లు, మానసిక ఆందోళనలకు ఉపశమనం ఇచ్చేది పర్యాటక ప్రదేశాలు, ఆధ్యాత్మిక కేంద్రాలేనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మూడు నెలలపాటు బాగా కష్టపడిన వ్యక్తులు ఓ వారం లేదా పది రోజులు విశ్రాంతి కోసం విదేశాల్లోని పర్యాటక ప్రదేశాలకు వెళ్తారని, - మిగతా 2 లో

## హైదరాబాదులో పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

తీవ్ర జ్వరంతో బాధపడుతున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

హైదరాబాద్‌లోని నివాసానికి వెళ్ల పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

పవన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సీఎం

పవన్‌కు పూర్తి విశ్రాంతి అవసరమని వైద్యుల సూచన

త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. గత కొద్ది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న పవన్‌ను ఆయన హైదరాబాద్‌లోని నివాసంలో కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గత ఐదు రోజులుగా పవన్ కల్యాణ్ వైరల్ జ్వరంతో ఇబ్బంది పడుతున్నారని, ఈ మేరకు ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. - మిగతా 2 లో



2 లో

## తొక్కిసలాట ఘటనపై హైకోర్టుకు టీవీకే

40కు చేరిన మృతుల సంఖ్య

కరూర్ తొక్కిసలాట ఘటనపై హైకోర్టును ఆశ్రయించిన టీవీకే పార్టీ

విజయ్ ఇంటి వద్ద భారీ భద్రత

ఘటనపై విచారణను ప్రత్యేక దర్యాప్తు బృందం లేదా సీబీఐకి అప్పగించాలని కోరుతున్నట్లు టీవీకే న్యాయవాది ఎస్ అరివళగన్ చెప్పారు

సోమవారం (సెప్టెంబర్ 29) మధ్యాహ్నం 2:15 గంటలకు హైకోర్టులోని మధురై బెంచ్‌కు కేసు విచారణకు వస్తుందని తెలిపారు

# కాకతీయులపై కొత్త వెలుగులు



కోదాడలోని ముస్లిం శ్మశానవాటికలో లభించిన తొమ్మిది గుత్తుల రాగిపలకల మీద రాసివున్న శాసనాల ఆధారంగా కాకతీయ వంశావళిని తిరగరాయాల్సిన అవసరం ఉంది. ఆ శాసనప్రతులింకా వెల్లడి కాలేదు కానీ, వాటిలోని విశేషాలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారాను, గత నెల 27న జూమ్ మీటింగులో ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారాను మైసూరులోని ఏఎస్సై శాసనాధ్యయన శాఖ డైరెక్టరు కె.మునిరత్నంరెడ్డి వెల్లడించారు. వాటి ద్వారా తెలిసిన శాసనాంశాలను యథార్థమని అంగీకరిస్తే... కాకతీయుల వంశావళిని తిరిగి రాయవలసి వస్తుంది.కోదాడ మొదటి రాగిశాసనంలో పేర్కొన్నట్టుగా విగ్రహవెట్టి, సకలశ్రీ, గుండ -1, ఎఱ్ఱ, అతని కుమారులు గుండ - 2, బేతియ, గోనకలు - ఇది తొలి కాకతీయుల వరుస. తర్వాత కాకతీయ వంశక్రమం కాకర్త్య గుండన నుంచి మారలేదు ఇప్పటివరకు. కోదాడ తొలి రాగిశాసనం 'విగ్రహవెట్టి' అని పేర్కొంటే, మాంగల్లు శాసనం 'సామంతవొద్ది సంజ్ఞామ్' అంటున్నది. 'సామంతవిష్టి' అని 2వ బేత(1090) కాజీపేట దర్గా శాసనం కూడా చెప్తున్నది. వెట్టి, వొద్ది, విష్టి సమానార్థకాలు. విష్టి (వెట్టి) వంశం కాదు, అదొక అధికార పదవి. విష్టి అనే పదం రాష్ట్రకూట రాజప్రతినిధి 'శంకరగండరస'కు కూడా ఉంది. వెట్టి చేయించే అధికారులే సామంతవెట్టి.విష్టి పన్ను వసూలు చేసే రాష్ట్రకూట పాలనా యంత్రాంగం ఉన్నతాధికారులు తమ కుటుంబాలను 'విష్టి' పేరుతో పిలుచుకున్నారు. (ఐఏపీ, వరంగల్: ఆకునూరు శాసనంలో విట్టి నారాయణ, 38) 'విష్టి' విధానం వాకాటక, రాష్ట్రకూట, చాళుక్య శాసనాల ద్వారా తెలుస్తున్నది. ఒకప్పుడు రాజులకు మాత్రమే 'విష్టి' చేయించే అధికారం కాలక్రమేణా సామంతులు, అధికారులు, భూస్వాములు, మంత్రులకు లభించింది. కాకర్తి గ్రామ నామం 2, 3వ కోదాడ రాగిశాసనాల్లో పేర్కొన్నారు. ఆ గ్రామంలో సకలశ్రీ పేరు మీద సకలేశ్వరాలయం, గుండ - 1 పేరు మీద గుండేశ్వర భట్టారకాలయం నిర్మితమైనట్టు ఆ శాసనాల వల్ల తెలుస్తున్నది. కాకర్తి ఎక్కడుందో తేలలేదు. మునిరత్నం జూమ్ మీటింగు వల్ల తెలిసిన వివరాలను బట్టి కోదాడ రాగి శాసనాల్లో పేర్కొన్న దానగ్రామాలు 12 (o4 మధిర గ్రామాలు), వాటి సరిహద్దు గ్రామాలు 77. ఇవి ఎక్కడున్నాయో వెతికిపట్టుకుంటే కొండపల్లి విషయంలో ఏయే గ్రామాలెక్కడున్నాయో తెలుస్తుంది. కొత్త తెలంగాణ చరిత్రబృందం పరిశీలనలో కొన్ని సరిహద్దు గ్రామాలు యాతవాకిళ్ల, ఘట్టికల్లు, కుడకుడ, లోచెరువులు, మూసీనది సూర్యాపేట జిల్లాలోనూ, అలాగే పాలేరు, జువ్విపాడు (జూపెడ) ఖమ్మం జిల్లాలో ఉన్నట్లు తెలిసింది. మిగతా గ్రామాలు ఈ పరిసరాల్లోనే గుర్తించే అవకాశముంది.ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర - సంస్కృతి సంపుటాలలో 'మధ్యయుగ ఆంధ్రదేశం' (క్రీ.శ. 1000%-%1324) సంపుటి, పే.108లో నల్గొండ జిల్లా 2వ శాసనసంపుటి, శా.సం.25 క్రీ.శ. 1149నాటి శాసనంలో ఉన్న కొండపల్లి నాడు నేలకొండపల్లి మండలం కూడి ఉన్నటువంటిది. ఈ విభాగం కందూరుచోడుల సిరికొండ రాజ్యంలో భాగంగా ఉండేదని తెలుస్తోంది. అంటే ఈ కొండపల్లి విజయవాడ సమీపంలోని కొండపల్లి కోట కాదనేది విస్పష్టం. కాకతీయుల తొలి నివాసం తెలంగాణలోనే ఉందని చెప్పవచ్చు. కాకతీయుల శాసనాలన్నింటిలోను పేర్కొన్న కాకతిపురం హన్మకొండనే... అందులో విభేదమవసరం లేదు. తొలినాళ్ళ కాకర్తి ఏదన్నది వెతికితే సరిపోతుంది.పోతే దుర్జయుడు కాకతీయుల మూలపురుషుడా? దుర్జయుడనే పురాణపురుషుడు భాగవత పురాణాన్ని బట్టి మాంధాత కుడితొడ నుంచి పుట్టినవాడు. దుర్జయ నామం వంశమూలకంగా చెప్పుకుంటున్నవారు అతని వంశపారంపర్యంగా వచ్చిన పాలకులు కాదు. దుర్జయుడు తీరాంధ్రప్రాంతాల పాలకులందరికీ వంశకర్తగా చెప్పుకున్న శాసనాలెన్నో ఉన్నాయి. ఏ దుర్జయుడు? 2వ బేతరాజుకు శైవదీక్షనిచ్చిన గురువులు రాసిన శాసనంలో 'దుర్జయ' నామం వచ్చింది. రెండవసారి మైలమ గురువు ధర్మశంభు రాయించిన బయ్యారం శాసనంలో మళ్ళీ 'దుర్జయ' నామం కనిపించింది. కొలనుపాక శాసనంలో ఇంకొకసారి దుర్జయుని పేరొస్తుంది. మధ్యలో ఎవరి శాసనాల్లోనూ దుర్జయవంశం అని చెప్పుకున్న దాఖలాలు లేవు. దుర్జయుని పేరు కాకతీయులకున్న ప్రశస్తుల్లో అతిశయంగా చెప్పబడ్డదే తప్ప నిజంగా వంశం పేరు కాదనిపిస్తున్నది.వెన్ననృపుడని చెప్పింది బయ్యారం శాసనం. అది వేయించింది మైలమాంబ. అంతకు ముందు శాసనాలలో వెన్నరాజు పేరెందుకు లేదు? గూడూరు శాసనంలో 'బొఱంటి వెన్నడను సంభవుడయ్యె' అని ఉంది. అతనిని ఎఱ్రభూపతి కొడుకుగా పేర్కొన్నారు. ఆధార శాసనాలేవీ అంతకుముందు బయటపడలేదు. ఇప్పుడు కోదాడ శాసనాలు పేర్కొన్న విగ్రహవెట్టే వెన్నడుగా చెప్పబడ్డాడేమో. అయితే అతని కొడుకు ఎఱ్ర కాదు సకలశ్రీ, అతని కొడుకు 1వ గుండ అని కొత్త శాసనాలు వెల్లడిస్తున్నాయి. ఊహలెపుడు చరిత్రను నిర్మించలేవు. తేల్చిన ఆధారాలతోనే చరిత్ర మళ్ళీ రాసుకోవాలి. తామెపుడో చెప్పిన సంగతులకే విధేయంగా ఉండనవసరం లేదు. కొత్త చరిత్ర తెలిసినపుడు పాత చరిత్రను తిరిగి రాసుకోవడం చరిత్రకారుల కనీస బాధ్యత.

# హైదరాబాదులో పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

**మొదటిపేజీ తరువాయి** - ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలు విచారించారు. ఈ సందర్భంగా పవన్‌తో కాసేపు మాట్లాడిన చంద్రబాబు, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.వైద్యుల సూచన మేరకు పవన్ కల్యాణ్ ప్రస్తుతం పూర్తి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనకు అవసరమైన చికిత్స కొనసాగుతోందని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన అధినేత ఆరోగ్యంపై ముఖ్యమంత్రి స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించడం, వారి మధ్య ఉన్న వ్యక్తిగత ఆత్మీయతను, పొత్తు ధర్మాన్ని తెలియజేస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# తెలంగాణ గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల

**మొదటిపేజీ తరువాయి** - సుమారు 2.5 లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఈ ఏడాది మార్చి 11న జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసిన కమిషన్, ఆ తర్వాత ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలు పూర్తి చేసింది. అభ్యర్థులు ఇచ్చిన ఆప్షన్లు, మెరిట్ ర్యాంకులు, రిజర్వేషన్ల ఆధారంగా తుది మెరిట్ జాబితాను రూపొందించింది. ఈ పరీక్షల్లో 600 మార్కులకు గాను అత్యధికంగా 447.08 మార్కులు నమోదైనట్లు కమిషన్ వెల్లడించింది.ఈ నోటిఫికేషన్ ద్వారా అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్, సబ్-రిజిస్ట్రార్ గ్రేడ్-2, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వంటి కీలక పోస్టులను భర్తీ చేయనున్నారు. ఎంపికైన వారికి దసరా పండుగకు ముందే నియామక పత్రాలు అందజేయాలని కమిషన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.ఫలితాల విడుదలపై టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ, పరీక్షలు నిర్వహించిన 10 నెలల వ్యవధిలోనే తుది ఫలితాలు ఇచ్చామని, గ్రూప్-1 వివాదం లేకపోయి ఉంటే ఫలితాలు మరింత తొందరగా వచ్చేవని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా, కట్-ఆఫ్ మార్కుల వివరాలు అధికారిక వెబ్‌సైట్ `tspsc.gov.in`లో అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్‌తో ఫలితాలను చూసుకోవచ్చని కమిషన్ సూచించింది.

# శాంతించిన మూసీ..ఎంజీబీఎస్‌లో బురద తొలగింపు పనులు వేగవంతం



**మొదటిపేజీ తరువాయి** - బస్ స్టేషన్ ప్రాంగణంలో భారీగా బురద పేరుకుపోయింది. దీంతో ఆర్టీసీ అధికారులు పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేశారు.ముఖ్యంగా ఎంజీ బీఎస్‌కు వచ్చే దారిలోని శివాజీ బ్రిడ్జి వద్ద, బస్ స్టేషన్‌లోని 56, 58, 60 నంబర్ ప్లాట్‌ఫారాల వద్ద బురద పేరుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, ఆర్టీసీ సిబ్బంది యుద్ధప్రాతిపదికన శుభ్రపరిచే పనులను చేపట్టారు. బురదను పూర్తిగా తొలగించిన తర్వాత ఈరోజు మధ్యాహ్నం నుంచి బస్సులను తిరిగి ఎంజీబీఎస్‌లోకి అనుమతించే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు.ప్రస్తుతానికి జిల్లాలకు వెళ్లే బస్సు సర్వీసులను నగరంలోని ఇతర ప్రాంతాల నుంచి నడుపుతున్నారు. ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు వెళ్లేందుకు ఆరాంఘర్, ఎల్బీనగర్, ఉప్పల్, జేబీఎస్ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక పికప్ పాయింట్లకు చేరుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో టికెట్లు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు కూడా ఈ తాత్కాలిక పికప్ పాయింట్ల నుంచే బస్సులు ఎక్కాలని స్పష్టం చేశారు.

# ప్రజలకు నాయకులు, కార్యకర్తలు దగ్గరగా ఉండాలి



**మొదటిపేజీ తరువాయి** - రంగాన్ని గాడిన పెట్టడంతో పాటు అనేక సమస్యలను పరిష్కరించామని వెల్లడించారు. నేడు తక్కువ ధరకే విద్యుత్ కొనుగోళ్లు చేపట్టామన్నారు. పార్టీ కార్యకర్తలైనా, నాయకులైనా ప్రజలకు ఎప్పుడూ దగ్గరగా ఉంటూ మంచి చెడులను వివరించాలని దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే ప్రజలు హర్షించరని హితవు పలికారు. 11 మంది వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా, అదే పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు మాత్రం సభకు రావటం ఏం ద్వంద్వ వైఖరి డ్రామా అని చంద్రబాబు నిలదీశారు. సూపర్ సిక్స్ సహా అనేక మేనిఫెస్టో హామీలను నెరవేర్చామని గుర్తు చేశారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి జరుగుతుందని, దేశంలో ఇదొక నూతన అధ్యాయమని కొనియాడారు. జీఎస్టీ సంస్కరణలతో ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ మార్పులను ప్రజలకు వివరించి చెప్పాలని సూచించారు. కనీసం రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల సమావేశాలు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. కూటమి పార్టీలు ఉమ్మడిగా జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారాన్ని నిర్వహించాలని చంద్రబాబు నేతలకు స్పష్టం చేశారు. పారిశ్రామిక, ఆటో మొబైల్, ఫార్మా, వంటి కంపెనీలకు జీఎస్టీ సంస్కరణలతో మేలు జరుగుతుందని వివరించారు.టూ వీలర్, ఏసీలు, కార్లు వంటి ఇంటి వస్తువుల ధరలు తగ్గుతాయన్నారు. ప్రజలు నిత్యం ఉపయోగించే వస్తువుల రేటు తగ్గాయని, రోగులు వాడే మందులపై జీఎస్టీ లేదన్నారు. ప్రధాని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని గుర్తు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు 8 వేల కోట్ల మేర లబ్ధి జరగుతుందని తెలిపారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయం తగ్గినా సంస్కరణల వల్ల ప్రజలు ఆర్థికంగా బలోపేతం అవుతారని అభిప్రాయపడ్డారు. సుపరిపాలన కార్యక్రమం ద్వారా ప్రజలకు ఏం చేశామో వివరించామని, అదే తరహాలో జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యకర్తల భాగస్వామ్యంతో యోగా డే సక్సెస్ అయిందని, ఇప్పుడు జీఎస్టీ ఉత్సవ్?ను సక్సెస్ చేయాలని కోరారు. తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గ్రామస్థాయి కార్యకర్తలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

# 2027 నాటికి దేశంలోనే నెంబర్ వన్ టూరిజం హబ్‌గా ఏపీని తీర్చిదిద్దుతాం

**మొదటిపేజీ తరువాయి** - ఆ సేద తీరుడు వారికి పునరుత్తేజాన్ని ఇస్తుందని ఆయన అన్నారు.సహజసిద్ధ వనరులు, ప్రకృతి సౌందర్యం, వైవిధ్యమైన సంస్కృతి, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాల మేళవింపుతో ఆంధ్రప్రదేశ్ పర్యాటకులకు ఓ స్వర్గధామంగా నిలవగలదని, దీనికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధికి ప్రతి పౌరుడూ బ్రాండ్ అంబాసిడర్ కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏపీ కార్వాన్ టూరిజం బస్సులను మంత్రి కందుల దుర్గేష్, చైర్మన్ నూకసాని బాలాజీ, పర్యాటకశాఖ అధికారులు అజయ్ జైన్, అమ్రపాలిలతో కలిసి పరిశీలించారు. బస్సులోని సౌకర్యాలు, వసతులు తెలుసుకున్నారు. కేరళ బోట్ ఆపరేటర్లతో ముఖాముఖీ మాట్లాడారు. స్వదేశీ దర్శన్ 2.0 పథకం శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం, అతిథ్య రంగంలో ప్రతిభ చూపిన వారికి టూరిజం ఎక్స్‌లెన్సీ అవార్డులు అందజేశారు."అతిథి దేవో భవ" మన విధానమని, ఆత్మీయతను పంచుతూ, మన ఆహార రుచులు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశేషాలు పర్యాటక అభివృద్ధికి గ్రోత్ ఇంజిన్లుగా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. గతంలో పర్యాటకం అంటే కేవలం దేవాలయాల పర్యటన మాత్రమేనని, కానీ ఇప్పుడు అది దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే కీలక రంగమని గుర్తు చేశారు. అమెరికాలో పర్యాటక రంగం ద్వారా 2.6 ట్రిలియన్ డాలర్ల ఆదాయం వస్తోందని, భారతదేశంలోనూ విస్తారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. లక్ష రూపాయల పర్యటనలో ఖర్చు చేస్తే వేల మందికి ఉపాధి కల్పించవచ్చని ఆయన అన్నారు.తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించామని, పర్యాటకం ద్వారా భారీ ఆదాయం, ఉపాధి, ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. "ప్రస్తుతం నిలిచేది ఒక్క ఇజం - అది టూరిజమే" అని చంద్రబాబు స్పష్టం చేశారు.గత 15 నెలల్లోనే రాష్ట్రంలో రూ.10,600 కోట్ల పెట్టుబడులు పర్యాటక రంగంలో ప్రవేశించాయని సీఎం తెలిపారు. రాబోయే మూడేళ్లలో 50 వేల హోటల్ గదులు, 10 వేల హోం స్టేలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. సంస్కృతి సంప్రదాయాల ఆధారంగా ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.



తిరుమల, అన్నవరం వంటి ప్రాంతాల్లో వెడ్డింగ్ డెస్టినేషన్లు, బౌద్ధ కేంద్రాల్లో కుంభమేళా తరహా ఉత్సవాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని చెప్పారు. విజయవాడ దసరా ఉత్సవాలను మైసూరు, కోల్?కతా స్థాయిలో నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అమెరికా గ్రాండ్ కానియన్ తరహాలో గండికోట మనకు ఉందని, గుజరాత్‌లోని కచ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేసినట్టు ఆంధ్రలోనూ అనేక ప్రాజెక్టులు చేపడతామని వెల్లడించారు. ప్రభుత్వం మాత్రమే ఖర్చు చేస్తే పురోగతి సాధ్యం కాదని, అందుకే పీపీపీ మోడల్లో 70 సాహస పర్యాటక ప్రాజెక్టులు త్వరలో అనుమతిస్తామని తెలిపారు.2027 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో అగ్రగామి టూరిజం హబ్?గా తీర్చిదిద్దుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, రుషికొండలో భవనాలను కూల్చి రూ.450 కోట్లతో ప్యాలెస్ నిర్మాణం ద్వారా ప్రజా ధనం వృథా చేశారని అన్నారు. చంద్రగిరి కోట లైటింగ్, ప్రకాశం బ్యారేజ్ లైటింగ్ వంటి సౌకర్యాలను కూడా నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు. సాంకేతికతను పర్యాటకానికి జోడిస్తే అద్భుత ఫలితాలు సాధ్యమని తెలిపారు.మండువా లోగిళ్లు, పురాతన ఆలయాలు, నదీ తీరాలు, కొండలు, సముద్రతీరాలు వంటి అనేక పర్యాటక ప్రదేశాలు రాష్ట్రంలో ఉన్నాయని, ప్రతి ప్రాంతానికీ ప్రత్యేకమైన వంటకాల రుచులు ఉన్నాయని, వీటిని పర్యాటక థీమ్ ప్రాజెక్టులుగా మార్చ వచ్చని సూచించారు. కేంద్ర సహకారంతో అఖండ గోదావరి, గండికోట, సూర్యలంక బీచ్, అన్నవరం, అహోబిలం, సింహాచలం, బొర్రా గుహలు, నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టులు అభివృద్ధి చెందు తున్నాయని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం పాలసీ ఆపరేషన్ గైడ్‌లైన్స్ను విడుదల చేసిన సీఎం, బాపట్ల గోల్డెన్ శాండ్ బీచ్ను వర్చువల్‌గా ప్రారంభించారు. అలాగే ఏపీ టూరిజం హోమ్‌స్టే పోర్టల్ను ఆవిష్కరించి, అరకు, విశాఖ, కోనసీమ హోమ్ స్టే యజమానులతో వర్చువల్‌గా సంభాషించారు.

# నాకు పదేళ్ల సమయం ఇవ్వండి, న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా

**మొదటిపేజీ తరువాయి** - సూచించారు. గత పాలకుల నుంచి మంచి ఉంటే నేర్చుకోవాలన్నారు.'ఎన్నాళ్లు ఇలా న్యూయార్క్, సింగపూర్, దుబాయి గురించి చెప్పుకుంటాం. చాలా మంది విదేశాలకు వెళ్లి వచ్చి అద్భుతంగా నిర్మాణాలు ఉన్నాయని చెబుతుంటారు. ఎన్నాళు విదేశాల గురించి చెప్పుకుంటాం. మనం కూడా అలా తయారు కావాలి కదా? నాకు పదేళ్లు సమయం ఇవ్వండి న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా. 70 ఏళ్ల నుంచి విదేశాల గురించే చెప్పుకుంటున్నాం. 70 ఏళ్ల తర్వాత కూడా మన గురించి ప్రపంచం మాట్లాడుకునే పనులు చేయొద్దా. అభివృద్ధి పనుల వల్ల కొందరికి ఇబ్బందులు కలగవచ్చు. వాటి వల్ల నష్టపోయేవారిని అన్ని విధాలా ఆదుకుంటాం.' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

**భారత్ ఫ్యూచర్ సిటీకి ఏం తక్కువ :** దక్షిణ భారతంలో పోర్టులేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే, అందుకే అమరావతితో ఫ్యూచర్ సిటీని అనుసంధానం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీకి ఏం తక్కువ అన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. అందుకే ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నానికి 12 లేన్ల రోడ్డు వేయబోతున్నామని చెప్పారు. ఫ్యూచర్ సిటీ నుంచి చెన్నైకి బుల్లెట్ ట్రైన్ వయా అమరావతికి కేంద్రం ఒప్పుకుందని హర్షించారు.ఫ్యూచర్ సిటీలో 500 ఫార్చ్యూన్ కంపెనీలు : ఫ్యూచర్ సిటీలో 500 ఫార్చ్యూన్ కంపెనీలు కొలువు



తీరాలన్నది తన కల అని సీఎం రేవంత్ చెప్పారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం 80 ఫార్చ్యూన్ కంపెనీలే ఉన్నాయని గుర్తు చేశారు. ఫ్యూచర్ సిటీ విషయంలో చిన్నచిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటామన్నారు. చిన్నచిన్న విషయాలకు కోర్టులకు వెళ్లి ఇబ్బంది పడొద్దని హితవు పలికారు. ఎలాంటి సమస్య ఉన్నా నేను పరిష్కరిస్తా, దీని కోసం ఓ మెకానిజం ఏర్పాటు చేస్తామన్నారు."మీ భూములను గుంజుకునే ఆలోచన నాకు లేదు. ఏదైనా సమస్య ఉంటే కోర్టు బయట మాట్లాడుకుని తేల్చుకుందాం. కోర్టులకు వెళ్తే చట్ట ప్రకారం నష్టపరిహారం వస్తుంది. కోర్టు బయట మాట్లాడుకుంటే అంతకన్నా ఎక్కువ రావచ్చు. సింగరేణి కార్యాలయం ఇక్కడ నిర్మించండి. సింగరేణికి ప్రధాన కార్యాలయానికి 10 ఎకరాలు కేటాయిస్తున్నాం. ఏడాదిలోగా సింగరేణి ఆఫీసు ఫ్యూచర్ సిటీలో నిర్మించాలని శ్రీధర్‌బాబును కోరుతున్నాను. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెట్ అథారిటీని డిసెంబరు నాటికి పూర్తి చేస్తాం. ఎఫ్‌సీడీఏ, స్కిల్ వర్శిటీలను డిసెంబరు నాటికి పూర్తి చేస్తాం. డిసెంబర్ నుంచి ముఖ్యమైన కార్యక్రమాలు ఎఫ్‌సీడీఏ నుంచే చేపడతా." మీర్‌ఖాన్‌పేటలో 2.11 ఎకరాల్లో ఎఫ్‌సీడీఏ భవన నిర్మాణం జరగనుంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ హైవేలను కలుపుతూ కొత్త ఈస్ట్?-వెస్ట్ ట్రంక్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. 7 మండలాలు, 56 రెవెన్యూ గ్రామాల పరిధిలో ఫ్యూచర్ సిటీ విస్తరణ అనేది జరగనుంది. ఈ ప్రాజెక్టులో ప్రపంచ బ్యాంకు, జపాన్ సంస్థల భాగస్వామ్యంతో నిర్మాణం చేయనున్నారు. నెట్?-జీరో స్మార్ట్ సిటీగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఓఆర్ఆర్?, ఆర్ఆర్ఆర్ కలుపుతూ వందమీటర్ల వెడల్పుతో గ్రీన్?ఫీల్డ్ రేడియల్ రోడ్లు నిర్మాణం కూడా చేపట్టనున్నారు.

# తొక్కిసలాట ఘటనపై హైకోర్టుకు టీవీకే

**మొదటిపేజీ తరువాయి** - తమిళనాడులో కరూర్ తొక్కిసలాట ఘటనపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలని కోరుతూ తమిళగ వెట్రి కళగం పార్టీ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. సీబీఐ లేదా ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని పిటిషన్‌ను దాఖలు చేసింది. ఈ ఘటనలో కుట్ర కోణం ఉందని ఆరోపించింది. మరోవైపు టీవీకే అధినేత విజయ్ ఇంటి వద్ద భారీ భద్రతను పెంచారు. ఇదిలా ఉండగా తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 40కు చేరింది. శనివారం విజయ్ నిర్వహించిన ర్యాలీలో గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు రువ్వడం, పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం వల్లే ఈ ఘటన జరిగినట్లు టీవీకే పేర్కొంది. ఈ ఘటనపై విచారణను ప్రత్యేక దర్యాప్తు బృందం లేదా సీబీఐకి అప్పగించాలని కోరనున్నట్లు టీవీకే న్యాయవాది ఎస్ అరివళగన్ చెప్పారు. ఘటనలో కుట్ర కోణం ఉందనేందుకు స్థానిక ప్రజల నుంచి తమకు విశ్వసనీయ సమాచారం ఉందని తెలిపారు. దీనికి సంబంధించి కొన్ని సీసీటీవీ దృశ్యాలు కూడా ఉన్నట్లు తెలిపారు. ర్యాలీలో నిబంధనలను ఉల్లంఘించారంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆరోపణలను అరివళగన్ తోసిపుచ్చారు. గత రెండు నెలలుగా పలు ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించగా, ఎక్కడా ఇలాంటి ఘటనలు జరగలేదని పేర్కొన్నారు. కానీ, కరూర్‌లోనే తొక్కిసలాట జరగడంపై సందేహాలు ఉన్నట్లు చెప్పారు.అయితే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దండపాణి నివాసానికి వెళ్లి విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అభ్యర్థనను అంగీకరిస్తూ సోమవారం(సెప్టెంబర్ 29) మధ్యాహ్నం 2:15 గంటలకు హైకోర్టులోని మధురై బెంచ్‌కు కేసు విచారణకు వస్తుందని తెలిపారు. టీవీకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ నిర్మల్ కుమార్ కూడా ఇదే విషయాన్ని మీడియాకు తెలియజేశారు. అధికారికంగా ప్రకటిస్తామని కూడా తెలిపారు.



**విజయ్ ఇంటి వద్ద అదనపు భద్రత**

తొక్కిసలాట తర్వాత ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు నీలంకరాయ్‌లోని విజయ్ ఇంటి వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. 20మంది సీఆర్‌పీఎఫ్ పోలీసలను మోహరించారు. కేంద్రం ఇప్పటికే విజయ్?కు వై కేటగిరీ భద్రతను కల్పిస్తోంది. విజయ్ ఇంటి దగ్గర రోడ్డుకు ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేయగా, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నేతృత్వంలో 20 మందికి పైగా పోలీసులు భద్రత కల్పిస్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆయన ఇంటి చుట్టూ అదనపు పోలీసు అధికారులను మోహరించారు. విజయ్ ఇల్లు ఉన్న ప్రాంతానికి అనుమానాస్పదంగా ఎవరైనా వస్తే వారిని ప్రశ్నించాలని పోలీసులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో, విజయ్ ఇంటికి అదనపు భద్రత కల్పించడానికి, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సాయుధ సీఆర్?పీఎఫ్ పారామిలిటరీ సిబ్బంది మోహరించారు.

**40కు చేరిన మృతుల సంఖ్య**

ఇదిలా ఉండగా తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్య 40కి పెరిగింది. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన క్షతగాత్రులకు చికిత్స అందుతోంది. శవపరీక్షలు పూర్తైన మృతదేహాలను వారి బంధువులకు అప్పగించే ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు 30 భౌతిక కాయాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. క్షతగాత్రుల్లో 26మంది డిశ్చార్జ్ కాగా మరో 67 మంది వేర్వేరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని సెంథిల్ కుమార్ వివరించారు. వారిలో ఒకరిని మధురై వైద్య కళాశాలకు తరలించినట్లు చెప్పారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సన్మానించిన కొత్త కుర్మ సత్తయ్య




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ ఫ్యూచర్ సిటీలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, గిరిజన, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శాకాంబరీ దేవి అవతారంలో అమ్మవారి దర్శనం

## అమ్మవారి పూజలో పాల్గొన్న బేతి రవళి కొండల్ రెడ్డి దంపతులు



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఏడవ రోజు ఆదివారం బేతి రవళి కొండల్ రెడ్డి దంపతులు అమ్మవారి పూజలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం అన్ని రకాల కూరగాయలతో ప్రత్యేక అలంకరణలో శ్రీ శాకాంబరీ దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శరావళి మాత ఉత్సవ సేవా సమితి వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రత్యేకంగా 2.5గ్రాముల బంగారం ముక్కుపుడక టోకెన్ పెట్టడం జరిగిందని,శరావళి మాత ఉత్సవ సేవ సమితి సభ్యుల వద్ద 301రూపాయలతో టోకెన్ తీసుకొని భక్తులు వారి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యూసుఫ్ పేటలో శ్రీమహాచండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత

## విశేష పూజలు నిర్వహించిన దీక్షబూనిన భక్తులు

## వైభవంగా జరుగుతున్న దేవీ నవరాత్రుల ఉత్సవాలు





**అక్షరవిజేత, పాపన్నపేట :** పాపన్నపేట మండలం యూసుఫ్ పేట గ్రామంలో దేవిశరన్నవ రాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం దుర్గాదేవి అమ్మవారు శ్రీ మహాచండీ దేవి- కాళరాత్రిదేవి అలంకారంలో భక్త జనావళికి దర్శనమిచ్చారు. అదివారం వేద బ్రాహ్మణ పండితులు అర్చకులు శ్రీ మహాచండీదేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి, విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి దీక్షబూనిన భక్తులు,సంగారెడ్డి గారి శ్రీకాంత్ రెడ్డి తదితర భక్తులు శ్రీమహాచండీ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి ప్రత్యేక, విశేష పూజలను నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా ఎమ్మెల్యే డా:ఎం. సంజయ్ కుమార్





**అక్షరవిజేత,రాయికల్:** నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి తో కలుస్తూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాలశాసనసభ్యులు డా:ఎం. సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలంలోని గ్రామాలలో 6 కోట్ల 30 లక్షల రూ:ల నిధులతో బీటీ రోడ్ల నిర్మాణానికి ఆదివారంనాడు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామం నుండి చల్ గల్ వరకు 1 కోటి 56 లక్షల రూ:ల, అల్లిపూర్ గ్రామ ఎల్లమ్మగుడి నుండి శ్రీరామ్ నగర్ వరకు ఒక కోటి 56 లక్షలరూ:ల, చే ర్ల కొండాపూర్ గ్రామంనుండి మైతా పూర్ గ్రామం వరకు ఒక కోటి 86 లక్షలతోరూ:ల, ఇటిక్యాల ఆర్ అండ్ బి రోడ్డు నుండి మోడల్ స్కూల్ వరకు 64 లక్షల రూ:ల, చింతలూరు గ్రామ ఆర్అండ్ బి రోడ్డు నుండి బషీర్ పల్లె వరకు 68 లక్షలరూ:ల నిధులతో బీటీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశామని, యూరియా విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని రైతుల గమనించలన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అతి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని, బి ఫాం ఇచ్చే అవకాశం వస్తే జగిత్యాల్ నియోజకవర్గంలో బీసీలకు 42% ఎస్సీ, ఎస్టీలకు మొత్తంగా 69% సీట్లు కేటాయిస్తామని అల్లిపూర్ గ్రామాన్ని మండలం చేయాలని అక్కడి ప్రజల ఆకాంక్ష అని మండల విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి చిరంజీవి,ఎం.పి. ఓ.సుష్మ, డి.ఈ.మిలింద్, ఏ.ఈ. ప్రసాద్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

## మాజీ సర్పంచ్ బబ్బూరి రాములు గౌడ్



**అక్షర విజేత గజ్వేల్ :** స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని మాజీ సర్పంచ్ రాములు గౌడ్ అన్నారు.ఆదివారం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చెబర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అశోక్, ఇప్పల గూడెం బిఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డితో కలిసి అంగడి కిష్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బబ్బూరి రాములు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎన్నికలను వాయిదా వేయడం వల్ల గ్రామ స్థాయిలో అభివృద్ధి నిలిచిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు తగిన హక్కులు స్థానిక సమస్యల పరిష్కారం లభించాలంటే ఎన్నికలు తప్పనిసరిగా జరగాలని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 42 శాతం బీసీ రిజర్వేషన్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ దీనివల్ల సామాజిక న్యాయం మరింత బలపడుతుందని రాములు గౌడ్ అభిప్రాయపడ్డారు. కోర్టులో కేసులు అనుకుంటూ జాప్యం చేయడం వల్ల అభివృద్ధికి పల్లెలు దూరమవుతున్నాయని కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ఫైనాన్స్ కమిషన్ డబ్బులు కూడా రాకుండా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో ట్రాక్టర్ల బకాయిలు కట్టలేని పరిస్థితుల్లో గ్రామపంచాయతీలో ఉన్నాయని దేశానికి పట్టుకొమ్మల్లో ఉన్న గ్రామపంచాయతీలను వెన్ను విరవడం మంచి పద్ధతి కాదన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ పున ప్రతిష్ట





**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ పునఃప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. 1994లో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తిరిగి పునఃప్రతిష్ట చేయడానికి జైభీమ్ కమిటీ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జై భీమ్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యం వహించారు. ముఖ్య అతిథులుగా గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు పిట్ట బాబు, మాజీ ఎంపీపీ సోమమ్మ శ్రీనివాస్, బీసీ సంఘాల రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ నాయుడు, సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకోబు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరి వాడు. ఆయన రచించిన రాజ్యాంగం కుల, మత, పార్టీ భేదాలకు అతీతం. ఆయన ఆశయాలను సాకారం చేసుకోవడంలో మనమంతా కలిసికట్టుగా ముందుకు సాగాలి. విగ్రహం పునఃప్రతిష్టతో ఆ మహానుభావుడి స్ఫూర్తి తరతరాలకు స్ఫురించాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మత పెద్దలు రెంటల సతీష్, మర్రి అబ్రహాం పోస్తమస్, షేక్ సద్దాం హుస్సేన్, గౌరవ అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షులు పిట్ట సైదులు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు జిలకర రామస్వామి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు రాపోలు నవీన్, నేరేడుచర్ల ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య, కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకపోతుల చంద్రయ్య, టిడిపి మండల అధ్యక్షులు కీసరి నాగయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాచర్ల రవి, శంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పిట్ట గణేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నన్నెపంగ సైదులు, మాజీ ఎంపీటీసీ నకిరేకంటి సువార్త సైదులు, ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, జైభీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవితో పాటు వందలాది గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్వదేశీ వస్తువులను ఉపయోగిద్దాం - స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సాహిద్దాం




## అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజలందరు స్వదేశీ వస్తువులను ఉపయోగిస్తూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని "మన్ కీ - బాత్" వేదికగా ప్రధానమంత్రి దేశ ప్రజలకు పిలుపునివ్వడం జరిగిందని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 126వ మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంఠేశ్వర్ మండల బిజెపి నాయకులతో కలిసి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతిని ఉద్దేశించి గొప్ప సందేశంతో పాటు ముఖ్యమైన అంశాలను ప్రస్తావించడం జరిగిందన్నారు. దేశ ప్రజలందరు స్వదేశీ వస్తువులను ఉపయోగిస్తూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని మాన్ కీ బాత్ వేదికగా ప్రధానమంత్రి దేశ ప్రజలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మేడ్ ఇన్ ఇండియా మేక్ ఇన్ ఇండియా నినాదంతో దేశియా ఉత్పత్తులను ప్రోత్సాహిస్తూ సహకారం అందించడం జరుగుతుంది అన్నారు. భారతీయ మహిళలు తమ నారీ శక్తితో వివిధ రంగాలలో చూపిస్తున్న ప్రతిభను ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకునేల ఎదగడం గర్వకారణం అన్నారు. నావి, ఎయిర్, రక్షణ, రంగాలతో పాటు గ్రామీణ స్థాయి మహిళలు సైతం చిన్న, చిన్న కుటీర పరిశ్రమలతో అభివృద్ధిని సాధిస్తున్నారని తెలియజేసారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ చేసిన సేవలను ప్రధాని గుర్తు చేయడం జరిగిందని అన్నారు. డా. కేశవ బలిరామ్ హెగ్డేవర్, గురూజీల స్ఫూర్తితో వారి ఆశయాలకు ఆకాంక్షాలకు అనుగుణంగా జాతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా స్వయం సేవకులు పని చేయడం జరుగుతుందని అన్నారు. హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముని చరిత్రను ఆయన గొప్పతనాన్ని వాల్మీకి రాసిన రామాయణం సమస్త మానవాళికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అయోధ్య రామ మందిర పునః నిర్మాణంతో హిందువులు చిరకాల స్వప్నం నెరవేరిందని గుర్తు చేసారు. దేవి నవరాత్రులు, దీపావళి కానుకగా మోదీ దేశ ప్రజలకు గొప్ప బహుమతిగా జిఎస్టి తగ్గింపులు చేసారని అన్నారు. ఇది పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరటను ఇచ్చే విదంగా ఉందని అన్నారు. ప్రముఖ లలిత కళ రంగాలలో పేరు పొందిన వారికీ ప్రోత్సాహంగా పద్మశ్రీతో గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రముఖ గాయిని లతామంగేష్ కు నివాళులు అర్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల లక్ష్మీనారాయణ, జిల్లా సెక్రెటరీ జ్యోతి, మండల అధ్యక్షులు శక్తి కేంద్ర చార్జిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పురోహితుడి ఇంటిలో చోరీకి పాల్పడింది పాత నేరస్తులే



## పక్కా ప్లాన్ తో దోచింది పక్క కాలనీ వాసులే

## ఐదు రోజుల్లోనే భారీ చోరీ కేసు చేదించిన పోలీసులు

## ఇద్దరి అరెస్టు, సొమ్ముల రికవరీ

## పరారీలో సూత్రధారితో పాటు మరో ఇద్దరు

## చోరీ కేసును చేదించిన పోలీసులను అభినందించిన పోలీస్ కమిషనర్







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణ కాలనీలో ఇటీవల జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఐదు రోజుల్లోనే చేదించారు. పక్క ప్రణాళికతో పక్క కాలనీలో నివాసముండే పాత నేరస్తులే చోరీకి పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు. ఈ చోరీ కేసులో ఇద్దరు పాత నేరస్తులను అరెస్టు చేయగా సూత్రధారితోపాటు మరో ఇద్దరి పరారీలో ఉన్నారు. జల్సాల కోసం అలవాటు పడిన పాత నేరస్తులు చోరీ చేశారని ఆదివారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి సాయి చైతన్య తెలిపారు. సాయి చైతన్య తెలిపిన వివరాల ప్రకార%శీ% బ్రాహ్మణ కాలనీకి చెందిన పురోహితుడు వేలేటి పవన్ శర్మ ఈనెల 23న కుటుంబ సమేతంగా దుర్గా పూజ కోసం ఇంటికి తాళం వేసి వెళ్ళాడు. పూజల అనంతరం గంటల వ్యవధిలో ఇంటికి వచ్చిన పవన్ శర్మ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తన ఇంటి తాళాలు పగలగొట్టి పడక గదిలో ఉన్న బీరువా లాకర్ బద్దలు కొట్టి దాదాపు 33 తులాల బంగారం, 25 తులాల వెండి,రూ. 30,000 దొంగిలించారని గుర్తించి వెంటనే స్థానిక ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ నార్త్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై గంగాధర్ తో కలిసి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. నాగారం దొడ్డి కొమురయ్య కాలనీ చెందిన షేక్ సల్మాన్ అలియాస్ సోను, మరాటి ఆకాష్ లను ఆదివారం ఉదయం డబుల్ బెడ్ రూమ్ వద్ద అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. వారిద్దరు ఇచ్చిన సమాచారం మేరకు నాగారం దొడ్డి కొమురయ్య కాలనీకి చెందిన పాత నేరస్తుడు (ఏ1) షేక్ సాదక్, (ఏ2) వినోద్ చౌహాన్, (ఏ3) ముక్తే సాయినాథ్, (ఏ4) షేక్ సల్మాన్ ఏ సోనూ, (ఏ5) ఆకాశ్ వీరు ఐదుగురు ఒక ముఠాగా ఏర్పడి వారి జల్సాలకు డబ్బులు సరిపోక దొంగతనాలు చేయడమే ప్రవృత్తిగా చేసుకున్నారు. ఇందులో ఏ1- షేక్ సాదక్ ముఠాకు లీడర్గా ఉంటూ ముఠాని నడిపిస్తున్నారు. ఏ1 షేక్ సాదక్ మీద గతంలో దొంగతనం, గంజా కేసులు ఉన్నాయి. ఏ2 వినోద్ చౌహాన్, ఏ3 ముక్తే సాయినాథ్ లపై ఇంతకుముందు కూడా వివిధ దొంగతనాల కేసులలో ఉన్నారు. ఈ నెల 23న ఐదుగురు కలిసి ఆటోలో బ్రహణ కాలనీలో తాళం వేసిన ఇండ్లను రెక్కి చేసి, దొంగతనం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అదే క్రమంలో పవన్ శర్మతన ఇంటికి తాళం వేసి కుటుంబ పవన్ శర్మసభ్యులతో దుర్గ మాత ఆలయంలో పూజకు వెళ్లిపోగా, తాళం వేసి ఉన్నఇంటికి 8 గంటలకు ఆకాశ్ ఆటోలో నిందితులు అందరూ ఫిర్యాది ఇంటి దగ్గరికి వెళ్ళి, ఎవరు లేనిది చూసి, ఆటోను శ్మశాన వాటిక దగ్గర పార్క్ చేసి, సల్మాన్ ఏ సోనూ, ఆకాశ్, సాయినాథ్ అందరూ ఇంటిచుట్టూ బయట కాపలా ఉండగా, సాదక్, వినోద్ లు ఇంటి తాళం పగులగొట్టి, ఇంటిలోకి ప్రవేశించి, బెడ్ రూమ్ లోకి వెళ్ళి, లాకర్ లో ఉన్న 33 తులాల బంగారు అబరణాలు, 25 తులాల వెండి వస్తువులు, రూ.30,000 నగదు దొంగిలించుకొని పారిపోయినారు. ఆదివారం ఉదయం తెల్లవారుజామున నమ్మదగిన సమాచారం మేరకు డబుల్ బెడ్ రూమ్ చౌరస్తా వద్ద నిందితుడు %ూ-4, ూ%-5 ఇద్దరు ఆటోలో అనుమానాస్పదంగా వెళ్తుండగా, పట్టుకొని విదారించగ %ూ%-4 వద్ద నుండి పైన తెలిపిన దాదాపు 31 బంగారు ఆభరణాలు, -5 వద్ద నుండి నేరం ఘటనలో వారు ఉపయోగించిన ఆటో, మొబైల్ ఫోన్ ను పోలీసు స్వాధీన పరుచుకున్నారు. ఈ కేసు చేధనకు నిజామాబాదు డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్, ఎల్.రాజా వెంకట్ రెడ్డి అధ్వర్యంలో రెండు టీం లుగా ఏర్పడి బి. శ్రీనివాస్ నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, పిఎస్ టౌన్ 5 సిబ్బంది కేసును వివిధ కోణాలలో పరిశోధించి ఈ దొంగతనం కేసులో నిందితులు గా ఉన్న షేక్ సల్మాన్ ఏ సోనూ, మరాటి ఆకాశ్ ల ను పట్టుకున్నారు. నిందితులను పట్టుకున్న పై పోలీసు సిబ్బంది అందరిని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రత్యేకంగా అభినందించారు.

# భగత్ సింగ్ ఆదర్శంగా తీసుకొని సమస్యలపై రాజులేని పోరాటం చేయాలి



**అక్షర విజేత. ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** భగత్ సింగ్ ఒక ప్రభావవంతమైన భారతీయ విప్లవకారుడు మరియు స్వాతంత్ర్య సమరయోధుడు ఇలాంటి విప్లవ కారులను ఆదర్శంగా తీసుకొని తమ సమస్యల కోసం రాజులేని పోరాటం చేయాలని భారతీయ బౌద్ధమహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జవాన్ బుద్ధ విహార్ లో భగత్ సింగ్ 118 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా పాల్గొని ఆయన మాట్లాడారు. స్వరాజ్యం కోసం 23 ఏళ్ల వయసులో బ్రిటిష్ వారిచే ఉరితీయబడ్డారని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడటానికి హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ (HSRA) లో చేరి, సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీపై బాంబు దాడి వంటి విప్లవాత్మక చర్యలలో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో అతని త్యాగం వలన అతను "షహీద్ భగత్ సింగ్" (అమరవీరుడు భగత్ సింగ్) గా పరిగణించబడ్డారని. ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు.అనంతరం మాట్లాడిన సీనియర్ నాయకులు, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు జైరాం ఉప్రే, నాయకులు శ్యామ్ రావు దొండుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, రామ్టెకే ప్రతాప్ లు మాట్లాడుతూ వలస వాద పాలనకు వ్యతిరేకంగా భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం రావాలని సమసమాజం ఏర్పడాలని మనిషిని మనిషి దోచుకునే వ్యవస్థ పోవాలని 23 ఏళ్ల చిరుప్రాయంలోనే తన ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన విప్లవకారుడు కామ్రేడ్ షహీద్ భగత్ సింగని .స్వాతంత్ర్యానంతరం భావితరాలకు అన్ని హక్కులు సౌకర్యాలు లభించాలని ఆశించారని,కానీ నేటి పాలకులు స్వార్థ రాజకీయాలతో ప్రజల్ని దోచుకుంటూ అభివృద్ధికి దూరంగా నెట్టి వేస్తున్నారని,78 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో విద్యా వైద్యం మౌలిక సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందని ద్రాక్షగానే ఉన్నాయి.ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై యువత,చేసుకొన్న నిరుద్యోగులు భగత్ సింగ్ స్ఫూర్తి తో పోరాటాలకు సన్నద్ధం కావాలని మతోన్మాదానికి వ్యతిరేకంగా నిలబడాలి.మద్యం మత్తు గంజాయి డ్రగ్స్ నిషేధం కోసం ఐక్యపోరాటాలకు సన్నద్ధం కావాలి.అందరికీ విద్య అందరికీ వైద్యం అందరికీ ఉపాధి అవకాశలకోసం రాబోయే రోజుల్లో భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని వారుఅన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దీపక్,మహేష్, దుర్గ అమల్ , మనోజ్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాచండీదేవికాళరాత్రిదేవీ అలంకారంలో వనదుర్గాదేవి






## ఏడుపాయల్లో వైభవంగా కొనసాగుతున్న దేవినవరాత్రులు

**అక్షరవిజేత, పాపన్నపేట :** శ్రీ ఏడుపాయల పుణ్యక్షేత్రం లో దేవీశరన్నవ రాత్రుల మహోత్సవాలు వైభవోపేతంగా అంగరంగవైభవంగా దుర్గానామస్మరణలతో భక్తితన్మయంతో మారుమ్రోగుతున్నాయి. దేవీశరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన ఆదివారం ఉత్సవ మండపంలో శ్రీమహాచండీదేవి-కాళరాత్రి దేవీ అమ్మవారు అలంకారంలో పట్టువస్త్రంలో వన దుర్గాదేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం ఉదయం ఆలయ రాజగోపురంలో దుర్గాభవాని అమ్మ వారికి, గోకుల్ షెడ్ లోని ఉత్సవ మండపంలో శ్రీమహాచండీదేవి-కాళరాత్రి దేవి అలంకారంలో ఉన్న దుర్గాదేవి అమ్మవారికి వేద బ్రాహ్మణ పండితులు,ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి కుంకుమార్చన, విశేషాలంకరణ పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి భక్తుల పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు ను స్వీకరించారు. ఏడుపాయల్లో దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలతో ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది.భక్తులు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు.

# “”దేశహితం-హిందూఐక్యత, సంఘటన””







## ‘రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లక్ష్యం’ అఖండ భారతావనిలో ‘దైవభక్తి అపారం-దేశభక్తి దృఢసంకల్పం’ ఆర్.ఎస్.ఎస్. శతాబ్ది ఉత్సవాలలో ప్రధాన వక్తల సందేశం

**అక్షరవిజేత,రాయికల్:** మన భారతదేశంలో దైవభక్తికి కొరత లేదని మాతృభూమిరక్షణ కొరకు దేశ పౌరులందరూ దేశభక్తి కలిగి ఉండాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంతసహావ్యవస్థ ప్రముఖ్ తిరుమల్. జి అన్నారు. రాయికల్ పట్టణం, మహితాపూర్ భూపతిపూర్ గ్రామలలో ‘రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్’ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం నాడు విజయదశమి ఉత్సవ కార్యక్రమాలనుఘనంగా నిర్వహించారు. రాయికల్ పట్టణకార్యక్రమం లో ప్రాంత సహా వ్యవస్థ ప్రముఖ్ ఘంటా తిరుమల్ జి, మైతాపూర్ గ్రామంలో జిల్లా కార్యవాహ గోల్కొండ నాగరాజు, భూపతిపూర్ గ్రామంలో గుంటుకుల రమేష్ లు సందేశాన్నిస్తూ అఖండ భారతావనిలో దేశభక్తి హిందూ ఐక్యత సంఘటనతో దేశభక్తి కలిగి ఉంటేనే మనదేశ రక్షణ సాధ్యం అవుతుందని, బలమే జీవనం బలహీనతే మరణం అని స్వామి వివేకానంద చెప్పినట్టు మాతృభూమి రక్షణలో బలశాలులై ఉండాలన్నారు. చరిత్ర లో మహారాణప్రతాప సింహ (రాజు) తన రెండు చేతులలో 40 కేజీల బరువు ఉన్న రెండు ఖడ్గాలతో యుద్ధాలు చేసి సామ్రాజ్యాలు స్థాపించారని గుర్తు చేశారు. గత యుగాల కాలమున ముల్లోకాలను మహిసాసురుడనే రాక్షసుడు బాధిస్తుంటే త్రిమూర్తులు(దేవతలు) ఒక శక్తిని, దుర్గామాత, ఆదిపరాశక్తి, భవాని మాతగా సృష్టింపచేసి అసుర వద గావించారు. ఆ మరుసటి రోజే ‘విజయదశమి’ విజయానికి సంకేతంగా “1925” సం: విజయదశమి రోజున యుగదృష్ట, ఆర్.ఎస్.ఎస్ నిర్మాత డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ హెగ్డేవార్ (డాక్టర్ జీ) రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను స్థాపించారని,ప్రపంచంలో భారత దేశాన్ని విశ్వగురు స్థానంలో ఉంచడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సం:లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి ప్రవర్తన ద్వారాను సాధ్యమని ఆ పరివర్తనకు “పంచప్రవర్తన” కీలకమని పేర్కొంటూ స్వదేశీ, పర్యావరణరక్షణ, కుటుంబ వ్యవస్థబలోపేతం, సామాజిక సమసరత,పౌరవిధుల ఆచరణ పంచఅంశాలు సమాజ మార్పునకు పునాదిరాళ్లు అవుతాయని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తుందని తెలుపుతూ, హిందూసంఘటిత శక్తి ద్వారా 500ఏళ్ల పోరాట పటిమతో అయోధ్యలో భవ్యమైన,దివ్యమైన రామమందిరాన్ని నిర్మించుకున్నామని,లవ్ జిహాది నుండి మన ఆడపడుచులను రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపారు. మైతాపూర్ గ్రామంలో 125 మంది స్వయంసేవకులతో ‘పథసంచలన్’ నిర్వహించారు. రాయికల్ పట్టణంలో సుమారు 351, మహితాపూర్ లో 315, భూపతిపూర్ లో 75 మంది స్వయం సేవకులు, మహిళలు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం ఎమ్మెల్సీ రాజు హామీ




**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాజు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.తదుపరి, దుర్గాదేవి ఉత్సవాల భాగంగా జరుగుతున్న నవరాత్రి వేడుకల్లో పాల్గొనాలని స్థానికులు ఎమ్మెల్సీని కోరారు.

# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి




**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల పట్టణ కేంద్రంలోని దామెర చెరువు పశువుల సంత వద్ద జరుగనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ వేడుకలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పట్టణానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున ఈ వేడుకలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు

# భగత్ సింగ్ బాటలో నడవాలి

## అందరికీ విద్య-ఉపాధికై ఉద్యమిద్దాం

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి ఉత్సవాలు

## ఏఐఎస్ఎఫ్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రచాకలి పాపయ్య



**అక్షరవిజేత,పాపన్నపేట :** భగత్ సింగ్ బాటలో పయనించి ఆయన ఆశయసిద్ధికి యువత విద్యార్థులు కృషిచేయాలని ఏఐఎస్ఎఫ్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రచాకలి పాపయ్య పిలుపునిచ్చారు. భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన పాపన్నపేటలో భగత్ సింగ్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పాపయ్య మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం 23 సంవత్సరాలకే భగత్ సింగ్ తన ప్రాణాలు అర్పించి స్వాతంత్ర కాంక్షలను విద్యార్థులలో యువకులలో రగిలించారని గుర్తుచేశారు. విద్యార్థులు యువకులు భగత్ సింగ్ ఆశయాల కోసం పోరాడాలని,బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా తన ప్రాణాల అర్పించినటువంటి ఒక గొప్ప ఆధ్యాత్మిక వేత్త, విప్లవకారుడని కొనియాడారు. భగత్ సింగ్ జయంతిని అధికారిక దినోత్సవంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో ముద్రించాలని, భగత్ సింగ్ త్యాగాలను నేటి యువకులకు విద్యార్థులకు ప్రజలకు అందరికీ తెలిసే విధంగా చూడాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ పాపన్నపేట సమితి పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు పార్వయ, మండల కార్యదర్శి అరుణ్, సహాయ కార్యదర్శి సంతోష్, మండల ఉపాధ్యక్షులువిక్రమ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో గల ఎర్రవల్లి గ్రామంలో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా ఆదివారం ఏడవ రోజు శ్రీ మహా చండీ దేవిగా దర్శనం ఇవ్వడం జరిగింది. దంపతులతో పూజ కార్యక్రమలు పురోహితులు హరీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రతి నిత్యం ఘనంగా పూజ కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుంది. ఏడవ రోజు మహచండి రూపంలో అవతరించిన దుర్గ మాత కు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించి అనంతరం దాతల సహాయంతో అన్న ప్రసార వితరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా దుర్గ మాత ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామంలో మొట్టమొదటిసారిగా యువత సహాయంతో శ్రీదేవి శరన్నవరాత్రులు నిర్వహించడం జరుగుతుందని అమ్మ కృప కటాక్షలతో ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఏర్పాటు చేస్తామని, అక్టోబర్ 4న ఏడుపాయలలో అమ్మవారి నిమర్జనం ఉంటుందని అన్నారు. అన్నప్రసాద వితరణకు సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీలు సభ్యులు, కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

# డ్రైనేజీలో పడిపోయిన గోమాతని కాపాడిన ట్రాఫిక్ హోంగార్డ్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్థానిక వీక్లీ మార్కెట్లో డ్రైనేజీలో ఒక గోమాత పడిపోయి 10 గంటలనుంచి బయటకు రాలేక పడుతున్న అవస్థను చూసి స్థానికులు ట్రాఫిక్ హోంగార్డు జీవన్ సింగ్ దృష్టకి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి స్థానికంగా ఉన్న నలుగురు వ్యక్తుల సహాయంతో ఆ గోమాతను తాడుతో డ్రైనేజి బయటకి సురక్షితంగా తీయడం జరిగింది. మూగజీవి పట్ల స్పందించి కాపాడడం పట్ల అక్కడ ఉన్న స్థానికులు ట్రాఫిక్ హోంగార్డు జీవన్ సింగ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మూగజీవి పట్ల జీవన్ సింగ్ వెంటనే స్పందించి స్థానికుల సహాయంతో కాపాడిన తీరుపట్ల ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఇన్స్పెక్టర్ ప్రసాద్ తదితరులు ఆయనను అభినందించారు.

# ఎమ్.ఎన్. రెడ్డి, రాఘవేంద్ర కాలనీల వాసుల ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 132వ డివిజన్ ఎమ్.ఎన్. రెడ్డి ఫేస్ వన్లో కాలనీ వాసులు మరియు రాఘవేంద్ర కాలనీ వాసులు సంయుక్తంగా నిర్వహించిన దుర్గామాత దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఆదివారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా శ్రీ మహా చండీ దేవి అమ్మవారిని విశిష్టంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, ఎనిమిదో రోజు దేవి నవరాత్రులు ఎంతో ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నది అందరి ఆకాంక్ష అని పేర్కొన్నారు.అమ్మవారి ఆశీర్వాదాలతో ప్రాంతంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని భక్తులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్.ఎన్. రెడ్డి ఉద్యమకారులు సంపత్ మాధవ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, కుంట సిద్ధిరాములు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా భవాని అమ్మవారికి ఘనంగా పూజలు



**అక్షర విజేత. ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** రెబ్బెన మండల లోని కొమురవెల్లి గ్రామంలో శ్రీ దుర్గా భవాని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కుంకుమ పూజ నిర్వహించడం జరిగింది ఇందులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు ప్రతి ఏట నవరాత్రుల కంటే ఈసారి ఎంత ప్రత్యేకమైనవి అన్నారు ప్రతి సంవత్సరం కూడా తొమ్మిది నవరాత్రులు నిర్వహించడం జరుగుతుందన్నారు కానీ ఈసారి 11 నవరాత్రులు ఎంతో ఘనంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉంది అని శ్రీ దుర్గా భవాని కమిటీ సభ్యులు అన్నారు దీనితోపాటు ఈ బుధవారం రోజున అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు ప్రతి సంవత్సరం కూడా ప్రజలందరూ కలిసి ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు

# మన్ కీ బాత్ కార్యక్రమన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించిన ఎమ్మెల్యే బాలరాజు,బిజెపి నాయకులు



**అక్షర విజేత జీలుగుమిల్లి :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు నియోజకవర్గంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, “దేశం ముందుకు సాగడానికి ప్రధాని మోదీ తీసుకుంటున్న నిర్ణయాలు, ఆయన ఇచ్చే పిలుపులు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తున్నాయి. మన్ కీ బాత్ కేవలం ప్రసార కార్యక్రమం మాత్రమే కాకుండా, ప్రజలతో నేరుగా ఆలోచనలు పంచుకునే వేదిక. పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, స్వచ్ఛ భారత్, యువతకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ప్రధాని ఇచ్చే సందేశాలు ప్రతి ఒక్కరిని ప్రేరేపిస్తున్నాయి” అని తెలిపారు. అదేవిధంగా ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం వల్ల దేశం అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని, అభివృద్ధి పథంలో దేశం వేగంగా దూసుకుపోతుందని అన్నారు. గ్రామీణాభివృద్ధి, సాంకేతికత వినియోగం, గిరిజన సంక్షేమం వంటి అంశాలకు మోదీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొరగం వెంకటలక్ష్మి,జిల్లా నాయకులు కరిబెండి నాగరాజు, కే.ఎల్ ప్రసాద్,జీలుగుమిల్లి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు,కక్కిరాల మురళి,నాగుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అక్షర విజేత జీలుగుమిల్లి :** జీలుగుమిల్లి హైస్కూల్లో 2001 2002 పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు నేటికీ 23 సంవత్సరాలు పూర్తవడంతో ఆదివారం హైస్కూల్లో విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను సన్మానించి వారి నుండి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 23 సంవత్సరాల తర్వాత ఉపాధ్యాయులందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చి అలాగే విద్యార్థిని విద్యార్థులు కూడా అందరూ ఒకచోట చేరి ఇలా కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు ఎక్కడెక్కడో ఉద్యోగరీత్యా సెటిల్ అయినా స్నేహితులందరూ ఈరోజు కలుసుకొని ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకోవడం జరిగింది ఈ ఈ కార్యక్రమం ఎంత ఆనందంగా జరగడానికి ముందుండి నడిపించిన ఉలవల ఆంజనేయస్వామినీ తోటి స్నేహితులు అందరూ అభినందించారు మరొకసారి ఈ కార్యక్రమం చేసుకోవడానికి అందరూ సహకరించుకోవాలని నిర్ణయించుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్, గుర్రం జాషువా జయంతి ....



**అక్షర విజేత దేవరకొండ :** దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 132వ భగత్ సింగ్ జయంతి, 130 గుర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా జరిగినాయి.వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ముందుండి పోరాడిన వ్యక్తిగా ఇంకిలాబ్ జిందాబాద్ అనే నినాదాన్ని యువతకు పరిచయం చేసి ఉద్యమాన్ని విప్లవాలుగా మార్చిన వ్యక్తి భగత్ సింగ్ అని, గుర్రం జాషువా ఆంధ్రుడు దళిత వర్గా సామాజిక నాయకుడు అని, ఇతని రచనలు ఎంతోమంది బడుగు బలహీన, దళిత వర్గాల, సమాజానికి అందరికీ ఉపయోగకరమైనవిగా ఉన్నాయని వీరి ఖ్యాతి గొప్పదని కొనియాడారు.నేటి యువత వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వాల నుంచి అన్ని సాధించుకోవాలని, ఉద్యమాల ద్వారానే సాధ్యమని యువతను కోరారుఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి, ఎండి రంజాన్ బేక్, రెడ్డి కోటేశ్వరరావు, అప్పం వీరయ్య, గడ్డం బిక్షమయ్య, లావుడియా భాషాచౌహన్ నాయక్, పత్లావత్ లక్ష్మణ్ నాయక్, నల్లగాసు సత్యనారాయణ, పెరికేటి శ్రీనివాస్ చారి ,భీమగోని శివ గౌడ్, లెక్చరర్ నరసింహ,ఎండి ఖాదర్ రచయితలు నల్ల నరసింహ, అద్దంకి శీను, ఉడుత సలేశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ తొలితరం స్వాతంత్ర సమరయోధుని జన్మదిన వేడుక...






**అక్షర విజేత, దేవరకొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ యందు మన భారతదేశం తొలితరం స్వతంత్ర సమరయోధుడు షాహిద్ భగత్ సింగ్ 118వ జయంతి వేడుక వారి చిత్రపటానికి పూలమాల అలంకరించి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి, కోశాధికారి అంకం చంద్రమౌళి, పంగనూరు లింగయ్య మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్న వయస్సులోనే దేశం కొరకు ప్రాణత్యాగం చేసినారు. పార్లమెంట్ వీధులలో ఎర్రకాగితాలు చల్లి ప్రజలను చైతన్యం చేసినారు. 25 సంవత్సరాల వయస్సు అప్పుడే ఉరి తీయబడినారు అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, కార్యవర్గ సభ్యులు జంపాల యాదగిరి,మునిని వీరయ్య, గోకికార్ ప్రభాకర్, అలంపల్లి శ్రీనివాసులు, తాడూరు సత్యనారాయణ, అంజయ్య తదితరులు పాలుగోన్నారు.

## మెగా స్టార్ రంజీవి గురించి ఆలోచించి మాట్లాడాలి

### పేట నియోజకవర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి హితవు



**అక్షర విజేత పాయకరావుపేట :** ప్రముఖ చలనచిత్రం నటులు,అందరివాడు, మెగాస్టార్ చిరంజీవి గురించి మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని చిరంజీవి వీరాభిమాని, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి గెడ్డం బుజ్జి హితవు పలికారు.ఈ మేరకు ఆదివారం ఆయన మీడియాకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సినీ నటులు,హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చిరంజీవిని విమర్శించిన విషయమై తీవ్ర మనస్థాపానికి గురైన కొంతమంది మెగా అభిమానులు ఆ విషయం తన దృష్టికి తీసుకొచ్చిన మీదట దీనిపై బుజ్జి తీవ్రంగా స్పందించారు. బాలకృష్ణ ఏ ఉద్దేశంతో మాట్లాడారనేది తనకు తెలీదన్నారు.అయితే చిరంజీవి గురించి ఎవరు మాట్లాడినా కొంచెం ఆలోచించి మాట్లాడాలని సున్నితంగా అభ్యర్థించారు.చిరంజీవి భోళా శంకరుడులాంటి మంచి మనిషని, నలుగురికి సాయం చేసేవారే తప్ప ఎవరినీ పన్నెత్తి మాట అనే వ్యక్తి కాదన్నారు. చిరంజీవి ప్రస్తుతం రాజకీయాల్లో కూడా లేరన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఆయన అలాంటి వ్యక్తిని విమర్శించి మా మెగా అభిమానుల మనసు గాయపరచవద్దని జనసేన పార్టీ సీనియర్ నేత గెడ్డం బుజ్జి విజ్ఞప్తి చేశారు.

## రఘునాథపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్






**అక్షర విజేత ఖమ్మం :-** ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత.ఖమ్మం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో.. బీటీ రోడ్లు మరియు ఫార్మేషన్ రోడ్లు 50 కోట్ల రూపాయలతోమంజూరు చేసిన సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించిన రఘునాథపాలెం మండలం సమన్వయ కమిటీ. ఈ కార్యక్రమం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో. రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వాంకుడోత్ దీపక్ నాయక్ అధ్యక్షతన మండల సమన్వయ కమిటీ మరియు మండల ముఖ్య నాయకుల సమావేశం . ఈ కార్యక్రమమును ఉద్దేశించి మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ రఘునాథపాలెం మండలం అభివృద్ధి చెందాలని దృఢ సంకల్పంతో ఇచ్చిన మాట ప్రకారం మండల అభివృద్ధి కొరకు .. అడిగిన వెంటనే సిసి రోడ్లు, ఫార్మేషన్ రోడ్లు, రైతులకు లిఫ్ట్ ఇరిగేషన్ పైప్లైన్ ద్వారా చెరువులకు నీళ్లు నింపే కార్యక్రమం ద్వారా దాదాపు 300 కోట్ల రూపాయలు రఘునాథపాలెం మండలానికి కేటాయించినందుకు గాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే ధ్యేయంగా పనిచేయాలని మరియు ఇంకా మరింత అభివృద్ధికి తోడ్పడే విధంగా మండల సమన్వయ కమిటీ, సీనియర్నాయకులుపనిచేయాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు , ఆత్మ కమిటీ చైర్మన్, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు , దేవ్ సింగ్ , రామ్మూర్తి నాయక్ , బండి నాగేశ్వరావు , బండి వెంకన్న,నగేష్ , లక్ష్మణ్ , సుధాకర్ , సిద్దయ్య , రాము నాయక్ , జంపా నాయక్ , జోన బోయిన పాపయ్య , సుధీర్ , ప్రేమ్ కుమార్ , లింగాల మహేష్ , మరియు మండల కమిటీ సీనియర్ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేసినారు.

# గ్యాస్ వసూళ్ళ దందాపై చర్యలు ఎక్కడ?







### నిద్రమత్తులో పౌరసరాఫరా శాఖధికారులు.

**అక్షరవిజేతఅరకులోయ :** ఏజెన్సీ అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గం గిరిజన గ్రామాలకు సరఫరా చేస్తున్న ఎస్.కోట లక్ష్మీ భారత్ గ్యాస్ ఏజెన్సీ వసూలుదందా కు పాల్పడుతున్నారని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారత్ గ్యాస్ ఏజెన్సీలు అక్రమాలకు పాల్పడుతున్నా పౌరసరపర అధికారులు చర్యలు చేపట్టడం లేదని గిరిజన ప్రాంతాల్లో వినియోగదారులు మండిపడుతున్నారు. గ్యాస్ బండ అసలు ధర కన్నా అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఎస్ కోట శ్రీలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీ అరకు, అనంతగిరి, డుంబ్రి గూడ మండల కేంద్రాలలో గ్యాస్ గోదాము ఏర్పాట్లు లేకుండా పక్క జిల్లా విజయనగరం పరిధి ఎస్ కోట నుండి అల్లూరి జిల్లా వరకు సుమారు 100 కిలోమీటర్లు ప్రయాణించి అరకు పరిసర మారుమూల ప్రాంతంలో అధిక ధరలకు విక్రయిస్తున్నారని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. ఉచిత గ్యాస్ డబ్బులు వినియోగదారుల ఖాతాలో జమ కావట్లేదని వినియోగదారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. అధిక ధరలకు గిరిజనుల వద్ద వసూళ్లు దందా కు పాల్పడుతున్నా, అల్లూరు జిల్లా పౌరసరాఫరాల శాఖధికారులు నిద్రమత్తులో కమిషన్లకు కక్కుర్తి పడుతున్నారని స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. వినియోగదారులు ఎస్ కోట శ్రీ లక్ష్మీ గ్యాస్ విక్రయదారులకు అడిగితే పుస్తకాలు లేవని,గ్యాస్ అడ్వాన్స్ బుకింగ్ లేదని, ట్రాన్స్పోర్ట్ చార్జీల పేరుతో మాయ మాటలు చెబుతున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఏజెన్సీలో అక్రమంగా అన్యాయంగా వసూళ్లు దందా కు అలవాటు పడ్డారని, అధికారులుకు ముడుపులు అందుతున్నాయని వినియోగదారులు ఆరోపిస్తూ గగ్గోలు పెడుతున్నారు, చమురు కంపెనీల ధరల నియంత్రణలో ఉండవలసిన గ్యాస్ ఏజెన్సీలు ఇష్టా రాజ్యంగా ధరలను అమలు చేస్తున్నాయని బ్లాక్ మార్కెట్లలో అదనంగా వసూలు చేసి అమాయక గిరిజనులకు మోసం చేస్తున్నా అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని వినియోగదారులు మండిపడుతున్నారు,.అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్న అధికారులు వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవటంలేదని, వినియోగదారులు ఆరోపిస్తున్నారు, భారత్ గ్యాస్ ఏజెన్సీలు అరకులోయ, డుంబ్రిగూడ, అనంతగిరి, మండలాల్లో స్టాక్ పాయింట్లు ఉన్నా, పక్క జిల్లా విజయనగరం, ఎస్ కోట శ్రీ లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ వారికి ఎందుకు అనుమతులు ఏ విధంగా ఇస్తారని అనంతగిరి డుంబ్రి గూడ అరకులోయ గ్యాస్ వినియోగదారులు సివిల్ సప్లై అధికారులకు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే ఎస్ కోట శ్రీలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీని అనంతగిరి అరకులోయ డుంబ్రి గూడ మండలాలకు రాకుండా నిలిపివేస్తే, అల్లూరి జిల్లా అనంతగిరి అరకులోయ డుంబ్రి గూడ గ్యాస్ గోదాములలో అధిక నిలువలు ఉంచి గ్యాస్ విక్రయాలు నిర్వహిస్తే అధిక విక్రయాల సంఖ్య పెరుగుతాయని ప్రభుత్వానికి ఆదాయం కూడా ఇవ్వడం జరుగుతుందని పక్క జిల్లా నుంచి వచ్చే గ్యాస్ ని తక్షణమే నిలిపివేయాలని ఈ మూడు మండలాల గ్యాస్ వినియోగదారులు సివిల్ సప్లై అధికారులకు కోరుతున్నారు.

# భగత్ సింగ్ జయంతి

### పూలమాలను కూడా నోచుకోనీ భగత్ సింగ్ విగ్రహం

### అపరిశుభ్రతతో భగత్ సింగ్ విగ్రహం



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ లో భగత్ సింగ్ విగ్రహానికి పట్టించుకోని అధికారులు వల్ల నిర్లక్ష్యంగా పడి ఉన్న భగత్ సింగ్ విగ్రహం భగత్ సింగ్ ఉద్యమకారుడు జయంతి వీభారత స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. భారత స్వాతంత్ర్యోద్యమం లో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో అతను ఒకడు. ఈ కారణంగానే షహీద్ భగత్ సింగ్ గా కొనియాడబడుతున్నాడు. హిందుస్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ స్థాపక సభ్యులలో ఆయన ఒకడు. ఇప్పటి పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా గ్రామంలో కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు భగత్ సింగ్ జన్మించాడు. భారత్‌లో బ్రిటీషు పాలన ను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో అతను జన్మించాడు. యుక్త వయస్సులోనే ఐరోపా విప్లవ ఉద్యమాలను గురించి చదివిన సింగ్ అరాజకవాదం, సామ్యవాదమునకు ఆకర్షితుడయ్యాడు. అనేక విప్లవాత్మక సంస్థల్లో అతను చేరాడు. గణతంత్ర సంఘం (హెచ్ ఆర్ ఏ ఎస్)లో ఒక్కో మెట్టు ఎక్కుతూ అనతికాలంలోనే అందులోని నాయకుల్లో ఒకడుగా ఎదిగిన అతను, ఆ తర్వాత దానిని హిందూస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘం (ఎస్ ఐ యు యు)గా మార్చాడు. భారత, బ్రిటన్ రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ 64 రోజులు చేపట్టడం ద్వారా సింగ్ విపరీతమైన మద్దతును కూడగట్టుకున్నాడు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లాలా లజ్‌పత్ రాయ్ హత్య నేపథ్యంలో ఒక పోలీసు అధికారిని కాల్చినందుకు అతనిని ఉరితీశారు. అతను ఉత్తరదాయిత్వం భారత స్వాతంత్ర్య సిద్ధికి పోరాడేలా భారత యువతను ప్రేరేపించింది పెద్ద శంకరం పేట మండల కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహం వద్ద జయంతి నాడు కూడా విగ్రహ ప్రాంగణంలో శుభ్రత ఉంచకపోవడంతో అధికారులకు తీరుపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు భగత్ సింగ్ జయంతి నాడు కూడా పూలమాల కూడా నోచుకోని విగ్రహాలు పెట్టుకొని కనీసం పూలమాలను కూడా వేయకపోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు కనీసం అధికారులకు కూడా ఈ బాధ్యత లేదా అధికారుల పనితీరుపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## శ్రీ మహా చండీ దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చిన సంతోషి మాత



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఏడవరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సంతోషి మాత అమ్మవారు శ్రీ మహా చండీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ చండీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భవాని దీక్ష ధారణ భక్తులకు పూజలతో పాటు చండీ హెూమం,శ్రీ లక్ష్మీ గణపతి హెూమం,నవ గ్రహ హెూమం,రుద్ర హెూమం నిర్వహించారు. శ్రీ చండీ మాత అలంకార భక్తులకు సామూహికంగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్ర యంత్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల భాగంగా బ్రాహ్మణ ముత్తైదువకు సుహాసిని పూజ నిర్వహించారు.మహిళలు సామూహికంగా సౌందర్యలహరి శివానందలహరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మణపల్లి మురళీధర్ ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, బెలిదే అశోకు, పబ్బా ప్రకాశరావు,దేవరశెట్టి సోమయ్య, బ్రాహ్మణపల్లి సంతోష్ కుమార్, దేవర శెట్టి శ్రీకాంత్ అలంకరణ భక్తులు రాచర్ల వెంకటేశ్వరరావు, ఓరుగంటి శ్రీనివాసు,మద్ది హైమావతి, అడ్డగూడూరు శ్రీనివాస్ ,కమిటీ సభ్యులు నూక ముత్యాలమ్మ, బ్రాహ్మణపల్లి నాగమణి, కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్యకళ భక్తులు కనకరత్నం,సంధ్య, అశోక లక్ష్మి ,ప్రభావతి, ప్రేమలత,లావణ్య,శ్రీదేవి, లక్ష్మీ ప్రసన్న, నాగలక్ష్మి, ఉష,అశోక్ మిశ్రా, రాఘవాచార్యులు, వంశీకృష్ణ శర్మ దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి



**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండల పరిధిలో సాఫ్రాన్ వ్యాలీ నందు వంట మనిషిగా రెండు సంవత్సరాల నుంచి ఉంటూ అక్కడే నివసిస్తున్నాడు అయితే గత కొన్ని రోజులుగా కైలాష్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు అయితే నిన్న రాత్రి 9 గంటలకు భోంచేసి పడుకున్నాడు. ఈ రోజు ఉదయం 06.00 గంటలకి అక్కడే మేస్త్రి గా పని చేసె శివరాత్రి కృష్ణ అతన్ని లేపిన లేవలేదు అతను మరణించడని చూసి చిలకలూరుపేట లో ఉన్న విజయ్ కుమార్ భార్య కైలా అరుణ కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగ ఆమె వచ్చి చూడగా నిజము గానే ఆరోగ్యం క్షినించి చనిపోయి ఉన్నాడు. చిలకలూరిపేట గ్రామం పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ కు చెందిన కైలా విజయకుమార్ వయస్సు 38 సంవత్సరాలు. కైలా అరుణ దరఖాస్తు ఇవ్వగ చేగుంట యస్ ఐ పి, జి. చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లలో సూర్యాపేట మున్సిపాలిటీ





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిది :** పట్టణంలో సోమవారం రోజున సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని బతుకమ్మ ఆడు మహిళల సౌకర్యార్థం పట్టణంలో,విలీన గ్రామాలలో మొత్తం 44 ప్రాంతాలలో,33 నిమజ్జనం ప్రాంతాలలో లైటింగ్ ,భారీ కేడింగ్ ఏర్పాటు చేయుట జరుగుతున్నది అని అన్నారు ,మొదటి బతుకమ్మ రోజే బతుకమ్మ ఆడు ప్రాంతాలలో క్రషర్ పౌడర్ పోయించుట జరిగింది అని మున్సిపల్ కమీషనర్ సిపిచ్ హన్మంత రెడ్డి తెలిపారు ... సద్దుల చెరువు కట్ట పై 7 ప్రాంతాలలో విలీనవిగ్రామాలలో బతుకమ్మలను నిమజ్జనము చేయుటకు గాను 220 మంది సిబ్బందిని నియమించుట జరిగింది అన్నారు .. ఎవరు కూడా చెరువు లోకి పోవద్దు అన్నారు,

## సురక్షిత ప్రాంతాలకు వెళ్ళండి ఏం ఆర్ ఓ కృష్ణ ఎస్ ఐ





**అక్షర విజేత కృష్ణ :** కృష్ణా మండలం గుడెబల్లూరు గ్రామ పంచాయతీ శివారులోని వాసవి నగర్ క్యాంప్ వద్ద కృష్ణ నది మట్టం పెరుగుతుండడంతో స్థానిక తాహసిల్దార్ శ్రీనివాసులు కృష్ణ పోలీస్ ఎస్ ఐ నవీద్ ఆదివారం ఆ ప్రాంతంలో పర్యటించారు. సందర్భంగా స్థానికలతో మాట్లాడుతూ మరింత వరద పెరిగే అవకాశం ఉందని, స్థానికులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు.

## అయోధ్య రామ మందిర నిర్మాణ కర సేవకుని మాతృవియోగం



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** చిలుకూరు మండలం రామాపురం లో బిజెపి సీనియర్ నాయకులు ఆరె కాశీనాథం మాతృమూర్తి శతాధిక వృద్ధురాలు ఆరే శాంతమ్మ పరమపదించినారు వారి మృతికి చిలుకూరు మండలం భారతీయ జనతా పార్టీ సంతాపం ప్రకటించి నివాళులర్పించినారు . శాంతమ్మ రెండున్నర దశాబ్దాల కిందనే తమ కుమారులను రామ మందిర నిర్మాణానికి కరసేవకు పంపినారు ఆ సమయంలో కుమారులు జైలు పాలైన నిరాశ పడకుండా కుమారుని ప్రోత్సహించి నేటి రామ మందిర నిర్మాణం వరకు తమ కుమారులకు అండగా నిలబడింది అని శాంతమ్మతో ఉన్న ఉన్న పరిచయాలను గ్రామ ప్రజలు గుర్తుతెచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్, మండల జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ శెట్టి బసవయ్య, సీనియర్ నాయకులు కోడారు సుదర్శన్, మండల పార్టీ కోశాధికారి సీనియర్ నాయకులు మునుగంటి నాగాచారి తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ క్రాస్ రోడ్ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా సౌండ్ సిస్టం అందజేసిన భూక్యా సురేష్ నాయక్







**అక్షర విజేత ఎదులాపురం మున్సిపాలిటీ :** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల 29 వ వార్డు టేకుచెట్ల బజార్ నందు తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సందర్భంగా ఆడపడుచులకు కానుకగా సౌండ్ సిస్టం కొరకు 10,000/- రూపాయలు అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ ఎన్. పి. చారీ,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి సురేష్,వెంపటి వెంకన్న, కె. సురేష్ రెడ్డి,ఏ. రాము, ఉప్పలయ్య, వెంకన్న గౌడ్, టీచర్ రాములు నాయక్ స్థానిక ఆడపడుచులు పాల్గొన్నారు.

# మహమ్మదీయ కాలనీలో చోరీ

ఒకటిన్నర తులం, లక్షా 50 వేల నగదు చోరీ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని 5వ టౌన్ పరిధిలో మహ్మదీయ కాలనీలో చోరీ జరిగింది. ఈ సంఘటన ఆదివారం ఉదయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నగరంలోని మహమ్మదీయ కాలానికి చెందిన మహమ్మద్ షకీల్ రెండు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి కుటుంబం సభ్యులతో కలిసి వెళ్ళాడు. ఆదివారం ఉదయం తిరిగి ఇంటికి వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. ఇంటి పడక గదిలోని బీరువాను ధ్వంసం చేసి ఒకటిన్నర తులాల బంగారం, 15 గ్రాముల వెండితో పాటు లక్షా 50 వేల నగదును చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. బాధితులు 5వ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఘటన స్థలాన్ని 5 వ టౌన్ ఎస్సై పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా స్థాయి నాయకుల సమావేశం

స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మక చర్చలు



**అక్షర విజేత, చేవెళ్ల** రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో పార్టీ గెలుపు లక్ష్యంగా అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు క్యామ్ మల్లేష్ , కార్తిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపుతోనే జిల్లా ప్రజలు సంక్షేమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని, పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని తెలిపారు. అనంతరం, శంషాబాద్ హుడా కాలనీలో బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ బాకీ కార్డు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్డుల ద్వారా ప్రభుత్వం ఇంకా పూర్తి చేయని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లారు.

# భారతదేశం విశ్వగురు స్థానాన్ని చేరుకోవాలి

కరినగర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలంలోని కంది కట్కూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ దశమి ఉత్సవం లో ముఖ్య వక్త కరీంనగర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925 ప్రారంభమైందని అన్నారు.2025 విజయదశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది అన్నారు. శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాబోయే రోజులలో జనజాగరణ, హిందూ సమ్మేళనాలు, యువకుల సమ్మేళనాలు, ప్రతిష్ట వ్యక్తుల సమ్మేళనాలు, కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరముల కాలంలో అయోధ్యలో రామ మందిర నిర్మాణం,370 ఆర్టికల్ రద్దు, తిరుమలలో ఏడుకొండలను, రామసేతును కాపాడుకోవడం లాంటివి అనేక విజయాలు సాధించాం అన్నారు.వరదలు తుఫాను సమయాలలో కూడా సేవా కార్యక్రమాలను నిర్వహించడం,భారతదేశంతో పాకిస్తాన్ చైనా యుద్ధ సమయాలలో సైనికులకు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సహకారం అందించారు అని తెలియజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్ నిలబడింది అన్నారు. ఆర్ఎస్ఎస్ లో తయారైనటువంటి స్వయంసేవకులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని అన్నారు.పంచ పరివర్తన లో భాగంగా సమాజంలో కుల మత భేదం లేకుండా ఉండడం, పౌర విధులు నిర్వర్తించడం,స్వదేశీ వస్తువులను వినియోగించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, కుటుంబ విలువలను కాపాడుకోవడం, పాటించడం విషయాలను తెలియజేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ సంతోష్ రెడ్డి, ఖండ కార్య వాహ్ తాటిపల్లి మహేష్, ఖండ వ్యవస్థ ప్రముఖ్ కాసుపాక కిషన్, సంపర్క్ ప్రముఖ్ చల్ల సాగర్ రెడ్డి, భూమల్ల అనిల్ కుమార్,దేశెట్టి శ్రీనివాస్,గుంటి మహేష్, ముత్తవ్వ,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత





**అక్షర విజేత మాసాయిపేట :** ఈరోజు మాసాయిపేట మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు ఇవ్వడం జరిగింది మెదక్ జిల్లా మాసాయిపేట మండల పోతాన్ పల్లి గ్రామానికి చెందిన దేవోల్లా ఆనంద్ కి ఎంపీ రఘునందన్ రావు సహకారంతో 33 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఇవ్వడం జరిగింది అలాగే చెట్ల తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కేతావత్ రజిత లింగం గకి 16 వేల రూపాయల చెక్కు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాసాయిపేట మండల అధ్యక్షుడు మొలుగు నాగేందర్ రెడ్డి , కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు తలారి మల్లేష్ , ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఆకారం బాబు , మండల ప్రధాన కార్యదర్శి రవికిరణ్ , భూత్ అధ్యక్షులు నరేందర్ , రాజు , నరేష్ , సీనియర్ నాయకులు బాలకృష్ణ , సంతోష్ రెడ్డి , శ్రీకాంత్ గౌడ్ , ప్రశాంత్ , నారాయణరెడ్డి , మాజీ బూత్ అధ్యక్షులు వెంకట్ , తదితరులు పాల్గొన్నారు.

# అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సీనియర్ అడ్వకేట్ సబియా సుల్తానా కు ఘన సన్మానం

ఘనంగా సన్మానించిన నియోజకవర్గం బీసీ సేన సభ్యులు




**అక్షర విజేత షాద్నగర్ :** షాద్‌నగర్‌లో నియోజకవర్గ బీసీ సేన ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. షాద్ నగర్ సీనియర్ మహిళా అడ్వకేట్ సబియా సుల్తానా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన సందర్భంగా, బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, అసెంబ్లీ నియోజకవర్గ యువజన అధ్యక్షులు పాలాది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆమెను శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్, నియోజకవర్గ మహిళా అధ్యక్షులు బాస వరలక్ష్మి, నియోజకవర్గ బీసీ మహిళా ప్రధాన కార్యదర్శులు సౌజన్య, చెరుకు మమత తదితరులు పాల్గొన్నారు. అలాగే షాద్‌నగర్ టౌన్ బీసీ సేన అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్, మహిళా అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూషణం నరేష్, మహిళా ఉపాధ్యక్షురాలు అరుణ, సంపత్, విష్ణు చారి, సాయి తేజ తదితరులు హాజరై సబియా సుల్తానా కు శుభాకాంక్షలు తెలిపారు.

# అమ్మవారి మండపంలో అన్నప్రసాదవితరణ బాణాలు



**అక్షర విజేత ఖమ్మం 3 టౌన్:-** అన్నప్రసాద వితరణ గావించే భాగ్యం అమ్మవారు మనకు ప్రసాదించే ఒక వరమని దానిని ప్రతి ఒక్కరు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ అన్నారు. ఖమ్మం నగరం 3 టౌన్ ప్రాంతం లోనీ రజక వీధి నందు శ్రీ దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ దేవీ నవరాత్రి ఉత్సవ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ జరిగింది.. . ఈ యొక్క కార్యక్రమంలో బాణాల అనిత లక్ష్మణ్ దంపతులు పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండపాల వద్ద జరిగే పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, అన్నదానం కార్యక్రమాలు నవరాత్రులకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయన్నారు. ఎంతో నియమ నిష్ఠలతో నవరాత్రి ఉత్సవాలు జరపడం సంతోషకరమని, ఈ రోజు కమిటీ వారు, పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడాన్ని హర్షించారు. మహాశక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివచ్చే అశేష భక్తజనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు బాగా చేశారని చేశారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ నాయకులు నాళం సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారితో పాటు కాంగ్రెస్ నాయకులు తొగరు భాస్కర్,, మరాఠీ బీరేశ్, మలగ శ్రీకాంత్, అరూరి నరేష్ కమిటీ సభ్యులు గోనెల రవిశంకర్ తుపాకుల మధు గోనెల శివప్రసాద్ పగిళ్ల బుచ్చిబాబు అక్కినేపల్లి నరేష్ రేపాకుల అశోక్ అక్కినేపల్లి పవన్ గోనెల లక్ష్మణ్ వికాస్ సునీత శైలజ విజయ పగిళ్ల రాము నరసింహారావు గోనెల భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ పలు వార్డుల్లోనీ దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, మాజీ జెడ్పీటిసి కర్నూరి రామచందర్ , పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, ఓబీసీ రాష్ట్ర నాయకులు బండి ప్రభాకర్ యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్ , మునిమంద రమేష్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జగదంబ మాతకు ముక్కుపుడక సమర్పించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి దంపతులు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి దంపతులు ఆదివారం డిచ్పల్లి మండలం సాంపల్లి తాండాలోని జగదంబ మాత, సేవాలాల్ మహారాజ్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో సాంపల్లి తండావాసులు సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధిస్తే జగదంబ మాతకు ముక్కుపుడక, ఒడిబియ్యం సమర్పిస్తామని మొక్కుకోగా, ఆ మొక్కును ఎమ్మెల్యే దంపతులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ సాంపల్లి తండాకు కావాల్సిన నిధులు కేటాయిస్తానని, ఇప్పటికే మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. పాఠశాల ప్రహరీగోడ, మహిళా సంఘాల భవనం, అంగన్వాడి భవనం నిర్మాణం కోసం కృషి చేస్తున్నానని హామీ ఇచ్చారు. మహిళలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, పంట రుణ మాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తోందని వివరించారు. మంచి పని రిజర్వాయర్ పాత డిజైన్ ప్రకారమే జీవో త్వరలో వస్తుందని తెలిపారు.బిజెపి, టీఆర్ఎస్ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని విమర్శిస్తూ, స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42%, ఎస్టీలకు 10%, ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి వినోదిని రెడ్డి, మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు కంచెటి గంగాధర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

గరిడేపల్లి తుంబాయి గడ్డలో గణపతి యూత్ ఆధ్వర్యంలో మహానదాన కార్యక్రమం





**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల కేంద్రంలోని తుమ్మాయి గడ్డ గణపతి యూత్ ఆధ్వర్యంలో కనకదుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ మహా అన్నదాన కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, గరిడేపల్లి మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ %-% “కనకదుర్గమ్మ అమ్మవారు ఆదిశక్తి. ఆమెను భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో పూజిస్తే అందరికీ ఆశీస్సులు కలుగుతాయి. దసరా శుభాకాంక్షలు అందరికీ తెలియజేస్తున్నాం” అన్నారు. కార్యక్రమంలో తుమ్మాయి గడ్డ గణపతి యూత్ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# దుర్గామాత మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమం





**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ 19వ మరియు 22వ డివిజన్ లో దుర్గామాత మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగినది. ఈ అన్నదాన కార్యక్రమానికి భారీగా భక్తులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు మరియు పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, లక్కీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం మహారాష్ట్రలోని కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారిని దసరా నవరాత్రుల సందర్భంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ప్రార్థించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఈ శరన్నవరాత్రులు ప్రజల జీవితాల్లో శాంతి, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.

# సామాజిక సేవకు ఆదర్శం తులసీదాసు





**అక్షర విజేత ఖమ్మం:-** సామాజిక, ఆధ్యాత్మిక సేవలకు తులసీదాసు ఆదర్శంగా నిలిచారని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, విశ్రాంత పోలీసుసంఘం నాయకులు వెంకటనారాయణ అన్నారు. ఆదివారం కృషిభవన్ లోవిశ్రాంత పోలీసు శాఖ అడ్మినిస్ట్రేషన్ అధికారి జి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జెట్టిశ్రీకృష్ణ తులసీదాస్ అభినందన సన్మాన కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య మాట్లాడుతూ, విశ్రాంత పోలీసు ఉద్యోగిగా తులసీదాసు చేసిన సామాజిక, ఆధ్యాత్మిక సేవలు సమాజానికి ఆదర్శంగా నిలిచాయని వారి సేవలను కొనియాడారు. విశ్రాంత పోలీసు అధికారిగా తులసీదాసు సేవలు గుర్తించి ఇటీవల కీర్తిచక్ర తో సన్మానించారని పోలీసు అధికారుల సంఘం జిల్లా నాయకులు వెంకటనారాయణ చెప్పారు.సామాజిక సేవకుడు తులసీదాసును పలువురు ఘనంగా సన్మనించారు. ఈ కార్యక్రమంలో ఎస్జిపిఏటి జిల్లాప్రధానకార్యదర్శి రాయల రవికుమార్,విశ్రాంతపోలీసు అధికారులు రామబ్రహ్మాచారి, జనార్ధన్, చలపతిరావు, అక్తరున్నీసాబేగం, వెంకటనర్సమ్మ, బెల్లం రాధాకృష్ణ, కోట్యా,రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జాషువా స్పూర్తితో మనువాదంపై పోరాడాలి

కెవిపిఎస్ ఆధ్వర్యంలో జాషువా 130వ జయంతి.



**అక్షర విజేత ఖమ్మం:-**కెవిపిఎస్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్ నందు గుర్రం జాషువా 130వ జయంతి కార్యక్రమాన్ని చేపట్టి ఆయన చిత్ర పటానికి సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్ లు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల సంవత్సరాల తరబడి ప్రపంచంలో ఎక్కడా లేని కుల వివక్ష మన దేశంలో మనుస్మృతి పేరుతో వివక్ష దాడులు కొనసాగడం హేయనీయమన్నారు. గుర్రం జాషువా స్పూర్తితో మనువాదంపై పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, బోట్ల సాగర్, డివైఎఫ్ఐ నాయకులు బషీర్, రమేష్, మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, కెవిపిఎస్ నాయకులు ఎస్ కె సైదులు, పగిడిపల్లి వెంకట్రావు, లత, శాంతయ్య, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# బీసీల వ్యతిరేకి మాధవరెడ్డి పిటిషన్ విత్ డ్రా చేసుకోవాలి

బీసీ సంఘం మండల అధ్యక్షుడు రామకృష్ణ.



**అక్షర విజేత, చిన్నంబావి :** బీసీల వ్యతిరేకి మాధవరెడ్డి పిటిషన్ విత్ డ్రా చేసుకోవాలనీ చిన్నంబావి మండల కేంద్రంలోని వాల్మీకి చౌరస్తాలో ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో విడుదల చేయగా ఆ జీవోకు వ్యతిరేకంగా రెడ్డి జాగృతి అధ్యక్షుడు మాధవ రెడ్డి, కోర్టులో కేసు వేసిన సందర్భంగా దాని నిరసిస్తూ బీసీ సంఘం ఆధ్వర్యంలో మాధవ రెడ్డి, దిష్టి బొమ్మను వాల్మీకి చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షుడు రామకృష్ణ, మాట్లాడుతూ మేము రెడ్లకు వ్యతిరేకం కాదు కానీ మాకు రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభ్యున్నతి కొరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే దానికి వ్యతిరేకంగా హైకోర్టు లో పిటిషన్ వేసిన బీసీ వ్యతిరేకి మాధవ రెడ్డి, కేసును విత్ డ్రా చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం తాలూకా అధ్యక్షుడు రాజ్ కుమార్ నాయుడు, వాల్మీకి సంఘం తాలూకా ప్రధాన కార్యదర్శి సుధాకర్ నాయుడు, వెంకటేష్, బాలగౌడ్, ఉమేష్, బాలకృష్ణ, పరుశు రాం, రజనీకాంత్, వివిధ బీసీ సంఘాల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# భగత్సింగ్ పోరాట స్ఫూర్తితో ముందుకు

## భగత్సింగ్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

## ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్



**అక్షర విజేత, చేవెళ్ల :** భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమిద్దామని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్ పేర్కొన్నారు. భగత్ సింగ్ 118వ జయంతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల ప్రాయంలోనే ఉరి కొయ్యకు ప్రాణాలర్పించిన వీర కిషోరం భగత్ సింగ్ అని కొనియాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భగత్ సింగ్ ఆలోచనలకు విరుద్ధం గా మతోన్మాద విధానాలతో తినే తిండి, కట్టే బట్టపై ఆంక్షలు విధిస్తోందని ఆరోపించారు. భగత్సింగ్ జీవిత చరిత్రను కనుమరుగు చేసేందుకు యత్నిస్తోందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వ హించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సభ్యుడు మాల చందు, డివిజన్ ఉపాధ్యక్షుడు యశ్వంత్ ,ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ నాయకులు విష్ణు గుప్తా, ఇర్ఫాన్, ప్రశాంత్, అంకుష్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

## ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్



**అక్షర విజేత మరిపెడ:** మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో దుర్గమ్మ తల్లిని దర్శించుకొని పూజలు చేసి అన్నదాన కార్యక్రమంను ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "దసరా నవరాత్రి మహోత్సవాలు మన భారతీయ సాంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయని భక్తి, శ్రద్ధలతో నిర్వహించే అన్నదానం మహాదానంగా పరిగణించబడుతుందని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పేద, ధనిక తేడా లేకుండా కలిసి భగవంతుని పూజించడం, ఆహారాన్ని పంచుకోవడం ద్వారా సౌహార్దం, సోదరభావం పెరుగుతాయి" అని పేర్కొన్నారు. ప్రతి ఏడాది దసరా సందర్భంగా జరుగుతున్న ఈ దుర్గామాత అన్నదాన కార్యక్రమం మరిపెడ మండల ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఇలాంటి సేవా కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నుండి సహాయం అందించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని పలువురు సామాజిక సేవకులు స్వచ్ఛందంగా సేవలందించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులను ఎమ్మెల్యే గారు అభినందించారు.

# అర్హత కలిగిన నిరుపేద కళాకారులకు ప్రభుత్వం అండగా ఉండాలి

## కళాకారుల అందరికీ రాష్ట్ర ప్రభుత్వం కళాకారుల గుర్తింపు కార్డులు అందజేసి

## వయసు పైపడిన వారికి పింఛన్ ఇవ్వాలని డైరెక్టర్ కి తెలిపారు



**అక్షర విజేత గరిడేపల్లి :** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ నూతన డైరెక్టర్ డా. ఏనుగు నర్సింహా రెడ్డిను సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా అకాడమీ అధ్యక్షుడు అమరవరపు సతీష్ మాట్లాడుతూ "అర్హత కలిగిన నిరుపేద కళాకారులకు ప్రభుత్వం అండగా నిలవాలి. రాష్ట్రంలోని ప్రతి కళాకారునికి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు వయసు పైబడిన వారికి పింఛన్ కల్పించాలి. ఇందిరమ్మ ఇండ్లలో కళాకారులకు ప్రత్యేక అవకాశాలు కలగాలి. అలాగే సంగీత పరికరాలు, డ్రెస్ కోడ్ అందజేయడంతో పాటు కళాకారుల భృతి కింద కనీసం నెలకు రూ.10 వేల వేతనం ఇవ్వాలి" అని డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్పనా, నాగమణి, స్వరూప, చంద్రకళ, రాణి, అనురాధ, వీరబాబు, శోభన్, సంధ్య, భువనేశ్వరి, సునీత, మరియమ్మ, శారదా తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఘాట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే ధన్ పాల్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సద్దుల బతుకమ్మ సందర్భంగా నగరంలో ఉన్న బొడ్డెమ్మ చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ ను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగకు విశేష స్థానం ఉందన్నారు. తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు ప్రకృతిని పార్వతి దేవిగా పూజిస్తూ ఆనందోత్సవాల మధ్య ఆఖరి రోజున సద్దుల బతుకమ్మగా నిమజ్జనం చేయడం అనవయితీగా వస్తుందని అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఇందూర్ నగరంలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే నేపథ్యంలో, ఘాట్ వద్ద పరిశుభ్రత, కాంతివంతమైన విద్యుత్ వెలుగులు,త్రాగునిరు మరియు ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బతుకమ్మ నిమజ్జనం సమయంలో చిన్న పిల్లల పట్ల తల్లితండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ పండుగను ప్రజలంతా ఆనందంగా, భద్రతగా జరుపుకోవాలని సూచిస్తూ, అవసరమైన అన్ని ఏర్పాట్లను సమయానుకూలంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఈ సుదర్శన్ రెడ్డి, ఏ ఈ ఇనాయత్ అలీ,మున్సిపల్ సిబ్బంది తాజా మాజీ కార్పొరేటర్లు ఇల్లేందుల మమతా, ప్రభాకర్, వెల్డింగ్ నారాయణ , బీజేపీ నాయకులు చిరంజీవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యశోధక్ సమాజ్ 152 సంవత్సరాల స్ఫూర్తి

## మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య

## కుల చైతన్యం కాదు, కుల నిర్మూలనా చైతన్యం కోసం పోరాడుదాం





**అక్షర విజేత ఖమ్మం:-** "సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తిగా సాగుదాం. కుల చైతన్యం కాదు, కుల నిర్మూలనా చైతన్యం కోసం పోరాడుదాం. మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే" అని మహాత్మా జ్యోతిరావు పూలే చెప్పిన ఆలోచనలతో, ఈ దేశ సమాజాన్ని మార్చే ఉద్యమాలని పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ అన్నారు. ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సత్య సోదక్ సమాజ సదస్సు ను స్థానిక రామ నరసయ్య విజ్ఞానకేంద్రంలో పి డి ఎస్ యూ ఖమ్మంజిల్లాఅధ్యక్షులు తిప్పరపులక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించడంజరిగింది.

**ఈసందర్భంగా వారుపాల్గొనిమాట్లాడుతూ**

1873 జూన్‌లో పూలే రచించిన గులాంగిరి గ్రంథం, బ్రాహ్మణీయ ఆధిపత్యం మరియు వర్ణవ్యవస్థ ఆధారిత దోపిడీపై తీవ్ర విమర్శ చేస్తూ, శూద్రులు అతి శూద్రుల బానిసత్వాన్ని బహిర్గతం చేసిందాన్నారు ఈ చైతన్యంతోనే ఆయన సత్యశోధక్ సమాజ్ను స్థాపించారు. ఇది బ్రాహ్మణ పూజారుల ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ, కులాంతర వివాహాలు, సత్యశోధక్ వివాహాలు, శ్రామిక%-%రైతు%-%కార్మిక వర్గాల ఐక్యత, మహిళా విముక్తి, విద్యా విస్తరణ కోసం పోరాడిందాన్నారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే తో కలిసి జ్యోతిరావు పూలే, మహిళా విద్య, అణగారిన వర్గాల విద్య, రాత్రి పాఠశాలలు, వితంతువుల విద్య వంటి సంస్కరణలను ప్రారంభించారు.సావిత్రిబాయి ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ కూడా మహిళా విద్యా పునాదులు వేసి, స్త్రీ పురుష సమానత్వానికి మార్గం సుగమం చేశారు. సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కార్మిక వర్గాలు, రైతులు తమ శ్రమదోపిడీకి వ్యతిరేకంగా లేచారు. ఆధిపత్య శక్తులపై, జమిందారీ%-%భూస్వామ్యంపై పోరాటాలు కొనసాగించారు. నేటి విద్యార్థి లోకం కూడా హేతుబద్ధ ఆలోచన, శాస్త్రీయ అవగాహనతో మతోన్మాదాన్ని ఎదుర్కోవాలి. కుల చైతన్యం కాకుండా, కుల నిర్మూలనా చైతన్యం కోసం కృషి చేయాలి. మతం పేరుతో ప్రజలను విభజించే బీజేపీ-ఆర్ఎస్ఎస్ భావజాలంపై ప్రతిపక్ష పోరాటం అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యూ ఖమ్మం మహిళా నాయకురాలు కీర్తి జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ సహాయ కార్యదర్శి. యశ్వంత్, జిల్లా నాయకులు పృథ్వి, సందీప్, సురేష్,కార్తీక్, అన్వేష్, ప్రాణవ్, హరి చంద్ర, శ్రీకాంత్, నవీన్, నిఖిల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ సింహం భగత్ సింగ్ ఆశయ బాటలో నేటి యువత పయనించాలి

## రాష్ట్రవ్యాప్తంగా భగత్ సింగ్ భవనాలను ఏర్పాటు చేయాలి

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి,ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,కార్యక్రమంలోఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎఐఎఫ్డివై రాష్ట్ర ఉపాధ్యక్షులు పసులేటి వెంకటేష్ పిలుపు



**అక్షర విజేత బెలింగంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని రామ టాకీస్ సెంటర్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి,ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,పార్టీ,ఎఐఎఫ్డిఎస్, ఎఐఎఫ్డివై జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘనంగ 118 వ జయంతి గణంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి,నూనూగు మీసాల చిన్న వయసులోనే రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ పార్లమెంటు పైన బాంబుల వర్షం కురిపించి చిరునవ్వులు చిందిస్తూ ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించి యువతను విప్లవ బాటలో పయనించాలని, బానిసత్వాన్ని ఎదిరించాలని,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి పారద్రోలే వరకు విశ్రమించొద్దని నినదించిన,ప్రబోధించిన వీర కిశోరం,విప్లవ సింహం,యువతరానికి స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ అని,ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయిన ఆయన మరణం ఈ దేశంలో విప్లవానికి శంఖారావాన్ని పూరించిందని, యువతరాన్ని మేల్కొలిపిందని, చైతన్యాన్ని రగిలించిందని,అన్ని వర్గాల ప్రజలను కదిలించిందని, ఎంతోమంది వీరులను, విప్లవకారులను ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసిందని,ఆనాటి అమరుల త్యాగ ఫలితమే ఈనాటి స్వాతంత్ర్యమని,కాని ఆ అమరుల కలలు ఈనాటి వరకు నెరవేరలేదని,అధికార మార్పు మాత్రమే జరిగిందని,తెల్లదొరలు పోయి నల్లదొరలు వచ్చారని, ప్రజల బ్రతుకుల్లో అనువంతైన మార్పు రాలేదని, పేదరికం,దోపిడి పోలేదని, విద్య,వైద్యం ఉద్యోగం,దున్నేవానికి భూమి,గిట్టుబాటు ధరలు,ఆడపిల్లల జీవితాలకు భద్రత ఇంకెన్నో మరెన్నో సమస్యలు తీరే దారి కనుచూపుమేరలో కానరావడంలేదని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి,అవకాశవాద, ప్రజావ్యతిరేక పాలన వల్ల ఈ దేశంలోని బడుగు,బలహీన వర్గాలు రెక్కాడితేనే డొక్కాడే కష్టజీవులు, రైతులు,వ్యవసాయ కూలీలు,అన్ని వర్గాల ప్రజలు ప్రతిరోజు పడరాని పాట్లు పడుతున్నారని,బ్రతుకు బండి లాగలేకపోతున్నారని, అందుకే అమరజీవి భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో యువత నడుము కట్టాలని,పిడికిలెత్తాలని, ఈ దోపిడి పాలనకు చరమగీతం పాడాలని జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎఐఎఫ్డివై రాష్ట్ర ఉపాధ్యక్షులు పసులేటి వెంకటేష్,ఎంసిపిఐ(యు) పార్టీ పట్టణకార్యదర్శి ఆరెపల్లి రమేష్, తోగరి రాహుల్,, సంజయ్, సునీత్ తదితరులు పాల్గొన్నారు.

# 118 ఏళ్ల ఉయ్యాలకు వందనాలు




భగత్ సింగ్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన జార్జిరెడ్డి పిడిఎసు



## యు ఖమ్మం జిల్లా కమిటీ

**అక్షర విజేత ఖమ్మం:-** తనే ఒక నిప్పు కణికై ఈ దేశానికి వెలుగు రవ్వలను అందించిన వీర కిషోరం మన దేశ స్వాతంత్ర పోరాటంలో యువత మెదళ్లను పదునేక్కించిన వీర కిషోరం రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడ గడ లడించిన షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్ది యువతరం పోరాడాలని జార్జిరెడ్డి పిడిఎసు యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ సుమంత్ పిలుపునిచ్చారు. స్థానిక ఖమ్మం 14 డివిజన్ చెరుకుపల్లి వారి మామిడి తోట ఏరియాలో జార్జిరెడ్డి పిడిఎసు యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా సురేష్ అధ్యక్షత న భగత్ సింగ్ చిత్ర పఠానికి నివాళ్ళు అర్పించారు.

**ఈ సందర్భంగా జార్జిరెడ్డి పిడిఎసు యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమంత్ మాట్లాడుతూ**

78 ఏళ్ల స్వతంత్ర భారతంలో ప్రజలను పట్టిపీడిస్తున్న విద్యా,వైద్య,ఆకలి, కూడు,గుడ్డ, గూడు దారిద్ర్యాన్ని పోగొట్టటానికి ప్రతి విద్యార్థి,యువతరం భగత్ సింగ్ లా ఆలోచించాలని, నేటి సమాజంలో ప్రతి సమస్యకు ఒక భగత్ సింగ్ ఉండాలని కోరుకోవడమే కాదు, ప్రతి కుటుంబంలో ఒక్కో విద్యార్ధి భగత్ సింగ్ లు కావాలని, దోపిడి పీడన లేని విద్య,వైద్య వ్యవస్థ మార్పు కోసం,నవ్య నవ నూతన సమ సమాజాం కోసం విద్యార్ది యువతరం నడుం బిగించాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాలకులు తీసుకొస్తున్న విద్య విధానలో మార్పులు వల్ల ప్రాథమిక దశలోనే విద్యార్థుల ఆలోచనలు గంజాయి,డ్రగ్స్, చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారు, వారు ఆవేదన వ్యక్తం చేశారు వైట్ కాలర్లుగా చలామణి అయ్యే రాజకీయ నాయకులు, పాలకులు అండదండలతో గంజాయి, డ్రగ్స్ స్మగ్లింగ్ జరుగుతుందని, పాలకుల విధానాలను ప్రశ్నించకుండా విద్యార్ది యువతరం మత్తు లో ఉండే అందుకు చాప కింద నీరులా విద్యాసంస్థల్లో వివిధ రూపాలలో మాదకద్రవ్యాలను సప్లై చేస్తూ విద్యా వ్యవస్థ పట్టిస్తున్నారని, వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పిడిఎసు యు ఖమ్మం జిల్లా నేతలు రాము,జగదీశ్, చరణ్, అరవింద్,వెంకటేష్, వీరబాబు, వెంకటేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ రేడియాల్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి









## ఫ్యూచర్ సిటీతో రూపురేఖలు మారనున్న కందుకూరు మండలం

## ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మీర్ ఖాన్ పేటలో ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ, భవన నిర్మాణనికి. గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరచడం ఆర్థిక అభివృద్ధికి తోడ్పడేందుకు రావిర్యాల టాటా ఇంటర్ చేంజ్ నుండి ప్రతిపాదిత ప్రాంతీయ రింగ్ రోడ్డు ఆమనగల్ వరకు గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవన నిర్మాణానికి, శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ,ముఖ్యమంత్రి సలహాదారుడు. వేం నరేందర్ రెడ్డి. శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం శాసనసభ సభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి , మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం నాయకులు దేప భాస్కర్ రెడ్డి. బొక్క జంగారెడ్డి. ఏనుగు జంగారెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్. వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య. టిపిసిసి మెంబర్స్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. మహేశ్వరం కందుకూరు మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిర్మన్ పల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా






## రేణుక మాత ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి కృషి

### రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తిర్మన్ పల్లి గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. ఆదివారం తిర్మన్ పల్లి గ్రామంలోని రేణుక మాత ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అండగా నిలిచిన తిర్మన్ పల్లి గ్రామానికి అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. బీసీలకు 42% రిజర్వేషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, అయితే బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు కుట్రపూరితంగా అడ్డంకులు సృష్టిస్తున్నాయని విమర్శించారు. "జీవో విడుదలైన వెంటనే కొందరు కోర్టుల్లో కేసులు వేసినా, బీసీ రిజర్వేషన్ల హామీని తప్పకుండా అమలు చేస్తాం" అని భూపతి రెడ్డి స్పష్టం చేశారు. అలాగే బీసీ సమాజానికి గౌరవం కల్పించేందుకు మహేష్ కుమార్ గౌడ్‌ను టిపిసిసి అధ్యక్షుడిగా నియమించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని 15 బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా లేవని విమర్శించారు. "ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ఆలయ పునర్నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తాను" అని భూపతి రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం గౌడ సంఘ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి ముదిరాజ్, మాజీ ఎంపిటిసి చింతల కిషన్, నల్లవెల్లి సహకార సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్ రెడ్డి సంతోష్ రెడ్డి, కిసాన్ ఖేత్ అధ్యక్షులు ఎల్ఐసి గంగాధర్, గౌడ సంఘం అధ్యక్షులు రాజా నర్సాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, జంగిలి లక్ష్మి, బోక్క గంగాధర్, గోపు గోపాల్, సాదు రవి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గౌడ కుల సంఘ సభ్యులు, గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రుల సందర్భంగా బోనమెత్తిన శివాజీ యూత్



**అక్షర విజేత మునగాల:-** మండల కేంద్రం లోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవ దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు మేళతాళాలతో మునగాల పురవీధులలో ఊరేగింపుతో స్థానికంగా ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మ వారి కి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ కమిటీ సభ్యులు కాసర్ల భారత్ కుమార్, పసుపులేటి గోపి, పత్తిపాటి గోపి, కుందూరు విజయ్, కాసర్ల వెంకట్, దండి పుల్లయ్య, వల్లోజు వెంకటకృష్ణ, వల్లోజు బాలకృష్ణ, అనంతుల సత్యం, అనంతల శీను, కుందూరు వీరభద్రం, తాటికొండ సురేష్, కుందూరు కాలేశ్వరరావు, సామాజిక కార్యకర్త గంధం సైదులు, గంధం అంకమ్మరావు భవాని మాలధారణ స్వాములు , అదిక స్థానంలో పాల్గొని విజయవంతం చేశారు.

# 1984 నాటి పది పైసలతో దుర్గాదేవి ప్రతిరూపం



### కంటికి కనిపించని నానాలతో అమ్మ వారు కనువిందు

### శ్రమించి నానాలు సేకరించాను: రామకోటి రామరాజు

**అక్షర విజేత గజ్వేల్ :** దుర్గాదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆదివారం రోజు 1984 సంవత్సరంలో వాడిన అలనాటి పది పైసల నానాలను ఎక్కడెక్కడో సేకరించి వాటితో అమ్మ వారి అద్భుత చిత్రాన్ని చిత్రించి భక్తులను మంత్ర ముగ్ధులను చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు వాడిన పది పైసలు ఇప్పుడు చూద్దామన్న దొరకవన్నారు. అమ్మ వారి చిత్రం కోసం నలుమూలల నుండి సేకరించానన్నారు. భక్తులు చిత్రాన్ని తిలకించి అప్పుడు చూశాము ఈ నానాలను ఇప్పుడు ఈ చిత్రం ద్వారా చూసి ఆనందించామన్నారు.

# ఏలేశ్వరం అర్బన్ పీహెచ్సీలో......

# స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం




**అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** ఏలేశ్వరం అర్బన్ పిహెచ్సి పరిధిలో అంబేద్కర్ నగర్ సచివాలయం వద్ద స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని అర్బన్ పిహెచ్సి హెల్త్ సూపర్వైజర్ ఎస్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వారు అన్నారు. మహిళల్లో అధికంగా క్యాన్సర్ వ్యాధి రావడం జరుగుతుందని, తొలి దశలోనే వ్యాధికి సంబంధించిన స్క్రీనింగ్ టెస్ట్ లు వాటికి సంబంధించిన టెస్టులన్నీ చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఆశా వర్కర్ల క్యాన్సర్ పై పాట,నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్థూలకాయ నివారణకు చక్కెర, నూనె వంటి పదార్థాలను తినే ఆహారంలో తక్కువగా వాడుకోవడం వల్ల కొవ్వు, అధిక బరువును తగ్గించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య,కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపాలకృష్ణ,మూది నారాయణస్వామి,బదిరెడ్డి గోవింద్ బాబు,శిడగం వెంకటేశ్వరరావు,సామంతుల సూర్య కుమార్,సుంకర రాంబాబు,బదిరెడ్డి వెంకటరమణమ్మ,కోణాల వెంకటరమణ,ఎండగుండి నాగబాబు, పెంద్ర శీను,మామిడి శ్రీను,షేక్ఇమ్రాన్ నగర పంచాయతీ ఇంచార్జ్ కమిషనర్ సూర్యప్రకాశరావు,హెల్త్ సూపర్వైజర్ ఎస్వీ రమణ,ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్యకుమారి,సబ్ యూనిట్ ఆఫీసర్ ఎన్ వి సత్యనారాయణ,ఫార్మసిస్ట్ మణికుమార్,హెల్త్ అసిస్టెంట్ రాజేంద్రప్రసాద్,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,అంగన్వాడి వర్కర్లు తదితర కూటమి పార్టీ శ్రేణులు,వైసీపీ శ్రేణులు, ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బుదూర్ గ్రామంలో ఘనంగా గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలు లో పాల్గొన్న

### బి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామమతీర్థం అమ్రేష్



**అక్షర విజేత మంత్రాలయం :** బిఎస్ఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం బుదూరు గ్రామం నందు పురాణ కవి దళిత సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు రామతీర్థం అమరేష్ మాట్లాడుతూ గుర్రం జాషువా తెలుగు సాహిత్యానికి వెలుగు అన్నాడు, ఆయన అంటరానితనం , వివక్షతను ఎదురుచూసిన సమయంలో గబ్బిలం, ఫిర్దోసి, కందిసీకుడు అనే రచనల ద్వారా ప్రపంచానికి పద్య రూపంలో సాహిత్యాన్ని వెదజల్లాడని కొనియాడారు, అలాంటి మహనీయులు అడుగుజాడల్లో నేటి యువత నడవాలని కోరారు, బుదూర్ గ్రామం మహనీయుల అడుగుజాడల్లో నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకుడు మీనుగ రంగయ్య, బిఎస్ఎస్ నాయకులు ప్రభాకర్, భీమన్న కరుణాకర్, బాలు, దేవరాజు, ప్రేమ్ కుమార్, ధనుష్ , జాన్, చరణ్, నరసప్ప, క్రీస్తు రాజు, రామతీర్థం చిన్న, రామతీర్థం విజయ్, డేవిడ్, ముక్కరన్న, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**అక్షర విజేత మునగాల:-** మునగాల: దేవీనవ రాత్రోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని చేయూత యూత్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు మొదటగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేపట్టారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవీ నవరత్రోత్సవాలు సందర్భంగా అన్నప్రసాద వితరణ చేపట్టామని పేర్కొన్నారు,ఈకార్యక్రమంలో సామాజికకార్యకర్త బీ.సీ.సంఘం నాయకులు చింతకాయల నాగరాజు, భక్తులకు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.నిర్వాహకుల ఏర్పాట్లపై ఆనందంవ్యక్తం చేశారు,ఈకార్యక్రమంలో కమిటీసభ్యులు శ్రీను,వీరబాబు గోపి, ప్రశాంత్,సాయి,ఉపేందర్, రాజేష్, వీరబాబు,నరసింహారావు, ఉపేందర్, సందీప్, గోపి,శివకృష్ణ గౌడ్ శివకృష్ణ గౌడ్శివ, నాగేశ్వరరావు,విజయ్,ప్రణయ్, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు...

# 240 టన్నుల మెటల్ తో భారీ గుంతలు పూడ్చివేత

### ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆదేశాలతో రోడ్లకు మోక్షం.

### హర్షం వ్యక్తం చేస్తున్న వాహనదారులు.




**అక్షరవిజేత,. లింగపాలెం:-** చింతలపూడి నుండి ఏలూరు వెళ్లే ప్రధాన రహదారి ధర్మాజీగూడెం సమీపంలో జూనియర్ కాలేజీ, అక్షర నందన స్కూల్ దగ్గర భారీ గోతులు పడి వాహన దారులకు ప్రయాణం నరకయాతనగా తయారయ్యింది. ఈ విషయంపై స్థానిక శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ స్థానిక నాయకులుతో మాట్లాడి ప్రయాణికులకు రహదారి వల్ల ఏ ఇబ్బంది రాకూడదని తక్షణ మరమ్మత్తులు ఏర్పాటు చేయాలని సూచించారు. రెండు రోజులుగా సాగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులు నాయకులు దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. నాయకుల స్వంత ఖర్చులతో భారీ గోతులను పూడ్పించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో భారీగా పడిన గోతులను స్థానిక నాయకులు పూడ్పించారు. వాహనదారులకు ఇక్కట్లు తొలగిపోయినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక నాయకులు వేంపాటి రాధికప్రసాద్, గారపాటి బుజ్జియ్య, నిమ్మగడ్డ సుధాకర్, మోరంపూడి ప్రసాద్ పర్యవేక్షణలో 240 టన్నుల మెటల్ తో రోడ్డు గుంతలు పూడ్చినందుకు వాహనదారులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# కోటగుళ్లలో వైద్య కళాశాలల ప్రొఫెసర్ల బృందం పూజలు



**అక్షర విజేత, గణపురం:** గణపురంమండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం గాంధీ, కాకతీయ మెడికల్ కళాశాలలకు చెందిన ప్రొఫెసర్లు డాక్టర్ అనిత, డాక్టర్ మాలతి, డాక్టర్ అనురాధలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# గ్రూప్-2 ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్ గా బాయికాడి సుష్మిత



**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రభుత్వం వెలువరించిన గ్రూప్ 2 ఫలితాల్లో పాపన్నపేట మండలం అబ్లాపూర్ గ్రామానికి చెందిన బాయికాడి సుష్మిత డిప్యూటీ తహసీల్దార్ పోస్టుకు ఎంపికయ్యారు. కొల్చారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తున్న సుష్మిత ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్స్ పరీక్షలో సత్తా చాటారు. గతంలో వెలువరించిన ఫలితాల్లో మహిళల విభాగంలో టాపర్ గా నిలవడం విశేషం. ప్రస్తుతం వెలువరించినటువంటి ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్ గా ఎంపికైనట్లు ఆమె తెలిపారు. తన భర్త కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే నేను ఈ విజయాన్ని సాధించినట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. నిరుపేద ప్రజల సమస్యలు తనకు తెలుసునని వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# దేవి నవరాత్రి పూజల్లో ముద్దం మల్లికార్జున్ ఘనంగా సన్మానించి న నిర్వాహకులు




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఓల్డ్ బోయిన్పల్లి 119వ డివిజన్ మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నం.4లో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు, యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ దర్శించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు ధర్మయ్య, సుబ్బు మరియు కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

### కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బృహత్ పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్దిదారులు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మాలోతు చంద్రు నాయక్ కలిసి నిర్మాణ పనులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి భూమిపూజ చేశారు. సూర్యాపేట పట్టణంలోని 18వ వార్డు లో ఆదిమల్ల ప్రమీల వాంకుడొతు హచ్చి లబ్దిదారుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. త్వరగా ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బైరు శైలేందేర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చిలుముల సునీల్ రెడ్డి, 18వ వార్డు కాంగ్రెస్ నాయకులు వాంకుడొతు రవి నాయక్, వాంకుడొతు దేవేందర్, కొండూరు మహేష్, వెంకట రమణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్తిపాటి పుల్లారావుని మర్యాదపూర్వకంగా కలిసిన వెంకటేశ్వర్లు



**అక్షర విజేత చిలకలూరిపేట :** నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు ని ప్రత్తిపాటి పుల్లారావు సత్కరించి అభినందించారు...

# బీసీలపై రెడ్డి జాగృతి సంస్థ కుట్ర

## షాద్ నగర్ లో బీసీ జేఏసీ నేతల నిరసన.



**అక్షర విజేత షాద్నగర్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాంతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నంబర్ 9 ను ప్రభుత్వం తీసుకొస్తే దాన్ని వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతి సంస్థ హై కోర్టులో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు తగ్గించాలని వేసిన పిటిషన్ ను వెనక్కి తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీసీ జేఏసీ బహుజన నేతలు ప్లక్ కార్డులు చెతపట్టుకొని రెడ్డి జాగృతి సంస్థ కు వ్యతిరేకంగా నినాదాలు ఈ సందర్భంగా బీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ (ఈడబ్ల్యుసి) కోట పది శాతం విద్య ఉద్యోగాల్లో పెంచినప్పుడు దానిని బీసీలు ఎప్పుడూ కూడా వ్యతిరేకించలేదు కానీ కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయంపై రెడ్డి జాగృతి సంస్థ కోర్టుకు వెళ్ళడంలో అంతర్యం ఏమిటో తెలపాలని అన్నారు వెంటనే ఆ పిటిషన్ ను వెనక్కి తీసుకోవాలని కోరారు అదేవిధంగా బిసిలకు విద్య ఉద్యోగాల్లో రాజకీయాలలో కూడా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు సమాజంలో రెండు వర్గాల మధ్య అలజడి సృష్టించే విధంగా పూనుకుంటున్న రెడ్డి జాగృతి సంస్థ ను పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ బహుజన నేతలు టీజీ.శ్రీనివాస్ రవీంద్రనాథ్ అర్జునప్ప నర్సింలు గౌడ్ కరుణాకర్ చంద్రశేఖరప్ప వెంకటేష్ శంకర్ శ్రీను నర్సింలు నరేష్ రామలింగం శేఖర్ గౌడ్ వలిగ కృష్ణ బిజిలి సత్యం తదితరులు పాల్గొన్నారు..

# నవీన్ ను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్





**అక్షర విజేత తిమ్మాపురం :** యడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామ వాస్తవ్యులు కొరివి మధుబాబు కుమారుని నూతన వస్త్ర బహూకరణ వేడుక వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై చిరంజీవి నవీన్ ను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ లి ఈ వేడుకలో వారి వెంట లిసాతులూరి కోటి రావూరి దాసు , కొప్పుల దినకర్ గారు, కొప్పుల రత్నకుమార్ ,పుల్లగూర ఆనంద్ ,యనమాల కోటేశ్వరరావు , కత్తి విజయ్ లి తదితరులున్నారు.

# ఉంగుటూరు నియోజకవర్గంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సుడిగాలి పర్యటన

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం ఎంపీ పుట్టా మహేష్ కుమార్





**అక్షరవిజేత., ఉంగుటూరు:-** హామీ ఇచ్చిన మేరకు ఏడాది లోపే రోడ్లు నిర్మించామని, కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని అన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఆదివారం ఉదయం ఉంగుటూరు నియోజకవర్గంలో పర్యటించిన ఎంపీ పలు రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ముందుగా గుండుగొలను బీసీ కాలనీలో రూ: 70 లక్షలతో బీసీ కాలనీ 1వ రోడ్డు నుండి 16వ రోడ్డు నిర్మించే సీసీ రోడ్డుకు, రూ: 45 లక్షలతో నిర్మించే బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎంపీ, అనంతరం కైకరంలో రూ: 95.5 లక్షలతో నిర్మించే డ్రెయిన్లు, సీసీ రోడ్స్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం చిన్న నింద్రకొలనులో రూ: కోటి రూపాయలతో నిర్మించిన బిటి, సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, జడ్పీ ఛైర్ పర్సన్ శ్రీమతి గంట పద్మశ్రీ ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న నింద్రకొలనులో స్థానిక ప్రజలతో ఎంపీ కాసేపు ముచ్చటించారు. గత ప్రభుత్వంలో రోడ్లు పూర్తిగా నిర్లక్ష్యం చేయగా, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిధుల కొరత ఉన్నా, రోడ్లకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అంతకు ముందు ఉంగుటూరు వెళుతూ పి.కన్నాపురం రైల్వే గేట్ వద్ద ఆగిన ఎంపీకి గ్రామస్థులు స్వాగతం పలికారు. కన్నాపురంతో పాటు పలు గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న రైల్వే గేటు వద్ద ఆర్వోబీ నిర్మించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. రైల్వే అధికారులను పంపి సర్వే చేయించి ఆర్వోబీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఉదయం ఉంగుటూరు బయలుదేరిన ఎంపీ ముందుగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య తో కలిసి ఏలూరు పట్టణంలోని ఆర్ఆర్ పేటలో "ఆరా క్లినిక్" హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహా చండి దేవి అవతారంలో కనకదుర్గమ్మ అమ్మ వారు..



**అక్షర విజేత మరిపెడ :** శరన్నవరాత్రి మహొత్సవాలలో ఏడో రోజు కనకదుర్గమ్మ శ్రీ మహా చండీ దేవిగా దర్శనమిచ్చారు. మరిపెడ మండల పరిధిలోని గుండెపూడి గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు ఆదివారం మహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన శ్రీరామ్ శ్రీనివాసరావు, విజయలక్ష్మి మరియు శ్రీరామ్ నిఖిల్, ధరణి దంపతుల ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... మహా చండీ అనుగ్రహం వల్ల విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారటం, ఏ కోరికలతో ప్రార్థిస్తామో అవన్నీ సత్వరమే లభిస్తాయని భక్తజనుల నమ్మకం. ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేయగా వందల సంఖ్యలో మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రామంలోని ప్రజలు తరలి వచ్చారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆస్ట్రేలియాలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

## తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ ల్యాండ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

## ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**అక్షర విజేత, చొప్పదండి:** తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడేలా ఆస్ట్రేలియా దేశంలో బతుకమ్మ సంబరాలు వైభవోపేతంగా జరిగాయి. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ ల్యాండ్ ఆధ్వర్యంలో బ్రిస్ బేన్ నగరంలో జరిగిన ఈ వేడుకలకు కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అక్కడ నివసిస్తున్న తెలంగాణ వాసులే కాకుండా ఇతర ప్రవాసభారతీయులు వేడుకలకు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ. సప్తసముద్రాలు దాటి ఇతర దేశానికి వచ్చి నివసిస్తున్నా కూడా తెలంగాణ సంప్రదాయాలను పాటిస్తుండడం సంతోషంగా ఉందని తెలిపారు. బతుకమ్మ ఖ్యాతి ఖండాంతరాలు దాటడం తెలంగాణ సంస్కృతికి ఎంతో గర్వకారణమన్నారు. బతుకమ్మ, బోనాలతో పాటు ఇతర తెలంగాణ పండగలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. తెలంగాణ సంస్కృతిని పరిరక్షించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక చర్యలు తీసుకుంటున్నారని, బతుకమ్మ వంటి పండగల కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు. చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. ప్రాచీన సంస్కృతికి తెలంగాణ నిలయమని, అందులో నుంచి పుట్టుకొచ్చిన బతుకమ్మ వంటి వేడుకలకు ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేకమని తెలిపారు. అలాంటి ప్రత్యేక గుర్తుపు కలిగిన బతుకమ్మ వేడుకలను ఆస్ట్రేలియా వంటి దేశంలో ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. పంచంలోని ప్రతీ ప్రాంతానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు పరిచయం కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సంబరాల్లో తెలంగాణ అసోసియేషన్ ఆప్ క్వీన్స్ ల్యాండ్ అధ్యక్షుడు నరేందర్ కుమార్ చొల్లూరి, ఉపధ్యక్షుడు మాధవ రెడ్డి గుర్రం, కార్యదర్శి దయాకర్ బచ్చు, అసోసియేషన్ ప్రతినిధులు ఉమేశ్ వంగపల్లి, సంతోష్ రావు ఏకే, విజయ నల్ల, శ్రీకళా రూపిరెడ్డి, ప్రియాంక కర్క, విజయ్ కోరబోయిన, ప్రేమలత వాసాల, విరించి రెడ్డి ఎక్కంటి, హరిత తన్నీరు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థికవృద్ధి.. రాష్ట్రప్రజల ప్రయోజనాలకోసమే ముఖ్యమంత్రి జీఎస్టీ 2.0 ను ప్రోత్సహిస్తున్నారు : ప్రత్తిపాటి





**అక్షర విజేత చిలకలూరిపేట :** జీఎస్టీ శ్లాబుల తగ్గింపు నిర్ణయంలో ప్రధాని మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు విలువైన సలహాలు..సూచనలు అందించారు. : ప్రత్తిపాటి పట్టణంలో నిర్వహించిన 'జీఎస్టీ ఉత్సవ్' లో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి 2047 నాటికి రాష్ట్రప్రభుత్వం పెట్టుకున్న నిర్దేశిత లక్ష్యాల సాధనకు నూతన జీఎస్టీ సంస్కరణలు, ముఖ్యమంత్రి ప్రజలకోసం అమలుచేస్తున్న సూపర్ -6 పథకాలు శక్తివంతంగా పనిచేస్తాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం పట్టణంలో జరిగిన జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన, వ్యాపారులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**జీఎస్టీ విప్లవాత్మక సంస్కరణల్ని చంద్రబాబు ముందే ఊహించారు..**

రాష్ట్ర ఆదాయం కంటే దేశ ఆర్థికప్రగతి.. రాష్ట్రంలోని ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యమిచ్చే జీఎస్టీ 2.0ను ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నారని, దానిలో భాగంగా ప్రజల అవగాహన కోసం 'సూపర్ జీఎస్టీ' పేరుతో ప్రభుత్వం ప్రత్యే కార్యక్రమాలు నిర్వహిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. జీఎస్టీ శ్లాబుల తగ్గింపు నిర్ణయంలో ప్రధాని మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు విలువైన సలహాలు..సూచనలు అందించారని, ఈ విప్లవాత్మక సంస్కరణల్ని ముందే ఊహించారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రధాని మోదీ నిర్ణయం వల్ల సామాన్యుల కొనుగోలు శక్తి పెరగడంతో పాటు పండుగల వేళ ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. నిత్యావసరాలతో పాటు, గృహోపకరణాలు, మెడిసిన్స్ పై ధరలు తగ్గడం ప్రజలకు మేలు చేస్తుందన్నారు. నాలుగు శ్లాబులను రెండు శ్లాబులకు కుదించడం.. కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు కలిగే లబ్ధిని కూటమిప్రభుత్వం స్వాగతిస్తోందన్నారు. జీఎస్టీ ఫలాలు ప్రజలు అనుభవిస్తున్నారు అనడానికి, రాష్ట్రంలో పెరిగిన వాహనాల కొనుగోళ్లే నిదర్శనమన్నారు.

**భారత్ ఏ దేశానికి లొంగదని మోదీ ఇప్పటికే ప్రపంచానికి చాటిచెప్పారు**

భారత్ ను శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడంలో ప్రధాని మోదీ విజయవంతమయ్యారని, ఏ దేశం ఒత్తిళ్లు, బెదిరింపులకు భారత్ లొంగదని ఇప్పటికే ప్రపంచానికి చాటిచెప్పారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. దేశంలో 28 రాష్ట్రాలుండగా.. పెట్టుబడుదారులు, పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు చూడటానికి కారణం చంద్రబాబుకున్న ఇమేజ్.. బ్రాండ్ తో పాటు, ప్రభుత్వ సహకారం కూడా ప్రధాన కారణమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి స్వయంగా ప్రధాని మోదీ వచ్చే నెల 16న కర్నూలుకు రానున్నారని, ఆ రోజు రాష్ట్రస్థాయిలో నిర్వహించే ర్యాలీలో కూటమిపార్టీల శ్రేణులు భారీస్థాయిలో పాల్గొనాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, కొత్త కోటేశ్వరరావు, మురకొండ మల్లిబాబు, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కాన్సిలర్లు, ముఖ్య నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎంతో పురాతన ఆధ్యాత్మిక దేవాలయం ఎలికట్ల అమ్మవారు

## అంబా భవాని మాతా ఆశీర్వాదాలు అందరిపై ఉండాలి

## నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా అమ్మ వారిని దర్శించుకున్న" బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**అక్షర విజేత షాద్నగర్ :** ఎలికట్ల అమ్మవారు ఎంతో పురాతన ఆధ్యాత్మిక దేవాలయం అని, అమ్మవారి ఆశీర్వాదాలు ప్రతిఒక్కరి పైన ఉండాలని, ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మ వారిని వేడుకున్నట్లు తెలిపారు. దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో బాగంగా అమ్మ వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ ఆలయానికి మా కుటుంబానికి అవినాభావ సంబంధం ఉందని గతంలో ఈ యొక్క దేవాలయ అభివృద్ధి కోసం మా నాన్న గారు పనిచేసినట్లు గుర్తుచేసుకున్నారు. అంబా భవాని మాతా దేవాలయ అభివృద్ధి కోసం ఎంపీ డీకే అరుణమ్మ తో మాట్లాడి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. వారిని ఆలయ సిబ్బంది మరియు పాలకవర్గం తమను శాలువాతో సత్కరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. వారి వెంట బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్, సీనియర్ నాయకులు ఇసునాతి శ్రీనివాస్, ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు విట్యాల నర్సింహ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు..

# హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్



**అక్షర విజేత,చొప్పదండి:** హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్.ఎస్.ఎస్ కృషి చేస్తుందని ఆర్.ఎస్.ఎస్ కరీనగర్ జిల్లా సహకార్యవాహ్ ఉచ్చిడి పద్మారెడ్డి పేర్కొన్నారు. ఆర్.ఎస్.ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్.ఎస్.ఎస్ చొప్పదండి శాఖ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుర్రం ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు. ముఖ్య వక్త ఉచ్చిడి పద్మా రెడ్డి మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్.ఎస్.ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి ఉపమండల పరిదిలోని అన్ని గ్రామాల నుండి 51 మంది గణవేశదారి స్వయంసేవకులు, 1 బాల స్వయం సేవక్, ముగ్గురు మహిళలు, 40 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్‌లో పేద కుటుంబానికి భరోసానిచ్చిన కార్పొరేటర్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** పేద ప్రజల వైద్య చికిత్స కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకోవాలని ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ ముద్దం నరసింహ యాదవ్ సూచించారు. అనారోగ్యంతో బాధపడుతున్న డివిజన్ కు చెందిన ఓ వ్యక్తి కి 2,50,000 రూపాయల ఎల్.వో.సి చెక్కు మంజూరైనట్లు ఆయన తెలిపారు. గంగపుత్ర సంఘం ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ నివాసి రాములు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సహకారంతో తెలంగాణ ప్రభుత్వం తరపున ఎల్.ఓ.సి ద్వారా 2,50,000 రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్పొరేటర్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేసి, సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, దేవరకొండ :** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు విద్యార్థులు కలిసి దేవరకొండ ఖిల్లాను సందర్శించారు. అనంతరం అధ్యక్షుడు ఎన్విటి మాట్లాడుతూ పర్యాటక స్థలాలను కాపాడుకోవాలని వాటి గురించి విద్యార్థులకు తెలియజేయాలని, యువత తెలుసుకోవాలని అన్నారు. దేవరకొండ ఖిల్లాకు ఎంతో ప్రాధాన్యత చరిత్ర ఉన్నదని.ప్రపంచ పర్యాటక దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న జరుపుకుంటారు. 1980 నుండి యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ యు ఎన్ టి డబ్ల్యూ వేడుకలు నిర్వహిస్తోంది. 1970లో యు ఎన్ టి డబ్ల్యూ ఓ శాసనాలు ఆమోదించబడిన రోజున ఈ తేదీని ఎంపిక చేశారు, ఇది ప్రపంచ పర్యాటక రంగంలో ఒక మైలురాయిగా భావిస్తారు. ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం అంతర్జాతీయ సమాజంలో పర్యాటక పాత్రపై అవగాహన పెంచడం అని అన్నారు.అలాగే దేవరకొండ నియోజకవర్గంలో పర్యాటక స్థలాలు దేవరకొండ ఖిల్లా, డిండి, దేవర్ చర్ల గుడి, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు, వైజాగ్ కాలనీ, బుర్ర గృహాలు,ఇంక ఎన్నో పర్యాటక స్థలాలు గల కొండ దేవరకొండ, వీటిని అభివృద్ధిలో కి తీసుకురావా లని సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాల్లా శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, పి జె శాంసన్, కరాటే మాస్టర్స్ చైతన్య, గోపి, పృథ్వి, పవన్ , చంద్రశేఖర్ ,లక్ష్మణ్ ,అతి రామ్ ,యాదయ్య, రాజు, శ్రీను, మురళి, మణి క్రీడాకారులు కళాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**అక్షర విజేత పరకాల ప్రతినిధి :** పరకాల పట్టణ కేంద్రంలోని దామెర చెరువు, పశువుల సంత వద్ద జరుగనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ వేడుకలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పట్టణానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున ఈ వేడుకలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.

# పర్యావరణ పరిరక్షణ, డ్రగ్స్ వ్యతిరేకం, సమాజ సేంద్రీయం కోసం 2కే రన్

## పర్యావరణ పరిరక్షణ సమితి చెట్టు అమ్మ అనే స్వచ్ఛంద సంస్థ చైర్మన్ దండు నరేష్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** పర్యావరణ పరిరక్షణ సమితి “చెట్టు అమ్మ” స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 2కే రన్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుంది. పర్యావరణ పరిరక్షణ, డ్రగ్స్ వ్యతిరేకం, సమాజ సేంద్రీయం కోసం దేశ వ్యాప్తంగా ప్రచారం చేస్తోంది “పర్యావరణ పరిరక్షణ సమితి చెట్టు అమ్మ” స్వచ్ఛంద సంస్థ. ఈ మేరకు, రాష్ట్రవ్యాప్తంగా కాలేజీలు, హాస్టల్స్, విద్యార్థులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో 2కే రన్ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా అక్టోబర్ 12వ తేదీన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఈ కార్యక్రమం నిర్వహించబోతోంది అని సంస్థ చైర్మెన్ నరేష్ దండు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం శ్రేష్టంగా మారేందుకు ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా సహకరించాలని నరేష్ దండు కోరారు. హాజరుకావాలనుకునే వారు ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అన్ని అనుమతులు సంబంధిత శాఖల నుంచి పొందినట్లు, నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు సంస్థ చైర్మెన్ తెలిపారు. షోరూములు, షాపింగ్ మాల్స్, వర్తక వ్యాపారస్తులు కూడా అక్కడికి వచ్చిన వారికి సౌకర్యాలు కల్పించేందుకు సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని విభాగాల ప్రజలు, విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు ఈ కార్యక్రమంలో పాల్గొని సామాజిక బాధ్యతగా భాగస్వామ్యం చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ, డ్రగ్స్ వ్యతిరేకం, సమాజ సేంద్రీయం కోసం ఈ కార్యక్రమం ఎంతో ముఖ్యమని సంస్థ పేర్కొంది.

**కార్యక్రమ వివరాలు :-**

**తేదీ:** అక్టోబర్ 12, 2023

**సమయం:** ఉదయం 07:30 గంటలు

**స్థలం:** ఇబ్రహీంపట్నం దగ్గ ప్రాంతం, బిడియల్ రోడ్డు నుండి 2కే రన్ ప్రారంభం.

**సంప్రదింపు:** 8019090101.

ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, వర్తక వ్యాపారులు, సినీనటులు, సెలబ్రిటీలు, సింగర్స్, కళాకారులు, మీడియా మిత్రులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు కూడా పాల్గొననున్నారని పేర్కొన్నారు.



# మహోగ్ర మంజీర







ఏడుపాయల ఆలయం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీర

సింగూర్ జలాశయం నుండి లక్ష క్యూసెక్కుల నీరు విడుదల









పొంగిపొర్లుతున్న వనదుర్గా ప్రాజెక్టు

వేలాది ఎకరాల్లో నీటమునిగిన వరి పంటలు

ఆందోళనలో రైతులు

**అక్షరవిజేత,పాపన్నపేట :** మంజీర ఉగ్రరూపం దాల్చి ఏడుపాయల ఆలయం వద్ద ఆదివారం కూడా ఎన్నడూ లేని విధంగా గరిష్ట స్థాయిలో ఉధృతంగా ప్రవహిస్తుంది. సింగూర్ జలాశయం నుండి లక్ష ఆపై క్యూసెక్కుల నీరు విడుదల కాగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం నీట మునిగింది.ఆలయాన్ని తాకుతూ వరద ఉధృతస్థాయిలో ప్రవహించింది. గణపురం వనదుర్గా ప్రాజెక్ట్,

# శ్రీ మహా చండీ దేవిని దర్శించుకున్న ప్రముఖ వ్యాపారవేత్త కృష్ణారావు...







**అక్షర విజేత కోటనందూరు :** ప్రముఖ వ్యాపారవేత్త తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వెలగా వెంకటకృష్ణారావు శ్రీ మహా చండీ దేవి అవతారంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం,కోటనందూరు మండలం, కాకరాపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి వచ్చిన కృష్ణారావుకు చైర్మన్ వాసం నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సామినీడి కృష్ణార్జున స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయించారు. వేద పండితుడు జయంతి శ్రీనివాస్ శర్మ వేద ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ మన కోటనందూరు మండలం మరియు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య మరియు నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, అందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని పూజించినట్లు తెలియజేశారు. మరియు ఈ కాకరపల్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఘనముగా దేవీ నవరాత్రులు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ వాసం నాగేశ్వరరావు ని అభినందించి అమ్మవారికి కానుకలు సమర్పించారు.

# ఘనంగా పిలుట్లలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం !

## భక్తులకు అన్నదానం నిర్వహించిన బండారి సంతోష గంగాధర్ !!

## ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి.!!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో దేవినవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7వ రోజు దుర్గాదేవిగా అవతారం చేశారు. దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రముఖ సంఘ సేవకులు బండారి సంతోష గంగాధర్ భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి హాజరయ్యారు. అనంతరం దుర్గ భవాని అమ్మవారిని దర్శనం చేసుకుని శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య . బండారి ముత్యాలు. బండారి నగేష్. గాండ్ల కిష్టయ్య. బండారి సాయి కిరణ్. బి జె ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు. పిల్లి నరేష్. ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్. బోను లింగం భవాని ఉత్సవ కమిటీ సభ్యులు. కమ్మరి నరేందర్. బొంది శ్రీనివాస్ గౌడ్. భవాని ఉత్సవ కమిటీ చైర్మన్ గురాల ఆంజనేయులు. మాజీ సర్పంచ్ పెదపులి రవి. పిల్లి మణికంఠ. భవాని ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించినటువంటి ప్రముఖ సంఘ సేవకులు బండారి సంతోష గంగాధర్ ను ఘనంగా సన్మానం చేశారు . అనంతరం అమ్మవారి ఆశీస్సులు మీ కుటుంబం పైన మీపైన ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల గ్రామ దుర్గామాత భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహా చండీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన కాకరాపల్లి శ్రీ దుర్గా మాత....





**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం, కాకరాపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గ ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుచున్నవి. ప్రధాన అర్చకుడు జయంతి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో కోన రాంబాబు దంపతుల చే గణపతి పూజ, పంచామృతాభిషేకంలు, అలంకరణ, హారతి, కుంకుమ పూజా కార్యక్రమాలు జరుగగా శ్రీ మహాచండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా వందలాది మంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈరోజు ప్రముఖ వ్యాపారవేత్త తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వెలగా వెంకటకృష్ణారావు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈరోజు అమ్మవారు శ్రీ మహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారని, చాలామంది భక్తులు వచ్చారని ఈరోజు అమ్మవారు త్రీ శక్తి స్వరూపిణి అనగా మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతి ఈ రూపాలలో ఉంటారని, దేవతల కార్యసిద్ధి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఈ అవతారం దర్శనం ఇస్తుందని తెలియజేశారు. సాయంత్రం 4 గంటలకు శ్రీ మహా చండీ దేవికి హోమాలు జరుగుతాయని ఈ ఉత్సవాలు జరగడానికి సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వాసం నాగేశ్వరరావు,సామినీడి కృష్ణార్జున, వెలగా వెంకటకృష్ణారావు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి





**అక్షర విజేత, తాండూరు :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో విధులను సక్రమంగా నిర్వహించి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని ఎన్నికల నిర్వహణ ట్రైనింగ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం శనివారం బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో హాజరైన ఉపాధ్యాయులకు విధి నిర్వహణ అధికారులకు ఎన్నికల శిక్షణ నిర్వాహకులు గాజుల వీరేశం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విధుల నిర్వహణ తప్పులు లేకుండా విధులను నిర్వహించాలని అన్నారు. ఎక్కడ కూడా పొరపాటు లేకుండా తమ కర్తవ్యాన్ని నిర్వహించాలని, ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమారస్వామి ఎంఈఓ రాములు రిటర్నింగ్ ఆఫీసర్లు అసిస్టెంట్ ఆఫీసర్లు ప్రొసిడింగ్ ఆఫీసర్లు అసిస్టెంట్ ఆఫీసర్లు పాల్గొన్నారు

# ఘనంగా టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలు





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట:తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక వాణిజ్య భవన్ సెంటర్ లో ఆ పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేసి టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, వల్లాల సైదులు యాదవ్, కుంభం వెంకన్న యాదవ్, బొమ్మగాని సైదులు,బొల్లె సైదులు,మీర్ అక్బర్,అంజయ్య, చింతకాయల జానయ్య, సురేష్,బోళ్ల కరుణాకర్, మల్లేష్, కవిత, శేఖర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ



**అక్షరవిజేత., ఏలూరు:-** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పిజిఆర్ఎస్) సేవలను సోమవారం 29.9.2025 మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో సెప్టెంబరు 29వ తేదీ సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు. అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam.ap.gov.inఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు.

# భక్త జనాల అమ్మా భవాని శరణు ఘోషతో ఎర్రబడిన ఉపమాక సీమ

## ఉపమాకలో ఘనంగాఆ బోనాల జాతర

## అశేష భక్త జనాలతో కిక్కిరిసిన పురవీధులు

## వందలాదిగా తరలివచ్చిన భక్తులులి



**అక్షర విజేత నక్కపల్లి :** శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఉపమాక సీమలో నిర్వహించిన బోనాల జాతర అత్యంతం భావానీ భక్త జనాల అమ్మా భవాని శరణు ఘోషతో ఉపమాక పుణ్యభూమి పులకించింది. మండలంలోని ఉపమాకలో శ్రీ దుర్గా భవానీ పీఠం ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవారి బోనాల జాతర కన్నుల పండువగా సాగింది. వందల సంఖ్యలో భవానీ దీక్షాపరులు, మహిళా భక్తులు తరలివచ్చారు. మహిళలు శిరస్సుపై బోనాలతో ఊరేగారు. ముగ్గురమ్మలకు ప్రతీకగా ఈసారి మూడు ప్రధాన ఘటాలతో కలిసి బోనాల జాతర జరిగింది.శ్రీ భవాని భక్తులు డీ.లక్ష్మి,టీ.శాంతి, ఎం.గణేశ్వరి ప్రధాన ఘటాలను ధరించారు. ఉపమాక దుర్గా భవానీ పీఠం గురు భవానీలు దవరసింగి రాంబాబు, కొప్పిశెట్టి సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించిన బోనాల సంబరం ఆద్యంతం భక్తులను పులకింపజేసింది. భవానీ దీక్షా పరులు చెప్పిన శరణు ఘోష, నృత్యాలు భక్తులను తన్మయత్వానికి గురి చేశాయి.అనంతరం ఉపమాక కామాక్షి అమ్మవారి ఆలయం వద్ద బోనాలను సమర్పించారు. తదుపరి ఇక్కడి శ్రీ దుర్గాభవానీ పీఠం వద్ద వందలాది మందికి అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

# ఎడతెరపిని వర్షానికి జీవన్గి గ్రామంలో కూలిన ఇల్లు





**అక్షర విజేత, తాండూరు :** ఎడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి జీవన్గి గ్రామంలో వర్షానికి కూలిన ఇల్లు గ్రామస్తులు కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల జీవన్గి గ్రామానికి చెందిన ఎనుముల చంద్రమ్మ భర్త సాయప్ప చెందిన ఇల్లు శనివారం అర్ధరాత్రి ఇటీవీపు గోడపడిపోవడం జరిగింది అక్కడున్న కాలనీవాసులు తెలిపారు.గత మూడు రోజులుగా కురుస్తున్న భారీవర్షానికి గోడలు పూర్తిగా దెబ్బతిని ఈపు గోడ మొత్తం పడిపోయిందని స్థానికులు తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితురాలు ఎనుముల చంద్రమ్మ ప్రభుత్వాన్ని వేడుకుంటుంది.

# అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన భక్తులు



**అక్షర విజేత,చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలోని అమ్మవారికి పట్టు వస్త్రాలను భక్తులు సమర్పించి భక్తిని చాటుకున్నారు ఈ మేరకు దేవి ,శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు సరస్వతి రూపం లో దర్శనం ఇవ్వడంతో చొప్పదండి. పట్టణానికి చెందిన గుర్రం స్వరూప మల్లారెడ్డి , గుర్రం జయప్రద మల్లారెడ్డి, గుర్రం కవిత జగన్నాథరెడ్డి, గుర్రం విజయ చంద్రారెడ్డి, గుర్రం పద్మ శ్రీనివాసరెడ్డి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలను ఒడిబియ్యాన్ని అలంకరణ వస్తువులను అందజేసి భక్తులు చాటుకున్నారు ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీభాష్యం నవ్య కుమారులకు వాటిని అందజేశారు ఈ సందర్భంగా ఆ దంపతులకు ఆశీర్వచనాలను అందజేశారు

# కొంతన్ పల్లికి సొంత నిధులతో వీధిలైట్లు అందజేత !

## పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి!!



**అక్షర విజేత ,శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలోని కొంతన్‌పల్లి గ్రామంలో బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలోని ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గ్రామపంచాయతీకి తన సొంత ఖర్చుతో రూ.15,000 విలువైన స్ట్రీట్ లైట్లు అందజేసిన శివంపేట్ పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి.అదేవిధంగా, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో వడ్ల ఈశ్వరమ్మకు రూ.19,500 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.లిలిఈ కార్యక్రమంలో చింతల లక్ష్మారెడ్డి, గొల్ల మధు యాదవ్, వడ్ల లక్ష్మణ్, అంకర్ల వీరయ్య, కాషన్ కిట్టు, వంకి అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జంటకు ఎంపీ వద్దిరాజు దంపతుల ఆశీర్వాదం



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణ, అరుణ కుమారి దంపతుల ప్రథమ పుత్రుడు ఆకుతోట అన్వేశ్ వివాహ నిశ్చితార్థ వేడుక ఆదివారం సాయంత్రం జరిగింది. మేడ్చల్ జిల్లా వాసి ఎద్దుల సునీల్‌రెడ్డి, భారతిరెడ్డి దంపతుల ప్రథమ పుత్రిక విదితారెడ్డితో మియాపూర్‌లోని సునీల్‌రెడ్డి స్వగృహంలో జరిగిన ఈ నిశ్చితార్థానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మి దంపతులు హాజరై ఆశీర్వదించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాదుల సారంగపాణితో పాటు ఇరు కుటుంబాల సన్నిహితులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు.

# గ్రూప్ 2 ఫలితాల్లో పాపన్నపేట అర్జున్ రెడ్డి కి డిప్యూటీ తహసీల్దార్ పదవి

## అర్జున్ ను అభినందించిన తల్లిదండ్రులు-అభిమానులు



**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రభుత్వం వెలువరించిన గ్రూప్ 2 ఫలితాల్లో సమస్తాన్ పాపన్నపేట కుకునూర్ అర్జున్ రెడ్డి డిప్యూటీ తహసీల్దార్ గా ఎంపికయ్యారు. మండల కేంద్రమైన పాపన్నపేట కుకునూరి శోభ- నరేందర్ రెడ్డి(గ్రంధాలయ లైబ్రరీయన్) ల తనయుడు మరోసారి తన సత్తా చాటాడు. అప్పట్లో ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాల్లో 18 వ ర్యాంక్ సాధించి ప్రతిభ చూపిన అర్జున్ రెడ్డి నేడు డిప్యూటీ తహసీల్దార్ గా సమస్థాన్ ఆణిముత్యం గా నిలిచాడు. పలువురు ప్రముఖులు, అభిమానులు అర్జున్ రెడ్డి ని అభినందించారు. అర్జున్ కు తల్లిదండ్రులు శోభ- నరేందర్ రెడ్డి లు స్వీట్స్ తినిపించి అభినందించారు.

# కెసిఆర్ చొరవతోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, బీఆర్ఎస్ హాయంలో శంకుస్థాపన



**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గం రెండో వార్డు రసూల్ పురాలోని నారాయణ జోపిడి సంగం పరిసరాల్లో రెండు పడక గదుల గృహాల నిర్మాణానికి ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిందని బీఆర్ఎస్ నేత, రెండో వార్డు అధ్యక్షుడు టీఎన్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ పదేళ్ల తర్వాత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడం ఆనందదాయకమని చెప్పారు. పేదల కోసం కేసీఆర్ హయంలో, మంత్రి కేటీఆర్ చొరవతో సొంతింటి కల నెరవేర్చేందుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో దివంగత ఎమ్మెల్యే సాయన్న ఆధ్వర్యంలో 288 యూనిట్లు, రూ.41 కోట్లు ఖర్చుతో నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. సుమారు దశాబ్దం తర్వాత లబ్ధిదారులకు ఇళ్లు, పట్టాలను అందజేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్, దివంగత ఎమ్మెల్యే సాయన్న, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రెస్ మీట్‌లో మాజీ బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్, మాజీ వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు మెంబర్ నలిని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

## దరిపెల్లి నరసింగరావు తిమ్మాపూర్ ఖండ సంపర్క ప్రముఖ్





**అక్షర విజేత:చిగురుమామిడి :** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్.ఎస్.ఎస్ తిమ్మాపూర్ ఖండ సంపర్క ప్రముఖ్ దరిపెల్లి నరసింగరావు అన్నారు.ఆర్.ఎస్.ఎస్ వందేళ్ల శతాబ్ది ఉత్సవాలలో భాగంగా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో స్థానిక ప్రైవేటు పాఠశాల లో విజయదశమి ఉత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా వచ్చిన దరిపెల్లి నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925 ప్రారంభమైందన్నారు. 2025 విజయదశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరముల కాలంలో అనేక విజయాలను సాధించిందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్ నిలబడింది అన్నారు.ఆర్ఎస్ఎస్ లో తయారైనటువంటి స్వయంసేవకులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారన్నారు. క్రమశిక్షణ,త్యాగము సమర్పణ,పట్టుదల కలిగిన కార్యకర్తలను నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం అని అన్నారు.సమాజంలోని వ్యక్తులను మంచి వ్యక్తు లుగా తీర్చిదిద్దడమే సంఘం పని అన్నారు. భారతీయ చరిత్ర సంస్కృతి, సాంప్రదాయాలను రక్షించడానికి, దేశ పరం వైభవ స్థితి కోసం ఆర్ఎస్ఎస్ వందేళ్ల గా పనిచేస్తుందన్నారు.హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు.పంచ పరివర్తన లో భాగంగా సమాజంలో కుల మత భేదం లేకుండా ఉండడం, పౌర విధులు నిర్వర్తించడం,గో ఆధారిత వ్యవసాయం చేయడం, పర్యావరణాన్ని పరిరక్షించడం,కుటుంబ విలువలను కాపాడుకోవడం, పాటించడం చేయాలన్నారు.ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల స్వయంసేవకులు పాల్గొన్నారు

# బిలియనీర్ల జాతర.. వారానికి నలుగురు కొత్త కోటీశ్వరులు

## ప్రపంచవ్యాప్తంగా వారానికి నలుగురు అవతరణ
## గత ఏడాది వెల్లువలా కొత్త కోటీశ్వరులు
## రూ.170 లక్షల కోట్లు పెరిగిన సంపన్నుల సంపద
## ఆక్స్‌ఫామ్ నివేదికలో వెల్లడి



ప్రపంచవ్యాప్తంగా సంపన్నుల సంపద వేగంగా పెరుగుతూపోతున్నది. కొత్త బిలియనీర్లూ అంతే స్పీడుగా పుట్టుకొస్తున్నారు. గత ఏడాది సగటున వారానికి నలుగురు బిలియనీర్లు అవతరించారని ఆక్స్‌ఫామ్ తాజా నివేదిక తెలియజేసింది మరి. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వార్షిక సదస్సు (డబ్ల్యూఈఎఫ్) సందర్భంగా 'టేకర్స్ నాట్ మేకర్స్' పేరిట ఆక్స్‌ఫామ్ సోమవారం ఈ నివేదికను విడుదల చేసింది. ఏటా ఈ సదస్సు తొలిరోజు అంతర్జాతీయ అసమానతలపై ఈ ప్రతిష్ఠాత్మక నివేదికను విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, ఈసారి రిపోర్టు పేరుకు తగ్గట్టుగానే.. ప్రపంచంలోని ధనికులకు, మిగతా జనాభాకు మధ్యనున్న సంపద అంతరాన్ని గట్టిగానే ఆవిష్కరించడం విశేషం.

### మూడు రెట్లు వేగంగా..

2023తో పోల్చితే 2024లో ప్రపంచంలోని శ్రీమంతుల సంపద మూడు రెట్లు వేగంగా పెరగడం గమనార్హం. ప్రపంచ బిలియనీర్ల సంపద ఏకంగా ఈ ఒక్క ఏడాదే 2 లక్షల కోట్ల డాలర్లు (రూ.170 లక్షల కోట్లు) పెరిగిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 10 మంది అత్యంత ధనవంతులు కలిసి నిరుడు రోజూ సగటున 100 మిలియన్ డాలర్లు సంపాదించారని ఆక్స్‌ఫామ్ పేర్కొన్నది. అంతేగాక వీరి సంపదలో 99 శాతం కోల్పోయినా ఇంకా వారు బిలియనీర్లుగానే ఉండొచ్చని చెప్తూ ప్రస్తుతం వారెంత ధనవంతులో చెప్పే ప్రయత్నం చేసింది. నిజానికి 2023లో రోజుకు 6.85 డాలర్ల కంటే తక్కువ ధనంతో బతుకు వెళ్లదీసినవారు 360 కోట్ల మంది అని ప్రపంచ బ్యాంక్ గణాంకాలు చెప్తున్నాయి. ప్రపంచ జనాభాలో ఇది దాదాపు సగానికి సమానం కావడం గమనార్హం. అయితే 1990 నుంచి ఆర్థిక సంక్షోభాలు, సంఘర్షణలు, వాతావరణ మార్పులు పెద్ద ఎత్తున ఉంటున్నా.. పేదరికంలో జీవిస్తున్నవారి సంఖ్య మాత్రం బాగానే తగ్గిందని చెప్పవచ్చంటూ ఆక్స్‌ఫామ్ పేర్కొన్నది.

### లండన్‌పై పర్చినా మిగిలే ఉంటది

1765 నుంచి 1900 మధ్య సాగిన వలసవాదంలో భారత్ నుంచి బ్రిటన్‌కు చేరిన సంపద విలువ ఇప్పుడు 64.82 ట్రిలియన్ డాలర్లుగా ఉంటుందని తాజా నివేదికలో ఆక్స్‌ఫామ్ వెల్లడించింది. ఇక ఇందులో సగానికిపైగా అక్కడున్న శ్రీమంతుల్లో 10 శాతం మంది వద్దే ఉన్నదని, దాని విలువ 33.8 ట్రిలియన్ డాలర్లుగా పేర్కొన్నది. బ్రిటీష్ 50 పౌండ్ నోట్లతో లండన్ నగరం మొత్తాన్ని నాలుగుసార్లు పరిచినా ఇంకా ఆ విలువను అందుకోలేమని ఈ సందర్భంగా ఆక్స్‌ఫామ్ వ్యాఖ్యానించడం గమనార్హం. కాగా, వ్యాపారం పేరుతో భారత్‌కు వలస వచ్చిన ఆంగ్లేయులు.. ఇక్కడి అపారమైన సంపదను వారి దేశానికి కొల్లగొట్టుకుపోయారని చరిత్ర చెప్తున్న నేపథ్యంలో తాజా నివేదిక ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.

### ఆక్స్‌ఫామ్ నివేదిక ముఖ్యాంశాలు

**ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్ సంపద విలువ 400 బిలియన్ డాలర్లను దాటేసింది. త్వరలో ట్రిలియనీర్ హోదాను కూడా మస్క్ అందుకుంటారని అంచనా.**

**ప్రస్తుత పరిస్థితులనుబట్టి 2034కల్లా ప్రపంచవ్యాప్తంగా ఐదుగురు ట్రిలియనీర్లు అవతరించవచ్చు. ఏడాది క్రితం ఈ అంచనా ఒక్క ట్రిలియనీర్‌గానే ఉండటం గమనార్హం.**

**2020 నుంచి 2023 మధ్య బిలియనీర్ల సంపద రెట్టింపైంది. కరోనా ప్రభావం సంపద సృష్టిపై పెద్దగా లేదన్న అభిప్రాయాలు. అయితే ఇదే సమయంలో పేదరికంలోకి దాదాపు 500 కోట్ల జనాభా.**

**ధనిక, పేద మధ్య తారతమ్యం దక్షిణాది దేశాల్లోనే ఎక్కువ. ఆఫ్రికా, ఆసియా, మిడిల్ ఈస్ట్ వంటి ప్రాంతాల్లో ఆదాయంలో 20 శాతం 1 శాతం సంపన్నుల చేతుల్లోకే వెళ్తున్నది. ఐరోపా దేశాలతో పోల్చితే ఇది రెట్టింపు.**

**ప్రపంచ శ్రామిక శక్తిలో 90 శాతం కలిగిన అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో ప్రపంచ ఆదాయంలో కేవలం 21 శాతాన్నే అక్కడి శ్రామికులు అందుకుంటున్నారు.**

**ప్రపంచ జనాభాలో 20 శాతంగానే ఉన్న ఉత్తరాది దేశాలు ప్రపంచ సంపదలో 70 శాతాన్ని ఒడిసి పట్టుకుంటున్నాయి.**

**ఐక్యరాజ్య సమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్య నిధి వంటి అంతర్జాతీయ సంస్థల్లో నిర్మాణాత్మక సంస్కరణలు అమలైతేనే ఆదాయ అసమానతల్ని రూపుమాపవచ్చు.**

# మార్కెట్‌కు ట్రంప్ సెగ



## మళ్లీ వాణిజ్య యుద్ధానికి తెరతీస్తారన్న అంచనాలు
## భారీ నష్టాల్లో దేశీయ సూచీలు
## సెన్సెక్స్ 1,235, నిఫ్టీ 320 పాయింట్లు డౌన్

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలకు లోనయ్యాయి. ఉదయం ఆరంభంలో లాభాల్లో కదలాడినా.. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,235.08 పాయింట్లు లేదా 1.60 శాతం కోల్పోయి 75,838.36 వద్ద ముగిసింది. ఒకానొక దశలోనైతే 1,431.57 పాయింట్లు పడిపోయింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ సూచీ నిఫ్టీ కూడా 320.10 పాయింట్లు లేదా 1.37 శాతం దిగజారి 23,024.65 వద్ద స్థిరపడింది. గత ఏడాది జూన్ 6 తర్వాత ఈ స్థాయికి సూచీ రావడం ఇదే తొలిసారి. కాగా, ఇంట్రా-డేలోనైతే 367.90 పాయింట్లు పతనమైంది.

### ఇదీ సంగతి..

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మళ్లీ వాణిజ్య యుద్ధానికి తెరతీస్తారన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌ను ఒక్కసారిగా దెబ్బతీశాయి. అగ్రరాజ్య రక్షణాత్మక ధోరణులతో ఇతర దేశాల ఆర్థికావకాశాలు క్షీణిస్తాయన్న భయాందోళనలు మదుపరుల్లోనూ చెలరేగాయి. ఫలితంగా స్టాక్ మార్కెట్లలో అలజడి చోటుచేసుకున్నది. నిజానికి ఎన్నికల ప్రచారంలోనే పొరుగు దేశాల నుంచి తమ దేశంలోకి దిగుమతయ్యే వస్తూత్పత్తులపై సుంకాలను 10 నుంచి 20 శాతం విధిస్తామని, చైనా నుంచి వస్తున్నవాటికైతే టారీఫ్‌లు 60 శాతంగా ఉంటాయని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడూ ట్రంప్.. సుంకాల సమరానికి కాలు దువ్విన సంగతి విదితమే. ఈ క్రమంలో ఇప్పుడూ అదే సంకేతాలు వస్తున్నాయి. వచ్చే నెల మొదలు కెనడా, మెక్సికోల నుంచి జరిగే దిగుమతులపై దాదాపు 25 శాతం సుంకాలు విధించే యోచనలో ఉన్నామని ట్రంప్ సోమవారం ప్రకటించారు. ఆ రెండు దేశాల నుంచి అమెరికాలోకి పెద్ద ఎత్తున అక్రమ వలసలు జరుగుతున్నాయని, నార్కోటిక్స్ వస్తున్నాయని ట్రంప్ ఆరోపిస్తున్నారు. వీటిని అరికట్టేందుకే సుంకాలను పెంచాలని చూస్తున్నట్టు చెప్పారు. ముమ్ముందు ఇతర దేశాలపైనా ట్రంప్ ఇదే దుందుడుకు వైఖరి ఉంటుందన్న అంచనాలొస్తున్నాయి.

### రంగాలవారీగా..

రియల్టీ రంగ షేర్లు గరిష్ఠంగా 4.22 శాతం నష్టపోయాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్ 3.99 శాతం, సర్వీసెస్ 2.86 శాతం, పవర్ 2.63 శాతం, టెలికం 2.52 శాతం చొప్పున తగ్గాయి. జొమాటో షేర్ విలువ అత్యధికంగా 10.92 శాతం పడిపోగా.. ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లూ పతనమయ్యాయి. ఇక ఆసియా మార్కెట్లలో జపాన్, హాంకాంగ్ సూచీలు లాభపడగా.. చైనా, దక్షిణ కొరియా ఇండెక్స్‌లు నష్టపోయాయి. కాగా, విదేశీ సంస్థాగత మదుపరులు ఒక్కరోజే రూ.5,920 కోట్ల పెట్టుబడుల్ని వెనక్కి తీసుకున్నట్టు స్టాక్ ఎక్స్చేంజ్ గణాంకాలు చెప్తున్నాయి.

### మార్కెట్ విలువ డౌన్

స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలతో ఆయా కంపెనీల మార్కెట్ విలువ కూడా అదే రీతిలో క్షీణించింది. 34 కోట్లు తరిగిపోయి రూ.4,24,07, 205.81 కోట్లు లేదా 4.90 ట్రిలియన్ డాలర్లకు పరిమితమైంది. బీఎస్ఈలో మొత్తం 4,088 షేర్లు ట్రేడ్ అవగా, 2,881 షేర్లు నష్టపోయాయి.

# ట్రంప్ నిర్ణయంతో అప్రమత్తమైన భారత్ వారిని వెనక్కి రప్పించే యోచనలో కేంద్రం



అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా యూఎస్‌లో నివసిస్తున్న వివిధ దేశాలకు చెందిన అక్రమ వలసదారులపై కఠిన వైఖరిని అవలంభిస్తున్నారు. ఆయా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అధిక పన్ను విధిస్తున్నారు. తద్వారా వలసలను తగ్గించొచ్చని అధ్యక్షుడు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యలతో భారత్ ఆచుతూచి నిర్ణయాలు తీసుకుంటోంది. అగ్రరాజ్యంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న దౌత్య, ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించింది. వాటిపై ఎలాంటి దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడుతోంది. ట్రంప్ పాలనకు సహకరించేలా నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న తమ పౌరులను స్వదేశానికి రప్పించేందుకు భారత్ యోచిస్తున్నట్లు సమాచారం. సరైన పత్రాలు లేకుండా దాదాపు 18,000 మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నట్లు కేంద్రం గుర్తించింది. అయితే, వాస్తవానికి ఆ సంఖ్య మరింత ఎక్కువ కూడా ఉండొచ్చని అంచనా. తాజాగా కొత్త అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల నేపథ్యంలో వాళ్లందరినీ వెనక్కి పిలిపించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీనికోసం ఓ సమగ్ర ప్రణాళికను రూపొందించబోతోందని పేర్కొన్నారు. కాగా, ఎన్నికల ప్రచారంలో అక్రమ వలసదారులపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులను ర్యాడికల్స్, టెర్రరిస్టులుగా అభివర్ణించారు. అలాంటి వాళ్లు అమెరికా గడ్డపై నివసించేందుకు ఏమాత్రం అర్హులు కాదని వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలపై ఉక్కుపాదం మోపుతానని ప్రకటించారు. అందుకు అనుగుణంగానే బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే జన్మతః పౌరసత్వ హక్కును కూడా రద్దు చేశారు. అమెరికా పౌరులకు పుట్టిన వారికే కాకుండా.. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం అప్పటి నుంచి ఈ జన్మతః పౌరసత్వ విధానం కొనసాగుతున్నది

## ఐసీఐసీఐ బ్యాంకు నికర లాభంలో 15 శాతం వృద్ధి.. ఎన్పీఏల్లో పురోగతి ఇలా




ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికంలో నికర లాభం 15 శాతం పెంచుకుంది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంతో పోలిస్తే 2024-25 తృతీయ త్రైమాసికంలో ఐసీఐసీఐ బ్యాంక్ నికర లాభం రూ.11,792 కోట్లు (15శాతం) గడించింది. గత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో రూ.10,272 కోట్ల నికర లాభం గడించింది. వివిధ రూపాల్లో బ్యాంకు ఆదాయం రూ.42,792 కోట్ల నుంచి రూ.48,368 కోట్లకు పెరిగింది. 2023-24 తృతీయ త్రైమాసికంలో బ్యాంకు వడ్డీ ఆదాయం రూ.36,695 కోట్లు కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో రూ.41,300 కోట్లకు పెరిగింది. బ్యాంకు స్థూల మొండి బకాయిలు (ఎన్పీఏ) 2.3 నుంచి 1.96 శాతానికి తగ్గాయి. నికర మొండి బకాయిలు (ఎన్పీఏ) 0.44 నుంచి 0.42 శాతానికి దిగి వచ్చాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో క్యాపిటల్ అడిక్వసీ రేషియో 14.61 నుంచి 14.71 శాతానికి పెరిగింది.

## రూపాయి తీరు అధ్వాన్నం.. ఆగ్నేయాసియా దేశాల్లో తీవ్రంగా నష్టపోతున్నది భారత కరెన్సీనే

ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్



డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువే అత్యంత దారుణంగా పడిపోతున్నదని, దక్షిణ/ఆగ్నేయాసియా దేశాల్లో భారత కరెన్సీ తప్ప.. మరే దేశ కరెన్సీ కూడా ఇంత అధ్వాన్న రీతిలో ప్రదర్శన ఇవ్వడం లేదని ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ పేర్కొన్నది. గత రెండేండ్లలో దాదాపు 5 శాతం, ఐదేండ్ల (జనవరి 2020 నుంచి)లో ఏకంగా 20 శాతానికిపైగా నష్టపోయిందని గురువారం తెలియజేసింది. ఇకపోతే రేటింగ్ ఉన్న 23 భారతీయ సంస్థల్లో 6 మాత్రమే బలపడుతున్న డాలర్‌తో ప్రభావితమవుతున్నాయని చెప్పింది.

### ఆర్బీఐ జోక్యంతో ఇబ్బందే: రాజన్

రూపాయి విలువ క్షీణతకు కారణం డాలర్ విలువ పెరుగుతూపోతుండటమేనని, ఇలాంటప్పుడు ఆర్బీఐ జోక్యం.. భారతీయ ఎగుమతుల్ని నష్టపర్చగలదని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. దావోస్‌లో మాట్లాడుతూ.. గృహస్తుల వినియోగ సామర్థ్యం పెరిగేలా, ఉద్యోగావకాశాలు ఏర్పడేలా భారత ప్రభుత్వాలు దృష్టి పెట్టాలన్నారు. ఇదిలాఉంటే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ గురువారం మరో 9 పైసలు పడిపోయింది. 86.44 వద్ద స్థిరపడింది.

## మారుతి కార్ల ధరలకు రెక్కలు

రూ.32,500 వరకు పెంచిన ఆటోమొబైల్ దిగ్గజం



కార్ల తయారీలో అగ్రగామి సంస్థ మారుతి సుజుకీ..నూతన వాహన కొనుగోలుదారులకు షాకిచ్చింది. వచ్చే నెల 1 నుంచి అన్ని రకాల వాహన ధరలను రూ.32,500 వరకు పెంచుతున్నట్లు తాజాగా ప్రకటించింది. ఉత్పత్తి వ్యయం పెరగడంతో సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా వాహన ధరలను పెంచాల్సి వచ్చిందని పేర్కొంది. ప్రస్తుతం సంస్థ రూ.3.99 లక్షల ప్రారంభ ధర కలిగిన ఆల్టో కే-10తోపాటు రూ.28.92 లక్షల గరిష్ఠ ధర కలిగిన ఇన్విక్టో మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది.

### సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో వాహన ధరల పెంపు ఇలా..

కాంప్యాక్ట్ కార్ సెలేరియో రూ.32,500 వరకు పెరగనున్నది.
ప్రీమియం మాడల్ ఇన్విక్టో రూ.30 వేల వరకు అధికంకానున్నది.
మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన వ్యాగన్-ఆర్ మాడల్ రూ.15 వేల వరకు ప్రియంకానున్నది.
స్విఫ్ట్ మాత్రం రూ.5 వేల వరకు పెరగనున్నది.
ఎస్‌యూవీ మాడళ్లు బ్రెజ్జా రూ.20 వేలు, గ్రాండ్ విటారా రూ.25 వేలు ప్రియంకానున్నాయి.
ఎంట్రీ లెవల్ స్మాల్ కారు ఆల్టో కే10 రూ.19,500, ఎస్-ప్రెస్ రూ.5 వేలు పెరగనున్నది.
ప్రీమియం కాంప్యాక్ట్ మాడల్ బాలెనో రూ.9 వేల వరకు అధికమవనుండగా, కాంప్యాక్ట్ ఎస్‌యూవీ ఫాంక్స్ రూ.5,500, కాంప్యాక్ట్ సెడాన్ డిజైర్ రూ.10 వేల వరకు ప్రియంకానున్నాయి.

## యూజ్డ్ కార్లలో మారుతి స్విఫ్ట్‌దే హవా..!



కరోనా మహమ్మారి తర్వాత అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీ వైపు మొగ్గు చూపుతున్నారు. వెసులుబాటు ఉన్నవారు కొత్త కార్లు కొనుగోలు చేస్తే, ఆ అవకాశం లేని వారు యూజ్డ్ కార్లు సొంతం చేసుకుంటున్నారు. 2024 యూజ్డ్ కార్ల విక్రయాల్లో మారుతి సుజుకి స్విఫ్ట్ మొదటి స్థానంలో నిలిచింది. దేశంలోని మెట్రో పాలిటన్ నగరాలు, నాన్ మెట్రో నగరాల పరిధిలో అత్యధికంగా 'స్విఫ్ట్' కారుకు డిమాండ్ ఎక్కువగా ఉందని కార్స్24ఎస్ 'గేర్ ఆఫ్ గ్రోత్: 2024 ఇండియన్ యూజ్డ్ కార్ల మార్కెట్ నివేదిక'పేర్కొంది. మారుతి సుజుకి స్విఫ్ట్ తర్వాత హ్యుండాయ్ శాంట్రో, టాటా టియాగో ఎన్ఆర్‌జీ, మారుతి సుజుకి వ్యాగన్-ఆర్ తదితర యూజ్డ్ కార్లకు గిరాకీ బాగానే ఉంది. 2023లో 46 లక్షల యూనిట్లు అమ్ముడైన యూజ్డ్ కార్ల మార్కెట్ 2030కల్లా 10.8 మిలియన్ యూనిట్లకు చేరుతుంది. యూజ్డ్ కార్ల మార్కెట్‌లో 2024లో మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ టాప్‌లో నిలిచాయి. 2023తో పోలిస్తే గతేడాది కార్ల సేల్స్ ఐదు రెట్లు పెరిగాయి. 2023లో మాదిరిగానే 2024లోనూ యూజ్డ్ ఎస్‌యూవీ కార్లు గణనీయంగానే అమ్ముడయ్యాయి. గతేడాది మొత్తం యూజ్డ్ కార్ల విక్రయంలో ఎస్‌యూవీల వాటా 16.7 శాతంగా ఉంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ యూజ్డ్ ఎస్‌యూవీ కార్లు ఫేవరెట్లుగానే ఉన్నాయి. యూజ్డ్ కార్ల విక్రయాల్లో మహారాష్ట్ర 16.4శాతం, ఉత్తరప్రదేశ్ 11.7శాతం, ఢిల్లీ 13.8 శాతం వాటా కలిగి ఉన్నాయి. కొత్త కార్ల విక్రయాలు, యూజ్డ్ కార్ల విక్రయాలకు మధ్య వ్యత్యాసం పెరుగుతోంది. సగటున కొత్త కార్ల విక్రయాలు 32శాతం వృద్ధి చెందితే, యూజ్డ్ కార్ల సేల్స్ 24 శాతంగా ఉన్నాయి. ధరలు పెరుగుతున్నా, కొనుగోలుదారులు తమ బడ్జెట్‌లోనే యూజ్డ్ కార్లు సొంతం చేసుకుంటున్నా క్వాలిటీతో రాజీ పడటం లేదని ఆ నివేదిక తెలిపింది. కరోనా మహమ్మారి తర్వాత షేర్డ్ ట్రాన్స్‌పోర్ట్‌తో పోలిస్తే సేఫ్టీ, సౌకర్యం కోసం పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్న వారు 12 శాతం మంది ఉంటారని ఆ నివేదిక సారాంశం.

## అదిరే ఫీచర్లతో గ్రాండ్ విటారా నయా వెర్షన్.. ధర ఎంతో తెలిస్తే షాక్










భారతదేశంలో చాలా ఏళ్లుగా మారుతీ సుజుకీ కార్ల కొనుగోలుకు ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతూ ఉన్నారు. ముఖ్యంగా బడ్జెట్ ధరల్లో ఫ్యామిలీ కార్లు అందించే మారుతీ కంపెనీను మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఆదరిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఇటీవల మారుతీ సుజుకీ తన గ్రాండ్ విటారీ 2025ను మార్కెట్‌లోకి రిలీజ్ చేసింది. సూపర్ ఫీచర్స్‌తో పాటు మధ్యతరగతి ప్రజలకు అనువుగా ఉండే ధరతో ఈ కారును లాంచ్ చేశారు. ఈ నేపథ్యంలో మారుతీ సుజుకీ నయా కారు గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. 2025 గ్రాండ్ విటారా భారతదేశంలో ఇటీవల లాంచ్ చేశారు. ఈ కారు ప్రారంభ ధర రూ. 11.42 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ కొత్త మోడల్ మెరుగైన ప్రామాణిక భద్రతా ఫీచర్లతో పాటు అధునాతన ఫీచర్లతో ఆకట్టుకుంటుంది.

2025 గ్రాండ్ విటారా భారతదేశంలో ఇటీవల లాంచ్ చేశారు. ఈ కారు ప్రారంభ ధర రూ. 11.42 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ కొత్త మోడల్ మెరుగైన ప్రామాణిక భద్రతా ఫీచర్లతో పాటు అధునాతన ఫీచర్లతో ఆకట్టుకుంటుంది.

1 / 5

గ్రాండ్ విటారా తాజా అప్‌డేట్ ఇటీవల టయోటా చేసిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌కు చేసిన అప్‌డేట్‌లకు అనుగుణంగా చేశారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

గ్రాండ్ విటారా తాజా అప్‌డేట్ ఇటీవల టయోటా చేసిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌కు చేసిన అప్‌డేట్‌లకు అనుగుణంగా చేశారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

2 / 5

ముఖ్యంగా మారుతీ సుజుకీ గ్రాండ్ విటారా 2025 అప్‌డేట్‌లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో భద్రతకు ప్రయాణికుల తగిన ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కాంపాక్ట్ ఎస్‌యూవీలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భద్రతా కిట్ల జాబితాకు యాడ్ చేశారు. వీటిలో ఈఎస్‌పీ, హిల్-అసిస్ట్, డిస్క్ బ్రేక్లు, ఈబీడీ, ఐఎస్‌ఓ ఫిక్స్ ఉన్నాయి.

ముఖ్యంగా మారుతీ సుజుకీ గ్రాండ్ విటారా 2025 అప్‌డేట్‌లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో భద్రతకు ప్రయాణికుల తగిన ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కాంపాక్ట్ ఎస్‌యూవీలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భద్రతా కిట్ల జాబితాకు యాడ్ చేశారు. వీటిలో ఈఎస్‌పీ, హిల్-అసిస్ట్, డిస్క్ బ్రేక్లు, ఈబీడీ, ఐఎస్‌ఓ ఫిక్స్ ఉన్నాయి.

3 / 5

2025 మారుతి సుజుకి గ్రాండ్ విటారా కారను కొత్త డెల్టా ప్లస్ స్ట్రాంగ్ హైబ్రిడ్ వేరియంట్‌ను ప్రవేశపెట్టింది. ఈ వేరియంట్ ధర రూ. 16.99 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఇవి ఎస్‌యూవీకు సంబంధించిన జీటాం, ఆల్ఫాం, జీటాం (ఓ), ఆల్ఫాం (ఓ) స్టాంగ్ హైబ్రిడ్ లైనప్‌లో చేరాయి.

2025 మారుతి సుజుకి గ్రాండ్ విటారా కారను కొత్త డెల్టా ప్లస్ స్ట్రాంగ్ హైబ్రిడ్ వేరియంట్‌ను ప్రవేశపెట్టింది. ఈ వేరియంట్ ధర రూ. 16.99 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఇవి ఎస్‌యూవీకు సంబంధించిన జీటాం, ఆల్ఫాం, జీటాం (ఓ), ఆల్ఫాం (ఓ) స్టాంగ్ హైబ్రిడ్ లైనప్‌లో చేరాయి.

4 / 5

మారుతి సుజుకి గ్రాండ్ విటారా నయా వేరియంట్లలో సన్రూఫ్ ఇప్పుడు అందుబాటులో ఉంది. ఈ అప్‌డేట్‌తో వచ్చిన ఇతర లక్షణాలను పరిగణలోకి తీసుకుంటే 8 వే పవర్ అడ్జస్టబుల్ డ్రైవర్ సీటు, ఏటీ వేరియంట్లలో ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, క్యాబిన్ ఎయిర్ ప్యూరిఫైయర్, ఎల్ఈడీ క్యాబిన్ ల్యాంప్‌లతో పాటు బ్యాక్ డోర్ సన్ షేడ్లు ఉన్నాయి.

మారుతి సుజుకి గ్రాండ్ విటారా నయా వేరియంట్లలో సన్రూఫ్ ఇప్పుడు అందుబాటులో ఉంది. ఈ అప్‌డేట్‌తో వచ్చిన ఇతర లక్షణాలను పరిగణలోకి తీసుకుంటే 8 వే పవర్ అడ్జస్టబుల్ డ్రైవర్ సీటు, ఏటీ వేరియంట్లలో ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, క్యాబిన్ ఎయిర్ ప్యూరిఫైయర్, ఎల్ఈడీ క్యాబిన్ ల్యాంప్‌లతో పాటు బ్యాక్ డోర్ సన్ షేడ్లు ఉన్నాయి.

## ఆర్థిక మంత్రి జాన్ మథాయి రాజీనామాకు దారి తీసిన కేంద్ర బడ్జెట్ లీక్ నార్త్ బ్లాక్‌లో బడ్జెట్ ముద్రణ ఎప్పటినుంచంటే

ఒకటో తేదీన పార్లమెంట్‌కు సమర్పించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సిద్ధం అయ్యారు. శుక్రవారం సంప్రదాయం ప్రకారం హాల్వా వేడుకలో పాల్గొని ఆర్థికశాఖ అధికారులకు హాల్వా పేరుపేరున పంపిణీ చేశారు. హాల్వా వేడుకతో నార్త్‌బ్లాక్‌లో గల బడ్జెట్ ప్రింటింగ్ ప్రెస్‌లో బడ్జెట్ ముద్రిస్తారు. బడ్జెట్‌ను పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టే వరకూ బడ్జెట్ తయారీలో నిమగ్నమైన అధికారులు, సిబ్బంది నార్త్‌బ్లాక్‌లోనే ఉంటారు. నార్త్ బ్లాక్‌లో గల ప్రభుత్వ ప్రెస్.. ఆర్థిక, హోంశాఖ కార్యాలయాల మధ్య ఉంటుంది. నార్త్‌బ్లాక్‌లోని ప్రభుత్వ ప్రెస్‌లోనే అన్ని వేళ్లలో బడ్జెట్ ముద్రణ జరుగలేదు. ఎందుకిలా జరిగిందో తెలుసుకుందామా..?! భారత్ రిపబ్లిక్‌గా మారిన తర్వాత 1950లో మింట్‌రోడ్‌లోని రాష్ట్రపతి భవన్‌లో ప్రెస్ ఉండేది. అదే ఏడాది రాష్ట్రపతి భవన్ ప్రెస్ నుంచి కేంద్ర బడ్జెట్ లీక్ అయ్యింది. అప్పటి వరకూ కొన్నేండ్లుగా రాష్ట్రపతి భవన్ ప్రెస్‌లోనే బడ్జెట్ ప్రింటయినా రహస్య గోప్యత ఉల్లంఘన జరుగలేదు. 1950లో బడ్జెట్ లీక్ అయిన తర్వాత దేశానికి అత్యంత ముఖ్యమైన బడ్జెట్ పత్రాలు మరింత సురక్షిత ప్రదేశంలో ముద్రించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్ పత్రాలు లీక్ కావడంతో అప్పటి ఆర్థిక మంత్రి జాన్ మథాయి శక్తిమంతుల ప్రయోజనాలు కాపాడుతున్నారని విమర్శలు ఎదుర్కొన్నారు. దీంతో పార్లమెంట్‌కు బడ్జెట్ సమర్పించిన వెంటనే తన పదవికి రాజీనామా చేశారు. ప్రణాళికా సంఘానికి నిరసనగా జాన్ మథాయి తన పదవికి రాజీనామా చేశారు. 1980లో బడ్జెట్ ప్రింటింగ్ ప్రెస్‌ను నార్త్ బ్లాక్‌లోని ఆర్థిక, హోంశాఖ కార్యాలయాల మధ్యకు మార్చారు. కేంద్ర బడ్జెట్ తయారీ అత్యంత సురక్షితం, గోప్యంగా సాగేది. ఈ సెక్యూరిటీని మరింత పెంచారు. బడ్జెట్ ప్రింటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి 'లాక్-ఇన్- పీరియడ్' అమల్లోకి వస్తుంది. అంటే ఆర్థికశాఖ అధికారులు, సిబ్బంది నార్త్ బ్లాక్‌లోని ప్రింటింగ్ ప్రెస్‌లోనే ఉండిపోతారు. వారికి బయటి ప్రపంచంతో సంబంధాలు ఉండవు.



ఫోన్లను కూడా లోపలికి అనుమతించరు. పార్లమెంట్‌కు కేంద్ర బడ్జెట్ సమర్పించిన తర్వాతే వారు బయటకు వస్తారు.

## తక్కువ పెట్టుబడితో.. రోజుకు రూ.10 వేలు లాభం



ప్రభుత్వ ఉద్యోగాలా లేవు. ప్రైవేట్ ఉద్యోగాలు ఉన్నా.. వాటికి ఎక్కడ చూసినా.. విపరీతమైన పోటీ ఉంది.. ఉంటోంది. దీంతో సొంతంగా ఏదైనా వ్యాపారం ప్రారంభించుకొందామా? అంటే.. వాటిని ప్రారంభిస్తే.. నష్టాలు వస్తాయేమో అనే మీమాసం... పలువురిని టెన్షన్ పెడుతోంది. అలాంటి వేళ.. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే వ్యాపారాలు కొన్ని ఉన్నాయి. అంతేకాదు.. ఓ వేళ మీరు వ్యాపారం ప్రారంభిస్తే.. ప్రభుత్వం సైతం మీకు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తుంది. అదే గొర్రెల పెంపకం వ్యాపారం. ప్రస్తుత వేళ.. ఈ వ్యాపారం గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం తర్వాత రెండవ స్థానంలో ఉంది. అంతేకాదు.. అతి పెద్ద వ్యాపారంగా కూడా ఎదిగింది. దీనిలో ఓ ప్రత్యేకత సంతరించుకొంది. ఇందులో నష్టం చాలా తక్కువగా ఉంటుంది. గొర్రెల మాంసం, పాలకు మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అందువల్ల ఈ వ్యాపారంలోని లాభాలు అధికంగా ఉంటాయి. నష్టాలు చాలా స్వల్పంగా ఉంటాయని ఈ వ్యాపారం చేసిన వారు చెబుతారు. గొర్రెల మాంసంలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అలాగే గొర్రె పాలలో అధిక ఔషధ గుణాలు ఉంటాయి.ఇక గొర్రెల కాళ్ల నుంచి ఎన్నో రకాల ఉత్పత్తులు తయారవుతాయి. దీంతో గొర్రెల వ్యాపారంతో భారీగా నగదు సంపాదించవచ్చు. కానీ ఈ గొర్రెల వ్యాపారం ప్రారంభించాలంటే.. సరైన అవగాహన ఉండాలి. లేకుంటే నష్టాల పాలయ్యే అవకాశాలే ఎక్కువ. గొర్రెల పెంపకంలో కొన్ని మెళకువలు: వీటి పెంపకంలో కొన్ని మెళకువలు పాటించాల్సి ఉంటుంది. వాటిని జాగ్రత్తగా పాటిస్తే.. మంచి ఆదాయం సమకూరుకోవచ్చు. ఓ వేళ గొర్రెలను పెంచుతోంటే.. వాటిని తరచు శుభ్రం చేయాలి. వాటికి ఫెనైల్ లేదా డిజిన్ఫెక్టెంట్ స్ప్రే చేయడం ద్వారా గొర్రెలను సంక్రమణాల నుంచి రక్షించవచ్చు. శుభ్రతే.. గొర్రెలకు వ్యాధుల నుంచి కాపాడుతోంది. ఇక గొర్రెలను చలికాలంలో చాలా ప్రత్యేకంగా చూసుకోవాల్సి ఉంది. చల్లని వాతావరణంలో గొర్రెలను వేడిగా ఉంచేందుకు... నేలపై పసుపు చల్లి.. నీటి నుంచి వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి గోడలకు రంగ వేయాల్సి ఉంటుంది. దీని ద్వారా హానికరమన సూక్షజీవాలను తొలగించవచ్చు. దీని ద్వారా గొర్రెలకు వేగంగా వ్యాధులు సంక్రమించవు. ఇక గొర్రెల వయస్సు, బరువు ప్రకారం.. పోషకాహారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. చలికాలంలో వాటికి రోగనిరోధక శక్తిని పెంచేందుకు బలవర్ధకమైన ఆహారం అందించాల్సి ఉంటుంది. ప్రస్తుతం మటన్‌కు భారీగా డిమాండ్ ఉంది. అటువంటి పరిస్థితుల్లో.. ఈ వ్యాపారాన్ని చేపట్టేందుకు అత్యధికులు ఆసక్తి కనబరుస్తున్నారు. గొర్రెల పెంపకంలో మంచి సంరక్షణ, సరైన పోషకాహారం ఇవ్వడం ద్వారా ఇది రైతుల కోసం ఒక స్థిర ఆదాయ వనరుగా మారుతోంది. నిపుణుల సూచనలను పాటించడం ద్వారా గొర్రెల పెంపకం మరింత లాభసాటిగా మారుతోంది. ఈ వ్యాపారం వల్ల స్వల్ప వ్యవధిలో.. అధిక మొత్తంలో నగదు సంపాదించే అవకాశం ఉంది. అదీకాక ఈ గొర్రెల వ్యాపారం ప్రారంభించాలను కొంటే.. బ్యాంకులకు కానీ.. పశు సంవర్ధక శాఖ అధికారులను కానీ సంప్రదిస్తే.. అందుకు సంబంధించిన వివరాలను వారు వివరిస్తారు.

## డీజిల్‌కు తగ్గిన డిమాండ్.. మందగించిన దేశ ఆర్థికం?

నాలుగేండ్ల కనిష్ఠానికి వినియోగపు వృద్ధి



ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరం (2024-25)లో దేశీయంగా డీజిల్‌కు డిమాండ్ పెద్ద గా పెరిగిన దాఖలాలు లేవు. దేశ ఆర్థిక కార్యకలాపాల అంచనా సూచికల్లో ఒకటిగా ఉన్న డీజిల్ వినియోగం వృద్ధి.. ఏకంగా నాలుగేండ్ల కనిష్ఠానికి క్షీణించడం గమనార్హం. 2020-21 తర్వాత గడిచిన ఏడాది కాలమే డీజిల్ వినియోగం కేవలం 2 శాతం పెరిగి 91.4 మిలియన్ టన్నులకు పరిమితమైనట్టు కేంద్ర చమురు మంత్రిత్వ శాఖకు చెందిన పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్ (పీపీఏసీ) తాజాగా తెలియజేసింది. ఇది 2023-24తో పోల్చితే 4.3 శాతం, 2022-23తో చూస్తే 12.1 శాతం తక్కువ కావడం మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నదిప్పుడు.

### ఇదీ సంగతి..

దేశీయంగా చమురు వినియోగంలో డీజిల్ వాటా దాదాపు 40 శాతం. భారీ ట్రక్కులు, లారీలు.. పెద్ద పెద్ద యంత్రాలు నడిచేది ఇప్పటికీ డీజిల్‌తోనే. దీంతో డీజిల్ వినియోగంలో స్వల్ప పెరుగుదల.. దేశంలో దిగజారుతున్న తయారీ, పడిపోతున్న రవాణా కార్యకలాపాలకు నిదర్శనంగా నిలుస్తున్నదని మెజారిటీ మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. నిజానికి విద్యుత్తు ఆధారిత వాహనాల (ఈవీ) వినియోగం భారత్‌లో ఏటేటా పెరుగుతూపోతున్నది. కానీ ఈవీలు ఎక్కువగా ద్విచక్ర వాహనాలు, కార్ల విభాగానికే పరిమితమవుతున్నాయి. దీనికి తగ్గట్టు ఇప్పటికీ దేశంలో వస్తూత్పత్తులు, ఇతరత్రా రవాణాకు చిన్నవైనా.. పెద్దవైనా నాలుగింటా మూడొంతులు ఇంకా డీజిల్ ఆధారిత వాహనాలనే వాడుతున్నామని పరిశ్రమ వర్గాలు సైతం చెప్తున్నాయి. సాధారణంగా పెరుగుతున్న జనాభా, దానికి అనుగుణంగా విస్తరిస్తున్న మార్కెట్ అవసరాల దృష్ట్యా డీజిల్ వాడకం కూడా పెరగాలి. అయితే ఇందుకు భిన్నంగా వాస్తవ గణాంకాలుండటం.. దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనానికి సంకేతాలేనన్న అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి.

### తగ్గిన నాఫ్తా డిమాండ్

పరిశ్రమల్లో వాడే నాఫ్తా వినియోగం కూడా గత ఆర్థిక సంవత్సరం అంతకుముందుతో పోల్చితే 4.8 దిగజారి 13.15 మిలియన్ టన్నులుగానే ఉన్నట్టు తాజా గణాంకాల్లో తేలింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com